

# జగనాసుర వధ

## ఎందుకు?

ఇక 19 రోజుల్లో రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలు ఒక పవిత్ర ప్రక్రియ. ఓటర్లయిన ప్రజలు, వారి చేత ఎన్నుకోబడే ప్రజా ప్రతినిధుల ద్వారా ఏర్పడే ప్రభుత్వం మధ్య ఒక విశ్వాసం ప్రజాస్వామ్యానికి బలమైన పునాది. ప్రజలు తమ ఆకాంక్షల మేరకు ఓట్ల ద్వారా తీర్పునిస్తారు. ఆ తీర్పుతో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం గౌరవిస్తుందని.. తమ ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేస్తుందని నమ్ముతారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టటం ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వం బాధ్యత. ప్రజల నేటి కష్టాలలో అండగా ఉంటూ వారి రేపటి ఉన్నతికి బలమైన పునాదులు వేయటం ప్రభుత్వం బాధ్యత. గత ఐదేళ్లుగా మన రాష్ట్రంలో ప్రభుత్వం పట్ల ప్రజలు ఉంచిన నమ్మకం పూర్తిగా వంచనకు గురైంది. ప్రజలు ఆశించిన సంక్షేమం సంక్షోభంలో పడింది. వారు కోరుకున్న అభివృద్ధి జాడే లేకుండా పోయింది. ఎంతో నమ్మకంతో ఓటేసిన ప్రజలు పాలకుల విశ్వాస ఘాతుకానికి పూర్తిగా బలయ్యారు. ఎన్నికల పవిత్రత దెబ్బతింది.

ప్రజల నమ్మకం తిరిగి నిలబడాలి. వారి ఆశయాలు పూర్తిస్థాయిలో వచ్చే ఐదేళ్లలో నెరవేరాలి. అందుకు జగనాసుర వధ జరగాలి. దీనికి ముహూర్తం మే 13. ప్రజలు ఆలోచించండి.. చేయి చేయి కలిపి కదం తొక్కండి.

**ఇక మిగిలింది 19 రోజులే!**





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



### జగన్‌రెడ్డి వ్యాపార దక్షతేంటో సీబీఐ గతంలోనే నిర్ధారించింది

- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న ఎద్దేవా



12


# జగన్ పాలనలో దేవాలయాల ధ్వంసం!



- 200 దేవాలయాలపై దాడులు జరిగాయి
- రామతీర్థం ఘటన జగన్ వైఖరికి పరాకాష్ట
- మత ఘర్షణలు చూసి ఆనందించే సైకో జగన్
- నెల్లిమర్ల వారాహి విజయభేరిలో బాబు, పవన్ ధ్వజం
- జగన్ సైకోయిజాన్ని భూస్థాపితం చేద్దాం
- మూడు పార్టీల కలయిక.. రాష్ట్రం కోసమే: చంద్రబాబు
- పదిమంది పచ్చగా ఉంటే జగన్ ఓర్వలేడు
- దోపిడీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం
- గంజాయి రాష్ట్రం చేసిన ఘనత జగన్‌దే: పవన్ కల్యాణ్
- ఉత్తరాంధ్ర అభివృద్ధి మా బాధ్యతని ఇద్దరు నేతల ప్రకటన

4

నేడు రాజంపేట, రైల్వేకోడూరులో

## చంద్రబాబు, పవన్ సభలు

అమరావతి(చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కళ్యాణ్ గురువారం ఉమ్మడిగా అన్నమయ్య జిల్లా రాజంపేట, రైల్వేకోడూరుల్లో నరిగే ప్రజాగళం సభల్లో పాల్గొంటారు. చంద్రబాబు మధ్యాహ్నం ఒంటిగంటకు ఉండవల్లి నివాసం నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి రాజంపేట చేరుకుంటారు. మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 4.30 వరకు రాజంపేటలో తిరుపతి రోడ్డులోని పాత బస్టాండ్ సెంటర్‌లో జరిగే సభలో పాల్గొంటారు. సభానంతరం హెలికాప్టర్‌లో బయలుదేరి రైల్వేకోడూరు చేరుకుంటారు. రైల్వేకోడూరులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం జంక్షన్‌లో సాయంత్రం 5.30 నుంచి రాత్రి 7 గంటల వరకు జరిగే సభలో పాల్గొంటారు.



### మే 1న ఇంటివద్దనే
## పింఛన్లు ఇచ్చేలా ఆదేశించండి

*ఈసీకి చంద్రబాబు లేఖ*



- గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కానీయొద్దు
- గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందితో రెండురోజుల్లోనే పూర్తిచేయొచ్చు
- మండుటెండల్లో సచివాలయాల వద్దకు రప్పిస్తే వృద్ధులకు ఇబ్బంది
- తీవ్రస్థాయి ఉష్ణోగ్రతల నేపథ్యంలో అవ్వాతాతల ప్రాణాలకు ముప్పు
- మానవతా దృక్పథంతో ఆలోచించి చర్యలు తీసుకోవాలి

3

## బీసీలను అవమానిస్తే జైలుకు పంపుతాం!



- వైసీపీ తప్పుడు ప్రచారాన్ని క్రైస్తవ సోదరులు నమ్మొద్దు
- పరదాలు కట్టుకుని తిరగను... చెప్పినవన్నీ చేస్తా
- రచ్చబండ సభల్లో యువనేత నారా లోకేష్ ఉద్ఘాటన
- చినకాకానిలో లోకేష్‌కు స్థానికుల బ్రహ్మరథం

6

### గ్లాసు గుర్తును జనసేన అభ్యర్థులకే కేటాయించాలి

- ఎన్నికల సంఘానికి టీడీపీ నేతల విజ్ఞప్తి

- వివరాలు 9 పేజీలో..

### వైసీపీ నేతలు క్షమాపణ చెప్పాలి

- టీడీపీ ఎన్నారై నేతల డిమాండ్

- వివరాలు 10వపేజీలో..

### జగన్ అసమర్థతతోనే అప్రకటిత విద్యుత్ కోతలు

- ధ్వజమెత్తిన టీడీపీ నాయకురాలు ఆచంట సునీత

- వివరాలు 11 పేజీలో..

చైతన్యరథం

# మీ సాధికారతే నా ధ్యేయం





- మహాశక్తితో మహిళా జీవితాల్లో వెలుగు
- ఆడబిడ్డలంతా నా ఇంటి బిడ్డలే..
- నేనెప్పుడూ మహిళా పక్షపాతినే..
- అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తా
- మోసం చేసిన జగన్‌ను తరిమికొట్టండి
- శ్రీకాకుళం మహిళా సదస్సులో చంద్రబాబు

శ్రీకాకుళం (చైతన్యరథం): రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డా తన కాళ్లపై తను నిలబడేలా ఆత్మస్థయిర్యాన్ని ఇవ్వడమే తన ధ్యేయమని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి, సాధికారతకు తానెప్పుడూ ముందుంటానని అంటూ, నేనెప్పుడూ మహిళా పక్షపాతినే అని వ్యాఖ్యానించారు. శ్రీకాకుళంలో బుధవారం నిర్వహించిన మహిళా సదస్సులో చంద్రబాబు మాట్లాడుతూ - ఆడబిడ్డలకు చదువు, ఆస్తిలో సమాన హక్కు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించింది తెలుగుదేశమే అన్నారు. ఉద్యోగాల్లో, కాలేజీల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించామని, డ్వాక్రా సంఘాలు ఏర్పాటు సొంత కాళ్లమీద నిలబడేలా చేశామని చెప్పుకొచ్చారు. పొదుపునకు తగిన ప్రతిఫలం ఇచ్చానని, పసుపు-కుంకుమ, డ్వాక్రా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇవ్వడంతోపాటు, తయారు చేసిన వస్తువుల విక్రయానికి డ్వాక్రా బజార్లు పెట్టామని గుర్తు చేశారు. 'నాకు సొంత ఆడబిడ్డలు లేరు. రాష్ట్ర మహిళలే నా ఇంటి ఆడబిడ్డలు, అక్కచెల్లెమ్మలు' అని చంద్రబాబు అన్నారు. 'ధర్మాన ప్రసాదరావు పేరులోనే అధర్మం ఉంది. ఇచ్చిన మాట మీద నిలబడని వ్యక్తి. టీడీపీ తరపున ఎంపీగా పోటీ చేసిన రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## జగన్ పాలనలో అంతా భారమే

ఐదేళ్లుగా ఆడబిడ్డలు అనేక ఇబ్బందులకు గురయ్యారు. అందుకే అండగా నేనున్నానని భరోసా ఇవ్వడానికి మీ పెద్ద కొడుకుగా ఇక్కడికి వచ్చాను. ఐదేళ్లుగా మీ జీవితాలు తలకిందులయ్యాయి. జగన్ చెప్పే మాటలకు చేసే చేతలకు పొంతన లేకుండా పోయింది. ఈ ప్రభుత్వంలో ఆదాయం కంటే ఖర్చులు, అప్పులే ఎక్కువ.దానికి కారణం అసమర్థుడి పరిపాలన. జగన్ పాలనలో నిత్యం మోసాలు, అరాచకాలతో రాష్ట్రం నిండిపోయిందని, ప్రజలను యాతన పెట్టిన జగన్‌ను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.

## ఇళ్లు తాకట్టు పెట్టే పరిస్థితి రాకూడదు

టీడీపీ హయాంలో మహిళల పేరుమీద ఇళ్లు కట్టించి ఇచ్చాం. తాగుడుకు బానిసై ఇళ్లు తాకట్టు పెట్టే పరిస్థితి రాకుండా ఉండాలని మీ పేరుపై కట్టించాం. మహిళల్లో అక్షరాస్యత పెంచాం. బిడ్డలను చదివించి మంచి ఉద్యోగాలలో స్థిరపడేలా చేశారంటే దానికి కారణం తెలుగుదేశంపార్టీ. ఉన్నత స్థితిలో ఉన్న మహిళలను చూస్తే నాకు గర్వంగా ఉంటుంది అన్నారు. ఓటుకు ఇంకా 18 రోజులే ఉంది. మీరు వేసే ఓటుతో జగన్‌రెడ్డిని బంగాళఖాతంలో కలపాలి. జగన్ పాలనలో ధరలు పెరిగి బతుకు భారమైందని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## మద్య నిషేధం మాట తప్పాడు

సంపూర్ణ మద్య నిషేధం చేస్తానని హామీ ఇచ్చి, గద్దెనెక్కిన తరువాత నాసిరకం మద్యాన్ని రేట్లు పెంచి అమ్మించాడని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనివల్ల మద్యం తీసుకునేవారి ఆరోగ్యం దారుణంగా దెబ్బతిందని అన్నారు. మరోపక్క గంజాయి, డ్రగ్స్‌తో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని జగన్‌పై ధ్వజమెత్తారు. అమ్మఒడితో మహిళలను దారుణంగా మోసం చేశాడని అంటూ.. 'మహాశక్తి' పథకం ద్వారా మహిళల ఆర్థిక పురోభివృద్ధికి కృషి చేస్తానని బాబు హామీ ఇచ్చారు.

## మహాశక్తితో మహిళల జీవితాల్లో వెలుగులు

'మహాశక్తి' పథకాల ద్వారా మహిళల కోసం నాలుగు కార్యక్రమాలు తీసుకొచ్చా. ప్రతి మహిళకు నెలకి రూ.1500, ఇంట్లో పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి సంవత్సరానికి రూ.15000, 'దీపం' పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి ఇంటికి కుళాయి సౌకర్యం కల్పించి సురక్షితమైన మంచినీళ్లు ఇస్తామన్నారు. డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇస్తామని, జగన్‌రెడ్డి ఉత్తుత్తి బటన్ నొక్కి మిమ్మల్ని మోసం చేస్తున్నాడని దుయ్యబట్టారు.

## 2 సెంట్లలో ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత నాది

సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచాలి. పెంచిన ఆదాయాన్ని పేదవాళ్ల కోసం ఖర్చు పెట్టాలి. సెంటు పట్టాలనూ పూర్తి చేస్తాం. ఇళ్లు లేని ప్రతి ఒక్కరికీ రెండు సెంట్ల స్థలమిచ్చి ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత నాది. గతంలో మన ప్రభుత్వంలో పేదవారి కోసం టిడ్కో ఇళ్లు నిర్మించాను. జగన్‌రెడ్డి వచ్చిన తర్వాత నేను కట్టించిన ఇళ్లకు రంగులేసుకున్నాడే తప్ప మీకు ఇవ్వలేదు. డబ్బులు కట్టిన వాళ్లకు టిడ్కో ఉచితంగా ఇచ్చే బాధ్యత నాది అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## సక్రమంగా పింఛన్ల పంపిణీ

వైసీపీ ప్రభుత్వం పెన్షన్లతో శవరాజకీయాలు చేస్తోందని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతి నెలా 1న ఇంటి వద్దనే రూ.4000పెన్షన్ ఇస్తామన్నారు. ఏప్రిల్, మే, జూన్ నెలలవి కూడా కలిపి పెంచిన పింఛను జూలైలో ఇస్తామని, దివ్యాంగులకు రూ.6000, గౌరవ వేతనాన్ని వాలంటీర్లకు రూ.10 వేలకు పెంచుతామన్నారు. నరేగాలో మళ్లీ పూర్వవైభవం తీసుకొచ్చి పేదవారికి అండగా ఉంటామని బాబు హామీ ఇచ్చారు.

## నియోజకవర్గానికి ఇచ్చిన హామీలు ఇవీ!

మత్స్యకారుల కోసం మినీ జెట్టీలు ఏర్పాటు చేస్తామని, స్టేడియం కట్టిస్తానని, పాలకొండ రోడ్డు, ఔటర్ రింగురోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. శ్రీకాకుళంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,పార్కులు సమస్యను పరిష్కరిస్తాం. శ్రీకాకుళం జిల్లాను అభివృద్ధి చేసే బాధ్యత నాది. రాష్ట్రంలోనే తలసరి ఆదాయం తక్కువ వచ్చే జిల్లా, ఎక్కువ వలసలు వెళ్లే జిల్లా ఇది. యుద్ధానికి మేము సైతం సిద్ధమని ప్రాణాలు సైతం త్యాగం చేసే ఘనత శ్రీకాకుళం ప్రజలది. అన్ని కులాలకు, అన్ని వర్గాలకు, ప్రాంతాలకు న్యాయం చేసే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని బాబు వివరించారు. కూటమి లక్ష్యం, అభివృద్ధి చేసి నష్టపోయిన రాష్ట్రాన్ని కాపాడుకోవాలని. ప్రజలంతా సహకరించాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.







చైతన్యరథం

# మే 1న ఇంటివద్దనే పింఛన్లు ఇచ్చేలా ఆదేశించండి

## ఈసీకి చంద్రబాబు లేఖ



- గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కానీయొద్దు
- గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందితో రెండురోజుల్లోనే పూర్తిచేయొచ్చు
- మండుటెండల్లో సచివాలయాల వద్దకు రప్పిస్తే వృద్ధులకు ఇబ్బంది
- తీవ్రస్థాయి ఉష్ణోగ్రతల నేపథ్యంలో అవ్వాతాతల ప్రాణాలకు ముప్పు
- మానవతా దృక్పథంతో ఆలోచించి చర్యలు తీసుకోవాలి

అమరావతి(చైతన్యరథం): పింఛన్‌దారులకు మే నెల పింఛన్ ఇంటివద్దనే ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి టీడీపీ అధినేత చంద్రబాబు లేఖ రాశారు. ఈ నెలలో పింఛన్ల పంపిణీలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. గ్రామ, వార్డుస్థాయి ఉద్యోగుల ద్వారా ఇంటివద్దే పింఛన్ పంపిణీ చేసేలా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో ఇంటివద్దనే పింఛన్ల పంపిణీకి తగు ఏర్పాట్లు చేయాలి. ప్రజాప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని పింఛన్ల పంపిణీ కి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేలా ప్రభుత్వాన్ని ఆదేశిం చాలి. వాలంటీర్లు లేని రాష్ట్రాల్లో కూడా పెన్షన్ల పంపిణీ జరుగుతోందని గతంలో హైకోర్టు కూడా వ్యాఖ్యానిం చింది. గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందితో ఇళ్లవద్దనే పింఛన్ అందిం చడం సాధ్యమవుతుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లు ఇదివరకే తెలిపారు. సీఎస్ జవహర్‌రెడ్డి.. జగన్ రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చే విధంగా వ్యవహరిస్తున్నారు. లబ్ధిదారులందరికీ ఇంటి వద్దే పెన్షన్ అందించాలని గతంలో మేము చేసిన విన్న పాన్ని ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా పక్కనబెట్టింది. ఏప్రిల్ నెలకు సంబంధించిన పింఛన్ సొమ్ము 1వ తేదీన రావాల్సి ఉన్నా...3వ తేదీ వరకు ప్రభుత్వం విడుదల చేయలేదు. పింఛన్ల కోసం 3రోజుల పాటు సచివాల యాల చుట్టూ తిరిగి ఎండదెబ్బకు 33 మంది వృద్ధులు మృతి చెందారు.పింఛన్‌దారుల మరణాలను ప్రభుత్వం రాజకీయ లబ్ధికోసం ప్రతిపక్ష పార్టీలకు ఆపాదించింది. మే నెలకు సంబంధించి పింఛన్ల పంపిణీ ఉన్న ఈ నేపథ్యంలో గతంలో చోటు చేసుకున్న పరిణామాలు పునరావృతం కాకుండా చూడాలి. సజావుగా పింఛన్ల పంపిణీ జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికా రులకు ఆదేశాలు ఇవ్వాలి. రాష్ట్రంలో తీవ్రస్థాయిలో ఉన్న ఉష్ణోగ్రతల కారణంగా సచివాలయాల వద్ద పింఛన్‌దారులు నిరీక్షిస్తే లబ్ధిదారుల ప్రాణాలకు ప్రమా దం ఏర్పడే అవకాశం ఉంది.

మానవతా దృక్పథంతో ఆలోచించి లబ్ధి దారుల ఇంటి వద్దనే 1వ తేదీన పింఛన్ పంపిణీకి అవసరమైన చర్యలు తీసు కోవాలి. గ్రామస్థాయిలో ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నందున ఇంటింటికీ పింఛన్ పంపిణీని రెండు రోజుల్లో పూర్తిచేసే అవకాశం ఉంది. ఇంటి వద్దనే పింఛన్ పంపిణీ జరుగుతుందన్న సమాచారాన్ని లబ్ధిదారులకు చేరవేయాలి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి తగు ఆదేశాలు ఇచ్చి... అమలు అయ్యేలా చూడాలని లేఖలో చంద్రబాబు కోరారు. అదే విధంగా 62 వేల మంది వాలంటీర్లను రాజీనామా చేయించి, వారిని పోలింగ్ ఏజెంట్లుగా నియమించేం దుకు అధికార వైసీపీ కుట్ర పన్నుతోంది. ఈసీకి ఉన్న అపరిమిత అధికారాలను వినియోగించి, వాలంటీర్లుగా పనిచేసిన వారు పోలింగ్ ఏజెంట్లుగా ఉండేందుకు అనర్హులంటూ ఆదేశాలు ఇవ్వాలని ఈసీని చంద్రబాబు కోరారు.

## పేదల స్వప్నాల శిథిలాలపై

# జగన్ స్కాంల సౌధాలు

అధికారాంతమున ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి ప్రజలు, ముఖ్యంగా పేదలు గుర్తుకొచ్చారు. వారికీ కలలుగనే హక్కు, అధికారం ఉంటాయని గుర్తు కొచ్చింది. మంగళవారంనాడు విజయనగరం జిల్లా చెల్లూరు సభలో ప్రసంగిస్తూ తనలోని అపరిచితుడిని మరోసారి ప్రదర్శించారు. 'మీరు కనే కలలే.. నా పథకాలు' అంటూ ఓ స్లోగన్ ఇచ్చారు. అధికారంలో కొచ్చిన ఐదేళ్ల క్రితం ఇవ్వాల్సిన ఈ నినాదాన్ని ఓడిపోయేముందు వినిపించారు.

పేదల కలలు ఏమిటి? వాటికి అనుగుణంగా జగన్‌రెడ్డి గత ఐదేళ్లుగా చేసిందేమిటి? ప్రజల కలల సాకారానికి గత ఐదేళ్లు కృషిచేసి విజయం సాధించానని చెప్పదలచుకున్నారా? అలా చేయలేకపోయాను.. మరోఛాన్స్ ఇవ్వండి. వచ్చే ఐదేళ్లలో చేస్తానని చెప్పారా? జగన్‌రెడ్డి ఓ పట్టాన అర్థంకాడు. ఎందుకంటే.. ఆయనలోని అపరిచితుడు అనునిత్యం తన నిజరూపాన్ని ప్రదర్శిస్తుంటాడు. అసలు పేదల కలలను జగన్‌రెడ్డి ఏనాడైనా అర్థం చేసుకున్నాడా? ఆ కలల సాకారానికి ఆయన చేసిందేమిటి? గత ఐదేళ్లలో చేయలేనిది ఇపుడు చేస్తానంటే ప్రజలు నమ్ముతారా? తానిచ్చిన మాటకు ఎటువంటి విలువ ఉండదని గత ఐదేళ్లలో నిరూపించిన జగన్‌రెడ్డి మరోఛాన్స్ ఇస్తే మీ కలలను నెరవేరుస్తానంటే నమ్మేంత పిచ్చివారా నవ్యాంధ్ర ప్రజలు?

### పేద ప్రజలు ఆశించేదేమిటి?

పేదరికం ఒక సామాజిక, ఆర్థిక రుగ్మత. ఆర్థిక వనరుల లభ్యతలో వ్యత్యాసాలు, అభివృద్ధి ఫలాల అందుబాటులో అసమానతలు, వివిధ వర్గాల కాలానుగుణ సాధికారతలో తారతమ్యాలు, పాలనా వ్యవస్థలో అంతర్లీనమవుతున్న పాలకుల దోపిడీ నైజం వంటి కారణాలతో పేదరికం ప్రజలను వెంటాడుతూ వస్తోంది. అవాంఛనీయ పరిణామాలకు దారితీస్తోంది.

పేదరికాన్ని నిర్మూలించటానికి కొన్ని శక్తులు నిబద్ధులైతే.. పేదరికాన్ని కొనసాగిస్తూ తమ రాజకీయ పబ్బం గడుపుకోవాలనుకునే శక్తులకు ప్రతీక ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి. అలాంటి వ్యక్తి పేదల కలలు గురించి మాట్లాడటం విడ్డూరమేకదా? ఇంతకూ ఆ పేదల కలలు ఏమిటి?

1. వ్యవస్థీకృత కారణాల వలన బందీలైన పేదరికపు సంకెళ్లను వీలైనంత త్వరలో తెంచుకోవాలని.
2. భారమైన తమ నేటి బ్రతుకుకంటే రేపటి జీవితం ఎంతో మెరుగ్గా ఉండాలని.
3. తమ బతుకుల కంటే తమ పిల్లలజీవనం వీలైనంత ఉన్నతంగా ఉండాలని.
4. తరతరాలుగా తాము బందీలుగా ఉన్న సామాజిక, ఆర్థిక దిగ్బంధనం నుంచి తమ పిల్లలు విముక్తులవ్వాలని.
5. ఆర్థికాభివృద్ధి ఫలాలను తగురీతిలో అందుకోవడానికి అవసరమైన సాధికారత తమకూ.. మరీ ముఖ్యంగా తమ పిల్లలకు చేకూరాలని.
6. నిత్యం ప్రభుత్వాలిచ్చే సాయంపైన ఆధారపడేకాక.. ఆత్మగౌరవంతో, విశ్వాసంతో తమ కాళ్లపై నిలబడి జీవించాలని.
7. నేటి సామాజిక, ఆర్థిక వ్యవస్థలో తమకు కూడా తగిన స్థానం, గౌరవాలు లభించాలని.
8. నిత్యం పరాన్నజీవులుగా కాక.. స్వయం పోషకులుగా, అభివృద్ధిపోదక శక్తులుగా గుర్తింపబడాలని.
9. తరతరాల అవమానాలు, అసమానతల భారాలు తమపైనుంచి తొలగిపోవాలని.
10. నేటి ఆధునిక ప్రపంచీకరణ యుగంలో ఇతరులతో సమానంగా పోటీపడి తలెత్తుకు బతకాలని ప్రతి పేదవాడు ఆశిస్తున్నాడు.

### ఈ కలల సాకారానికి మార్గం?

1. పేదలపట్ల అవగాహన, దృక్పథాలకు సంబంధించి పాలకుల్లో మార్పురావాలి.
2. తాజ్‌మహల్ నిర్మాణానికి రాళ్లెత్తిన కూలీలుగా మాత్రమే కాక.. పేదలు కూడా వాటి నిర్మాతలుగా చూడాలి.
3. పేదల్లో నిగూఢమైవున్న ఉత్పాదక శక్తిని వెలికి తీయాలి.
4. నేటి పోటీ ప్రపంచంలో నిలబడి నెగ్గుకు రావటానికి అవసరమైన సాధికారత వారికి కల్పించాలి.
5. పేదలలో పేరుకుపోయిన న్యూనత, అశక్తత, అభద్రతా భావాలను తొలగించాలి.
6. సమాజంలో కొందరికే లభిస్తున్న ప్రగతి అవకాశాలను పేదలకు కూడా లభింపచేయాలి.
7. పటిష్ఠమైన అభివృద్ధి విధానాలతో పేదలకు భారీస్థాయిలో పైకొచ్చే అవకాశాలు కల్పించాలి.
8. సంక్షేమం, అభివృద్ధి విధానాలను తగువిధంగా సమన్వయం చేస్తూ, పేదల రేపటి ఉజ్వల భవిష్యత్‌కు బలమైన పునాదులు వేయాలి.
9. తరతరాలుగా వస్తున్న పేదరికం దిగ్బంధం నుంచి విముక్తులం కాగలమన్న విశ్వాశాన్ని వారిలో కల్పించాలి.
10. పేదలను స్వార్థ రాజకీయాలకు ఉపకరించే ఓటు బ్యాంకులుగా కాకుండా, సమాజం, రాష్ట్రం దేశాభివృద్ధికి దోహదం చేసే శక్తులుగా గుర్తించాలి.

### ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చేసిందేమిటి?

అవగాహనా రాహిత్యం, అనుభవలేమి, అహంకార ధోరణి, అసమర్థ పాలన, విశృంఖల అవినీతి, పెత్తం దారీ మానసికలతో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పేదలకు తన రాజకీయాధికార పబ్బం గడుపుకోటానికి దోహద పడే శక్తులుగా మార్చుకునే ప్రయత్నం మాత్రమే చేశాడు. పేదల గతాన్ని,వారిరేపటి ఉన్నతిని పట్టించు కోకుండా..వారికి కొన్ని తాయిలాలు మాత్రమే ఇస్తే తన వికృత రాజకీయ క్రీడకు ఉపయోగపడతారనే బలమైన నమ్మకంతో గత ఐదేళ్లుగా వ్యవహరించారు.

జగన్‌రెడ్డి ఈ వికృత మానసిక ధోరణి వల్లనే దశాబ్దాలుగా కొనసాగుతూ వస్తున్న సాంఘిక సంక్షేమం నేడు రాష్ట్రంలో సంక్షోభంలో కూరుకు పోయింది. తానిచ్చిన హామీల అమలుకు ఆయన బటన్ నొక్కుతున్నా డబ్బులు పేదలకు చేరటం లేదు. లబ్ధిదారులైన పేదలకు చెందాల్సిన వేలాది కోట్లు వారికి అందని ద్రాక్షపళ్లుగా మిగిలిపోతున్నాయి. తానిచ్చే తాయిలాలే తనకు విజయసోపానాలు అన్నరీతిలో సాగిన ఒంటెత్తు పోకడతో రాష్ట్రంలో అభివృద్ధి అనేది చిరునామాలేని ఎండమావిగా మారిపోయింది. ఆర్థికాభివృద్ధితో వచ్చే పురోగతి అవకాశాలు లభించక పేదలు తిరోగమన బాటలో సాగుతూ పేదరికమనే చట్రంలో ఇంకా కూరుకు పోతున్నారు. నిత్యం తాయిలాల కోసం ఎదురుచూసే పరాన్న జీవులుగా పేదలను జగన్ చూస్తున్నాడు. విద్య, వైద్య రంగాలను పలు విధాలుగా విధ్వంసం చేసి, పేదల బతుకులతో జగన్‌రెడ్డి చెలగాటమాడుతున్నాడు.

పేదల ఆశలు, ఆశయాలు, స్వప్నాలపట్ల జగన్ రెడ్డికి ఏమాత్రం అవగాహన లేకపోవటం.. వారి ఉన్నతమైన రేపటి పట్ల ఆయనకు చిత్తశుద్ధి లేక పోవటం పేదలపట్ల శాపంగా మారింది.

### జగన్‌రెడ్డి స్కీములు, స్కాములు!

పెత్తందారీ మానసికతను నింపుకున్న జగన్‌రెడ్డి ఏనాడూ పేదలపక్షం వహించలేదు. పేదలు ఒకపక్క నిరుపేదలవుతుంటే.. జగన్ ఆస్తులు మాత్రం రోజు రోజుకూ ఆకాశాన్ని తాకుతున్నాయి. ఒక్కో పేదకు సెంటు భూమిచ్చి పండగ చేసుకోమని, తాను మాత్రం నగరానికొక రాజప్రాసాదాన్ని వందల కోట్ల ఖర్చుతో కట్టుకున్నాడు. పేదలకు చౌకరకం బిస్కెట్లు ఇచ్చి ల్యాండు, శాండ్, మైన్, వైన్.. అన్నిటికీ దోచుకున్నాడు. పేదవాడు 'ఫ్యాన్' కూడా వాడుకోరాదన్న ధోరణితో అస్మదీయులకు వేలాది కోట్ల విద్యుత్ ప్రాజెక్టులిచ్చి తొమ్మిదిసార్లు కరెంటు ఛార్జీలు పెంచాడు. చౌకరకం మద్యం వ్యాపారంతో వేలాది కోట్లు గడించాడు. ఉచితంగా లభించే ఇసుకను పేదవానికి అందకుండా చేశాడు. ఒకపక్క పేదల కోసం బటన్ నొక్కుతున్నానంటూ.. మరోపక్క స్కాంకు తెరతీశాడు.

పేదలకు కూడా స్వప్నాలుంటాయని నమ్మితే ఎవరైనా ఇలా చేస్తారా?

పేదల కలలకు రెక్కలివ్వాలనే చిత్తశుద్ధివుంటే జగన్‌రెడ్డిలా వ్యవహరిస్తారా?

పేదల స్వప్నాలను శిథిలం చేసి.. వాటి పునాదులపై తన అవినీతి సౌధాలను నిర్మించుకున్న చరిత్రహీనుడు జగన్‌రెడ్డి.

## జగన్ పాలనలో

# దేవాలయాల ధ్వంసం!

నెల్లిమర్ల(చైతన్యరథం): ఎన్డీఏ సర్కారు అయోధ్యలో రామాలయం కడితే.. రాష్ట్రంలో సైకో జగన్ రామతీర్థంలో రాముడి తల తీసివేశాడు. దుండగ చర్య అందరినీ బాధించింది.రామతీర్థం ఘటనలో ఇప్పటి వరకు నిందితులెవరో తెలీదు. ప్రభుత్వం ఆ కేసులో తీసుకున్న చర్యలు లేవు. రాష్ట్రంలో దేవాలయాల మీద, అర్చకుల మీద దాడులు చేస్తున్నారు. జగన్ పాలనలో 200కు పైగా హిందూ దేవాలయాలపై దాడులు జరిగినా, ఏ కేసులోనూ పురోగతి లేదు. దోషులు దొరకరు. జగన్‌కు కావాల్సింది మతాల మధ్య గొడవలు. ఆ గొడవల్లో పాలన గురించి ఎవరూ పట్టించుకోరని అతని దుర్మార్గపు ఆలోచన.సీఎంని విమర్శిస్తే బిలబిలమంటూ వచ్చే పోలీసులు, దేవుడి తల తీసేసిన కేసులో ప్రశ్నించిన వాళ్లపైనే కేసులు పెట్టారు. శాంతి భద్రతలను కాపాడటంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర స్వరంతో విమర్శించారు. బుధవారం నెల్లిమర్ల నియోజకవర్గం సింగవరంలో నిర్వహించిన వారాహి విజయభేరీ సభలో చంద్రబాబు, పవన్‌కల్యాణ్ సంయుక్తంగా మాట్లాడారు. సభకు అశేషంగా హాజరైన జన సందోహాన్ని ఉద్దేశించి తొలుత చంద్రబాబు మాట్లాడుతూ- ప్రజలు అధికారమిస్తే దోపిడీకి లైసెన్స్ ఇచ్చినట్టు భావించిన జగన్-రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాదన్నారు. భోగాపురంలో ఎయిర్ పోర్టుకు 2750ఎకరాల భూమి సేకరించి శంఖుస్థాపన చేస్తే, ఆ ప్రాజెక్టునూ జగన్ ముందుకు తీసుకెళ్లలేక పోయాడని దుమ్మెత్తిపోశారు. కూటమి అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధికి శ్రీకారం చుడతామన్నారు. 2025కి భోగాపురం విమానాశ్రయం పూర్తి చేస్తామంటూ, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు పూర్తిచేస్తే ఈప్రాంతం సశ్యశ్యామలం అవుతుందన్నారు. అది జరగాలంటే పోలవరం పూర్తి కావాలి. ఉత్తరాంధ్రకు నీరు రావాలి. ఈ దుర్మార్గ ముఖ్యమంత్రి అందరి కలలు చెరిపేశాడని దుయ్యబట్టారు. ఉత్తరాంధ్ర ద్రోహి జగన్మోహన్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు. వైసీపీ పాలనలో చిన్న పరిశ్రమ వచ్చిందా? ఒక్క నీటిపారుదల ప్రాజెక్టు పూర్తి చేశాడా? ఇళ్లు కడుతున్నానని అడవుల్లో, శ్మశానాల్లో వసతులు లేకుండా కట్టాడు. తాను మాత్రం విశాఖలో రూ.500 కోట్లతో విలాసవంతమైన భవంతి కట్టుకున్నాడు. అందరూ బాగుపడిపోయారని చెబుతున్నాడు. రాష్ట్రంలో ప్రజల ఖర్చులు పెరిగాయి. ఆదాయం మాత్రం పెరిగింది లేదు.ప్రజల జీవన ప్రమాణం తగ్గిపోయింది. దీనికి ఈ అసమర్థుడి చేతకాని పాలనే కారణం. పరిపాలన అంటే సంపద సృష్టించడం. ఆదాయం పెంచి సంక్షేమానికి ఖర్చు చేయాలి. కాని రివర్స్ పాలనతో జగన్ రాష్ట్రాన్ని నాశనం చేశాదన్నారు.

### రాష్ట్రాన్ని దోచుకున్న బందిపోటుని తరిమికొట్టాలి

వైసీపీని ఓడించి ప్రజలను గెలిపించాలనే కంకణం కట్టుకున్నామని, పవన్ కల్యాణ్‌తో కలిసి వైసీపీని భూస్థాపితం చేసేవరకూ వదిలిపెట్టేది లేదని చంద్రబాబు హెచ్చరించారు. ఇప్పటి వరకూ దోచుకున్న డబ్బుతో అక్రమాలకు పాల్పడుతూ, గెలుపు కోసం శవరాజకీయాలు, గులకరాయి డ్రామాలకు దిగాడని, జగన్‌ను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.



- 200 దేవాలయాలపై దాడులు జరిగాయి
- రామతీర్థం ఘటన జగన్ వైఖరికి పరాకాష్ట
- మత ఘర్షణలు చూసి ఆనందించే సైకో జగన్
- నెల్లిమర్ల వారాహి విజయభేరిలో బాబు, పవన్ ధ్వజం
- జగన్ సైకోయిజాన్ని భూస్థాపితం చేద్దాం
- మూడు పార్టీల కలయిక.. రాష్ట్రం కోసమే: చంద్రబాబు
- పదిమంది పచ్చగా ఉంటే జగన్ ఓర్వలేడు
- దోపిడీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం
- గంజాయి రాష్ట్రం చేసిన ఘనత జగన్‌దే: పవన్ కల్యాణ్
- ఉత్తరాంధ్ర అభివృద్ధి మా బాధ్యతని ఇద్దరు నేతల ప్రకటన

### కూటమి సంకల్పం రాష్ట్రం

జనసేన, బీజేపీ, టీడీపీ కలిసింది పదవుల కోసం కాదని, రాష్ట్రం నిలబడాలని త్యాగాలకు సిద్ధపడ్డామని చంద్రబాబు వ్యాఖ్యానించారు. మా త్యాగాల ధ్యేయం ఒక్కటే సైకో పోవాలి. రాష్ట్రం బాగోవాలి. ప్రజలు మా మీద అభిమానాన్ని ఓట్ల రూపంలో వేసి మూడు పార్టీల అభ్యర్థులను గెలిపించాలి అని చంద్రబాబు పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నదుల అనుసంధానం బాధ్యత తీసుకుని పోలవరం పూర్తి చేస్తామన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి చేస్తామని, తారక రామతీర్థ సాగర్ ప్రాజెక్టు వచ్చే ప్రభుత్వంలో పూర్తి చేస్తామన్నారు. నెల్లిమర్లను పారిశ్రామిక హబ్‌గా మారుసామని, జూట్ మిల్ బాధితుల్ని ఆదుకుంటామన్నారు. సూపర్ సిక్స్‌తో ప్రజలందరికీ న్యాయం చేస్తామని, కూటమి అభ్యర్థుల్ని గెలిపించాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. లోకం మాధవిని భారీ మెజార్టీతో గెలిపించాలని, సీటు త్యాగం చేసిన బంగార్రాజు భవిష్యత్తు తాను చూసుకుంటానని హామీ ఇచ్చారు. త్యాగాలు చేసిన జనసేన నాయకులను గుర్తించి ప్రభుత్వంలో భాగస్వామ్యం కల్పిస్తామని, జనసేన, టీడీపీ, బీజేపీల్లో ఉన్న సమర్థ నాయకత్వాన్ని గుర్తించి ప్రభుత్వంలో భాగస్వామ్యం చేసే బాధ్యత తీసుకుంటామన్నారు.

విజయభేరి సభలో జనసేన అధినేత పవన్ మాట్లాడుతూ -ఎన్టీఆర్ యూనివర్సిటీ నిధులు రూ.450 కోట్లు దోచేశాడని, ప్రభుత్వ ఉద్యోగుల జీపీఎఫ్‌ను వారికే తెలియకుండా రూ.800 కోట్లు మాయం చేశాడని, పంచాయతీల కోసం కేంద్రమిచ్చిన రూ.8 వేల కోట్లు నిధులు పక్కదారి పట్టించాడని, ఆఖరికి చెమటోడ్చి కష్టపడే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి నుంచి రూ.450 కోట్లు అడ్డగోలుగా తీసుకున్నాడని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడబిడ్డల అభయ హస్తం ప్రీమియం నిధులు రూ.2 వేల కోట్లు ఎప్పుడు తీసుకున్నాడో తెలియకుండా తీసుకున్నాడని, ధరల స్థిరీకరణ నిధి నుంచి రూ.500 కోట్లు కాజేశాడని దుమ్మెత్తిపోశారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ అనే పెత్తందారుడి పాలనలో -గంజాయి రవాణాలో నెంబర్ వన్ అయ్యింది. ఎదురించిన వారిపై దేశ ద్రోహ కేసులు పెట్టడంలో నెంబర్ వన్‌గా నిలిచింది. జాతీయ ఉపాధి పథకం నిధుల దోపిడీలో నెంబర్ వన్‌గా రికార్డులకెక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ఆత్మహత్యల్లో మూడో స్థానం, మానవ అక్రమ రవాణాలో 3వ స్థానంలో రాష్ట్రం నిలిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రోత్సహించేవారులేక యువ శక్తి నిర్వీర్యమైపోతోందన్నారు. మంచిని, పచ్చగా ఉండటాన్ని సహించలేని సైకో పాత్ జగన్ అంటూ, ప్రతి ఒక్కరినీ మోసం చేసిన ప్రభుత్వాన్ని గద్దె దింపకపోతే ప్రజలు నష్టపోతారనే బలమైన సంకల్పంతోనే ఇప్పుడు ఎన్నికల బరిలో బలంగా పోరాడుతున్నామని ప్రకటించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను పరిరక్షించడంలో జగన్ పూర్తిగా విఫలమయ్యాడని, ఎన్డీయే కూటమి ప్రభుత్వంతో శాంతిభద్రతల పర్యవేక్షణకు మొదటి ప్రాధాన్యం ఇస్తామని ప్రకటించారు.

### జగన్‌ది ద్వంద నీతి

భోగాపురం ఎయిర్‌పోర్టు విషయంలో ప్రతిపక్ష నేతగా ఒకలా, అధికారంలోకి వచ్చాక మరోలా ప్రవర్తించడం జగన్‌కే చెల్లిందన్నారు. ఒకరు అభివృద్ధిని సాధిస్తే సహించలేని తత్వం జగన్‌దని, తెదేపా హయాంలో ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకించిన జగన్.. తాను అధికారంలోకి రాగానే అదే ప్రణాళికను అమలు చేస్తూనే భూపందేరంలో కోట్లు గడించాడని విమర్శించారు. అమరావతి విషయంలో ప్రతిపక్షనేతగా సమర్థించిన జగన్, గద్దెనెక్కగానే మూడు రాజధానుల డ్రామాతో రాష్ట్రానికి రాజధానే లేకుండా చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. సైకో ప్రవర్తనతో విర్రవీగుతున్న జగన్‌ను వచ్చే ఎన్నికల్లో సరైన వ్యూహం వేసి అంతమొందించాలని పిలుపునిచ్చారు.

### తొమ్మిదిసార్లు కరెంటు ఛార్జీలు పెంచాడు

జగన్ పాలనలో 9 సార్లు కరెంటు ఛార్జీలను పెంచాడు. రకరకాల పేర్లతో ఛార్జీలను వేశాడు. సామాన్యుడు స్విచ్ వేయాలంటేనే భయపడుతున్నాడు. కరెంటు తీగను పట్టుకుంటే కాదు.. కరెంటు స్విచ్ షాక్ తగులుతుందని భయపడాల్సిన పరిస్థితులు వచ్చాయి. దీని కోసం ఇంట్లో ఉన్న ఏసీలను, ఫ్రిజ్‌లను వేసవిలో ఆపాల్సిన పనిలేదు. మే 13వ తేదీన ఫ్యానును ప్రజలంతా కలిసి ఆపితే.. ఈ విద్యుత్ బాదుడు తప్పుతుందని పవన్ పిలుపునిచ్చారు.

### నెల్లిమర్లకు తోడుగా నిలుస్తాం

ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం తనకు తెలుసని, మూడు జిల్లాల్లో వలసలు ఆగి, స్థానికంగా ఉపాధి పెరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి చేనుకీ నీరు, ప్రతి చేతికీ పని అనేది కూటమి ఉమ్మడి లక్ష్యమన్నారు. అధికారంలోకి రాగానే తారకరామ తీర్థ సాగర్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు ఆర్ అండ్‌ఆర్ ప్రోగ్రాం కింద న్యాయం చేస్తాం. మన్యాలపేటలో కిడ్నీ వ్యాధిగ్రస్తులను ఆదుకునేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పడకల ఆస్పత్రి తీసుకొస్తామన్నారు.

### సబ్ ప్లాన్ నిధులు మళ్లించము

స్థానిక ఎమ్మెల్యే బొడ్డుకొండ అప్పల నాయుడి భూఅక్రమాలకు చెక్‌పెడతామన్నారు. మత్స్యకారులకు చెందిన భూములు లాక్కున్నారు.ఒక్క రోడ్డువేయలేదు.కొండలు, గుట్టలు మొత్తందోచేశారు.2019లో భోగాపురం కడుతున్నాం అని తెలియగానే, భూముల్లో అవకతవలు జరిగాయి. ఇతడి అక్రమాలకు కళ్లెం వేస్తాం. కూటమి ప్రభుత్వంలో సబ్ ప్లాన్ ఫండ్స్‌ను వారికే ఖర్చు చేస్తాం. ఎస్సీలకు చెందిన 27 పథకాలు తిరిగి మళ్లీ పునరుద్ధరిస్తామని పవన్‌కల్యాణ్ ప్రకటించారు. 25 సంవత్సరాల భవిష్యత్తు మీకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. వచ్చే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి అండగా నిలబడండి అని పవన్‌కల్యాణ్ కోరారు. సభలో నెల్లిమర్ల ఎమ్మెల్యే అభ్యర్థి లోకం మాధవి, విజయ నగరం ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పల నాయుడు, మూడు పార్టీల నేతలు కర్రోతు బంగార్రాజు,పడాల అరుణ, బి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# వైసీపీ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసే వరకు వదలబోం

- వచ్చేది కూటమి ప్రభుత్వమే.. ప్రమాణస్వీకారానికి ముహూర్తం కూడా సిద్ధం
- ఒక్క ఛాన్స్ జగన్‌కి ఇదే ఆఖరి ఛాన్స్ అన్న చంద్రబాబు
- ప్రజల చేతిలో వైసీపీకి శవ యాత్ర తప్పదని స్పష్టం
- వైసీపీ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేద్దామన్న పవన్
- వైసీపీ అవినీతి కోట బద్దలవుతోందని వెల్లడి
- విజయనగరం ప్రజాగళం సభలో అగ్రనేతలు



విజయనగరం, చైతన్యరథం: రాష్ట్రంలో అరాచక, విధ్వంసక దోపిడీలకు కారణం అయిన ఈ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసే వరకు వదలబోమని, ఈ ముఖ్య మంత్రి రాష్ట్రానికే భారం అని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేనఅధ్యక్షులు పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. ప్రజలకు మంచి చేయడం జనసేన, టీడీపీ, బీజేపీ నాయకత్వంతోనే సాధ్యమని తెలిపారు. జగన్ లాంటి అవినీతి పరుడు, గూండాను బంగాళా ఖాతంలో కలిపేయాలంటే కూటమి అధికారంలోకి రావాలని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అవినీతి కోటను బద్దలుకొట్టి... కూటమి ప్రభుత్వాన్ని స్థాపిస్తు న్నామని చెప్పారు. బుధవారం రాత్రి విజయనగరంలో జరిగిన ప్రజాగళం సభలో పవన్‌కళ్యాణ్, చంద్రబాబు మాట్లాడారు.'ఒక్క ఛాన్స్ ఒక్క ఛాన్స్ అన్న జగన్‌కి ఇదే ఆఖరి ఛాన్స్. రాష్ట్రాన్ని నాశనం చేసిన వైసీపీకి వచ్చే ఎన్నికల్లో ప్రజలు శవయాత్ర చేయబోతున్నారు. ఓటు అనే వజ్రాయుధాన్ని ఉపయోగించి సిద్ధం అంటూ డొళ్ల మీద పడిన సైకో జగన్‌ని ఓడించడానికి జనం సిద్ధమై పోయారని చంద్రబాబు స్పష్టం చేశారు. "ఈ ముఖ్య మంత్రి గత రెండు ఎన్నికల్లో శవ రాజకీయంతో ప్రజల ముందుకు వచ్చాడు. ఈసారి గులకరాయి డ్రామా మొదలుపెట్టాడు. ఈ ప్రభుత్వానికి పాడె కట్టించేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. జగన్ నీ రాజకీయాలు అయిపోయాయి. రాబోయేది కూటమి ప్రభుత్వమే. ప్రమాణస్వీకారానికి ముహూర్తం కూడా సిద్ధం చేస్తున్నాం. గత ఎన్నికల్లో పాదయాత్రగా వచ్చాడు. బుగ్గలు నిమిరాడు, ముద్దులు పెడితే ఐసైపోయి ఓటు వేశారు. ఒక్కరికి ఉద్యోగం ఇచ్చింది లేదు. ఉత్తరాంధ్రకు ఒక్క ఇండస్ట్రీ తెచ్చింది లేదు. నీటిపారుదల ప్రాజెక్టు పూర్తి చేసింది లేదు. మీ అరాచక పాలనకు ప్రజల్లో తిరుగుబాటు వచ్చింది. వైసీపీకి డిపాజిట్లు గల్లంతు కావడం ఖాయం. మాన్సాస్ ట్రస్ట్ మీదే అవినీతి ఆరోపణలు చేశారు. అశోకగజపతి రాజుని వేధించినందుకు జగన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కొక తప్పదు. పవన్ కళ్యాణ్, నా మీద నమ్మకానికి మోదీ భరోసా తోడుంది. ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలబడాలి అన్న లక్ష్యంతోనే మూడు పార్టీలు కలిశాం" అని చంద్రబాబు పేర్కొన్నారు.

## ఉత్తరాంధ్రను వంచించారు

ఉత్తరాంధ్రను జగన్ ఘోరంగా వంచించారు. టీడీపీ హయాంలో సాగు నీటి ప్రాజెక్టులకు రూ. 2 వేల కోట్లు ఖర్చు చేశాం. ఈ ఐదేళ్లలో జగన్ చేసిన ఖర్చెంతో చెప్పగలడా? వంశధార, నాగావళి అనుసంధానానికి వెళ్లాం. పోలవరం పూర్తి చేసి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా ఉత్తరాంధ్రను సస్య శ్యామలం చేయాలనుకున్నాం. గత ఐదేళ్లలో నిత్యవసర ధరలు పెరిగాయి. 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెరిగాయి. మద్యపాన నిషేధం అని చెప్పి మోసం చేశారు. మద్యం ధర పెంచేశారు. ఆర్టీసీ రేట్లు పెంచేశాడు. పన్నులు విపరీతంగా వేశాడు. రాష్ట్రంలో పేదవాడి బతుకు భారంగా తయారయ్యే పరిస్థితి వచ్చింది. జగన్ జలగ్గా మారి మీ జీవితాలు నాశనం చేశాడు. ఎన్నికలకు 18 రోజుల సమయమే ఉంది. ప్రజలంతా జనసేన, టీడీపీ, బీజేపీ జెండాలు పట్టుకుని కూటమి గెలుపుకి పని చేయండి. మీ బంగారు భవిష్యత్తుకి బాటలు వేసి రుణం తీర్చుకుంటాం. బాదుడు లేని ప్రభుత్వాన్ని ఇస్తాం. నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తాం. రెండు రోజుల్లో మేనిఫెస్టో ఇవ్వబోతున్నాం. మీ జీవితాల్లో వెలుగులు తెస్తాం. దగా కోరు ప్రభుత్వం పోవాలి. దోపిడి ఆగాలి

## బొత్స కుటుంబం దోచేస్తే.. వీరభద్రస్వామి ఊడ్చేశారు

విజయనగరం జిల్లాను బొత్స కుటుంబం దోచేసింది. ఎమ్మెల్యేలు., ఎంపీలు, మంత్రులు ఒకే కుటుంబానికి దక్కించుకుని ఏకచత్రాధిపత్యం చేయాలనుకున్నారు. మేము సాధారణ కుటుంబాల నుంచి సమర్థ నాయకత్వాన్ని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాం. బొత్స దోచుకోగా మిగిలింది ఊడ్చేయడానికి వీరభద్రస్వామి వచ్చాడు. ఈ ఎమ్మెల్యే బినామీలు సెంటు భూమి దొరికినా వాలి పోతారు. అపార్ట్‌మెంట్లు కడితే కమిషన్ల కోసం వాడి పోతారు. లే అవుట్లు వేయాలన్నా వాటాలు ఇవ్వాలి. ఇప్పుడు మీ పాసుపుస్తకాల మీద జగన్ ఫోటో చేరం ది. కొత్త చట్టంలో మీ దగ్గర మీ భూమి రికార్డులు ఉండవు. అంతా ఆన్ లైనే. జగన్ రికార్డులు మార్చేస్తే మీ జీవితాలు తారుమారైపోతాయి.

విజయనగరంకి అంతా మంచి చేస్తాం. మాన్సాస్ ట్రస్ట్ ఆధ్వర్యలో నడిచే మహారాజ కళాశాల ప్రైవేటుపరం కానీయం. మహారాజ ఆసుపత్రి పేరు మా ప్రభుత్వం రాగానే పేరు పునరుద్ధరిస్తాం. ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా రక్షిత మంచినీరిస్తాం. అధికారంలోకి రాగానే టిడ్కోఇళ్లు అందరికీ ఉచితంగా ఇస్తాం. పేద వారికి రెండు మూడు సెంట్లు భూమిచ్చి ఇళ్లు కట్టిస్తా. మోదీ గారి అండతో పేదరికం లేని మొదటి రాష్ట్రంగా రాష్ట్రాన్ని తయారు చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం" అని చంద్రబాబు చెప్పారు.

> **ప్రజలు మార్పు కోరుకొంటున్నారు**
> - పవన్ కళ్యాణ్



ఈ సభలో మొదట పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ "విజయ నగరం ప్రజలు చూపించిన ప్రేమ, అభిమానం జీవితాంతం గుండెల్లో పెట్టుకుంటాను. ఉత్తరాంధ్ర యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోసం రోడ్ల మీదకు వచ్చారు. మీ గుండె చప్పుడు వినే...2022లో వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదని మాట్లాడాను. అందులో భాగంగానే తెలుగుదేశం-జనసేన-బీజేపీ పార్టీలు కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళ్తున్నాము. మూడు పార్టీలు కలిసివస్తే జగన్ లాంటి అవినీతిపరుణ్ణి గద్దె దించవచ్చు. దానికి గుండె బలం, మేధస్సు కావాలి. ఈ జనసమూహాన్ని చూస్తేమార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ఈ మార్పును ఎన్నికల్లో చూపించి వైసీపీని ఇంటికి పంపిద్దాం" అని పేర్కొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తు కోసం కలిశాం

జనసేన- తెలుగుదేశం-బీజేపీలు కూటమిగా ఏర్పడి కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం. ఈ కలయిక మా స్వార్థం కోసం కాదు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం. నిన్న పిఠాపురంలో నామినేషన్ వేశాను. నా అఫిడవిట్‌లో నాకు ఎంత ఆస్తి ఉందో చూపించా ను. దాదాపు రూ.75కోట్లు వరకు పన్నులు కట్టాను. నాకు డబ్బులు అవసరం లేదు. ప్రజలకు మంచి భవిష్యత్తు ఉండాలని సేవా నాయకత్వం ఇవ్వడానికి మీ కోసం నిలబడ్డాము. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒడిదుడుకుల్లో ఉంది. అప్పుల్లో కూరుకుపోయింది. విద్య, వైద్య, ఉపాధి అవకాశాల్లో వెనుకబడిపోయింది. ఒక్క గంజాయి స్మగ్లింగ్‌లోనే నెంబర్ వన్‌గా వెలుగుతోంది. చాలా మంది యువత గంజాయి మత్తులో పడి జీవితాలను, భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. కన్నవారికి కన్నీరు మిగులుస్తున్నారు. ఈ మహమ్మారిని రాష్ట్రం నుంచి తరిమేయాలంటే యువతకు బలమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఉద్యోగ, ఉపాధి కల్పిస్తే ఎలాంటి మాదకద్రవ్యాల అవసరం లేదు. డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ అత్యవసరం. యువతకు సరైన ప్రోత్సాహం ఇస్తే వారికి విజయమే వ్యసనంగా మారుతుంది. అలా జరగాలంటే కేంద్రంలో మోదీగారి లాంటి బలమైన నాయకత్వం... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలి. రాష్ట్రానికి సుస్థిర పాలన అందాలంటే కూటమి ప్రభుత్వమే రావాలి. కూటమి తరఫున విజయనగరం లోక్ సభ అభ్యర్థిగా కలిశెట్టి అప్పలనాయుడు, విజయనగరం శాసనసభ నియోజకవర్గం నుంచి శ్రీమతి అదితి గజపతిరాజు పోటీ చేస్తున్నారు. వీరిని భారీ మెజార్టీతో గెలిపించాలి అని పవన్ కళ్యాణ్ కోరారు.



చైతన్యరథం

# బీసీలను అవమానిస్తే జైలుకు పంపుతాం!

- వైసీపీ తప్పుడు ప్రచారాన్ని క్రైస్తవ సోదరులు నమ్మొద్దు
- పరదాలు కట్టుకుని తిరగను... చెప్పినవన్నీ చేస్తా
- రచ్చబండ సభల్లో యువనేత నారా లోకేష్ ఉద్ఘాటన
- చినకాకానిలో లోకేష్‌కు స్థానికుల బ్రహ్మరథం





మంగళగిరి (చైతన్యరథం): జగన్ ప్రభుత్వం బీసీలను దుర్మార్గంగా పొట్టనబెట్టుకుంటోంది, ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీసీలను అవమానించే వారిని జైలుకు పంపుతాం, ఇందుకోసం ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి రూరల్ చినకాకాని, యర్రబాలెం, తాడేపల్లి రూరల్ సీతానగరం గ్రామాల్లో బుధవారం జరిగిన రచ్చబండ సభల్లో లోకేష్ పాల్గొన్నారు. చినకాకానిలో స్థానిక ప్రజలు యువనేతకు బ్రహ్మరథం పట్టారు. గ్రామంలోకి రాగానే హారతులు పడుతూ, పసుపు కాగితాలు విరజిమ్ముతూ ఘన స్వాగతం పలికారు. స్థానికుల జయజయధ్వానాల నడుమ లోకేష్ సెయింట్ జోసఫ్ చర్చిని సందర్శించారు. అక్కడ ఫాదర్ జోజయ్య యువనేతను ఆశీర్వదిస్తూ ప్రార్థనలు చేశారు. అనంతరం రచ్చబండ సభలో నారా లోకేష్ మాట్లాడుతూ... జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీసీలపై కక్షపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. 26 వేల మంది బీసీలపై తప్పుడు కేసులు బనాయించారు. రేపల్లెలో అక్కను అవమానించిన వైసీపీ కిరాతకుడ్ని ప్రశ్నించినందుకు అమర్‌నాథ్ గౌడ్ అను బీసీ బాలుడిని పెట్రోలుపోసి తగులబెట్టారు. బీసీలకు రక్షణ చట్టం తేవాలని ఆ రోజే నిర్ణయించాం. బీసీల సంక్షేమానికి చంద్రబాబు బీసీ డిక్లరేషన్ ప్రకటించారు. 50 సంవత్సరాలు నిండిన బీసీలకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తాం. బీసీ కాలనీలకు సబ్‌ప్లాన్ ద్వారా నిధులు కేటాయిస్తామని లోకేష్ చెప్పారు.

## క్రైస్తవ సోదరులను గుండెల్లో పెట్టుకుంటాం

రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే బీజేపీతో పొత్తుపెట్టుకున్నాం. కూటమి ప్రభుత్వం వస్తే క్రైస్తవులను ఇబ్బందులు పెడతామని వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు. క్రైస్తవ సోదరులను గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటాం. 2014లో బీజేపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసినా క్రైస్తవులకు ఎటువంటి సమస్యలు రానివ్వలేదు. క్రిస్మస్ కానుకలు, పాస్టర్లకు గౌరవ వేతనం, చర్చిల అభివృద్ధికి నిధులు ఇచ్చాం. తెలుగుదేశం పార్టీకి కులం, మతం, ప్రాంతీయ భేదాలు లేవు. తెలుగువారి శ్రేయస్సే టీడీపీ ధ్యేయం. మతాలమధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందాలనుకుంటున్న జగన్ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దు. టీడీపీపై విషం చిమ్ముతున్న కాపు ముసుగు నేతలు రిజర్వేషన్లపై జగన్‌ను ఎందుకు ప్రశ్నించలేదు, వైసీపీ అధికారంలోకి వచ్చాక గతంలో మేం ఇచ్చిన నిధుల్లో 10శాతం కూడా కాపులకు ఇవ్వలేదు. నేను మరో 40ఏళ్లు రాజకీయాల్లో ఉంటా, పరదాలు కట్టుకొని తిరగాలని లేదు, తాను చెప్పిన పనులన్నీ చేసి మంగళగిరి రూపురేఖలు మారుస్తానని లోకేష్ చెప్పారు. 2019లో ఓటమి నాలో కసి పెంచింది, అప్పటినుంచి ప్రజల మనసులను గెలవాలని అహర్నిశలు కష్టపడ్డాను. అధికారంలో లేకపోయినా సొంత డబ్బుతో 29 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాను. నన్ను గెలిపిస్తే ఎంత చేయగలనో మంగళగిరి ప్రజలు ఆలోచించాలి. రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించి తనను ఆశీర్వదించాలని లోకేష్ కోరారు.

## లోకేష్ దృష్టికి చినకాకాని సమస్యలు

చినకాకాని ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్య లను లోకేష్ దృష్టికి తెచ్చారు. గ్రామంలో అండర్ పాస్ సౌకర్యం లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం, బస్సు ఎక్కడానికి చాలా దూరం నడిచివెళ్లాల్సి వస్తోంది. చినకాకాని గ్రామాన్ని కార్పొరేషన్‌లో కలపడం వల్ల ఇంటిపన్నులు భారీగా పెరిగాయి. తమ గ్రామాన్ని పంచాయితీగానే కొనసాగించాలి. శ్మశానానికి స్థలం కేటాయించాలి. ఎస్సీ కమ్యూనిటీ హాలు నిర్మించాలి. వేణుగోపాల స్వామి భూములను అనుభవిస్తున్న కౌలు దారులు సరిగా వేలం సొమ్ము చెల్లించకపోవడంతో జీతాల్లేక సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. పెదవడ్లపూడి హైలెవల్ చానల్ కింద తమ గ్రామానికి చెందిన 250ఎకరాల ఆయకట్టు ఉంది. ఎత్తిపోతల పథకం పూర్తిచేయాలి. కెనాల్ వద్ద దిమ్మెలస్థానంలో లాకులు ఏర్పాటుచేయాలి. 35ఏళ్లుగా చెరువుకట్టపై నివసిస్తున్న వారికి శాశ్వతపట్టాలు అందజేయాలి. గ్రామశివార్లలో రైతులు పొలాలకు వెళ్లేందుకు ఉపకరించేలా బ్రిడ్జిని పునర్నిర్మించాలి. జాతీయ రహదారి నుంచి రాజధానికి కనెక్టివిటీ రోడ్డునిర్మాణం పూర్తిచేయాలి. గ్రామంలోని పశువుల ఆసుపత్రిలో డాక్టర్‌ను నియమించాలి. టిడ్కో గృహసముదాయాల్లో పేర్లు మార్చేసి ఇళ్లు ఉన్నవారికే మళ్లీ ఇచ్చారు. వాస్తవంగా ఇళ్లులేని వారికి ఇళ్లు ఇవ్వాలి. గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది, డ్రమ్ముల్లో నీళ్లు పట్టుకోవాల్సి వస్తోంది. గుంటూరు కెనాల్‌కు ఆనుకొని ఉన్న భూములను 21ఏలో ఉంచ డంతో ఇబ్బందులు పడుతున్నాం. ఇక్కడ 50 ఇళ్లు ఉన్నాయన్నారు. దీనిపై యువనేత లోకేష్ స్పందిస్తూ... అండర్ పాస్ విషయమై కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్నారు. చినకాకానిని పంచాయితీగా మార్చే విషయంలో మెజారిటీ ప్రజల అభీష్టం మేరకు నిర్ణయం తీసుకుంటాం. జనాభా దామాషా ప్రాతి పదికన భూసేకరణచేసి శ్మశానానికి స్థలంకేటాయిస్తాం. పెదవడ్లపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి రైతుల నీటి కష్టాలు తొలగిస్తాం. ఇళ్లులేని వారందరికీ పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తాం. కృష్ణా నది నుంచి పైప్ లైన్ వేసి తాగునీటి సమస్యకు చెక్ పెడతాం. ఈ ఎన్నికల్లో మంగళగిరి ప్రజలు ఇచ్చే మెజారిటీనే నాకు కొండంత బలాన్నిస్తుంది. చంద్రబాబు, పవన్‌తో పోరాడి మంగళగిరి అభివృద్ధికి నిధులు తెస్తానని లోకేష్ చెప్పారు.







## రాజధాని రైతులు వైసీపీ నేతలను నిలదీయాలి

యర్రబాలెం రచ్చబండ సభలో లోకేష్ మాట్లాడుతూ... అమరావతికోసం పోరాడిన మహిళలను బూటు కాళ్లతో తొక్కించారు, అక్రమ కేసులు బనాయించారన్నారు. సచివాలయానికి జగన్ పరదాలు కట్టుకొని వెళ్తున్నాడు. అమరావతి పనులు కొనసాగించి ఉంటే ఈ పరిస్థితి తలెత్తేదా? ఏ మొఖం పెట్టుకుని ఇప్పుడు రాజధాని రైతులను ఓట్లు అడుగుతారు? అమరావతి ఇక్కడే ఉంటుందని నమ్మబలికి ఆర్కే వెన్నుపోటు పొడిచారు. కేవలం అసంపూర్తిగా నిర్మించిన 5శాతం రాజధాని పనులు పూర్తిచేసి ఉంటే అమరావతిలో లక్షలాదిమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేవి. అమరావతి ప్రాంతంలో ఇసుక, కంకర, మట్టితో సహా దోచుకెళ్లారు. పెద్దదొంగను స్థానికంగా ఉండే చిన్నదొంగలు ఆదర్శంగా తీసుకున్నారు. ఈ ప్రాంతానికి వైసీపీ నేతలు వస్తే రైతులు నిలదీయాలి. రాజధానికి భూములిచ్చిన రైతుల సమస్యలను వందరోజుల్లో పరిష్కరిస్తాం. కౌలు బకాయిలన్నీ చెల్లిస్తాం. రాజధాని పనులు కొనసాగించి స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తాం, రాజధానిలోని పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యర్రబాలెం ప్రజలు స్థానిక సమస్యలను లోకేష్ దృష్టికి తెచ్చారు. రాజధానికి భూములిచ్చామని కక్షగట్టి పెన్షన్లు తీసేశారు. కౌలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. ఎసైన్డ్ భూముల్లో నివసించేవారికి పట్టాలు ఇవ్వాలి. దళితులకు కమ్యూనిటీ హాలు నిర్మించాలి. యర్రబాలెంలో జాతీయ బ్యాంకుశాఖ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి. చదువుకున్న యువతకు ఉద్యోగాలు కల్పించాలి. టిడ్కో ఇళ్లను ఉచితంగా అందించాలి. కొత్తరేషన్ కార్డులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. అమరావతి ప్రాంతంలో నివసించే కూలీలు పనుల్లేక ఇబ్బంది పడుతున్నారు. ల్యాండ్ పూలింగ్‌లో భూములిచ్చిన పిల్లలకు ఉచిత విద్య, ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. లోకేష్ స్పందిస్తూ... అధికారంలోకి వచ్చాక కోతల్లేకుండా పెన్షన్లు ఇస్తాం, కొండపోరంబోకు, ప్రభుత్వ భూముల్లో నివసించే వారికి శాశ్వత పట్టాలిస్తాం. భూగర్భ డ్రైనేజి, తాగునీరు, రోడ్లనిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు.







చైతన్యరథం

# లోకేష్ సమక్షంలో 100 మంది టీడీపీలో చేరిక









అమరావతి (చైతన్యరథం): మంగళగిరి సమగ్రాభివృద్ధికి కలిసిరావాలన్న యువనేత నారా లోకేష్ పిలుపునకు పెద్దఎత్తున స్పందన లభిస్తోంది. ఉండవల్లిలోని నివాసంలో యువనేత సమక్షంలో మంగళగిరి నియోజకవర్గానికి చెందిన 100 మంది బుధవారం టీడీపీలో చేరారు. ఉండవల్లి గ్రామానికి చెందిన శ్రీరామ వాసుదేవ లక్ష్మి తాయూరు ఆధ్వర్యంలో 15 మంది, తాడేపల్లి పట్టణం 12వ వార్డుకు చెందిన వైసీపీ నేతలు యేమని శివనాగేశ్వరరావు, కొలకలూరు వెంకటరత్నం, మహ్మద్ పఠాన్ ఆధ్వర్యంలో 50 మంది, తాడేపల్లి పట్టణం 20వ వార్డుకు చెందిన షేక్ రాఖీబ్ ఆధ్వర్యంలో 10 మంది, మంగళగిరి రూరల్, కాజా గ్రామానికి చెందిన చిలకలపూడి కిషోర్, మేడా మంగమ్మ ఆధ్వర్యంలో 10 కుటుంబాలు, దుగ్గిరాల మండలం చిలువూరు గ్రామానికి చెందిన పల్లె నవీన్, నెమలకంటి అనంత్ ఆధ్వర్యంలో 15 మంది టీడీపీలో చేరారు. వీరందరికీ నారా లోకేష్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ.. మంగళగిరి ప్రజలకు సేవ చేసేందుకు ఇక్కడకు వచ్చానని, పేదరికం లేని మంగళగిరిగా తయారుచేయడమే తన లక్ష్యమన్నారు. దేశంలోనే అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతానని, అందరూ కలసికట్టుగా పనిచేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



# టీడీపీలోకి పలువురు నేతలు

## కండువా కప్పి ఆహ్వానించిన లోకేష్



అమరావతి(చైతన్యరథం): రాబోయే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయదుందుభి మోగిస్తుందన్న సంకేతాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా టీడీపీలోకి భారీగా వలసల పరంపర కొనసాగుతోంది. రాజ మహేంద్రవరానికి చెందిన బ్రాహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఛైర్మన్ వీఎఆర్ కే.ప్రసాద్ (అమ్మా ప్రసాద్) లోకేష్ సమక్షంలో బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఉండవల్లి నివాసంలో ప్రసాద్‌కు యువనేత లోకేష్ పసుపు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అమ్మా ప్రసాద్ వైసీపీ సోషల్ మీడియాలో క్రియాశీలకంగా పనిచేశారు. వైసీపీ విధానాలు నచ్చక పార్టీకి, తన పదవికి రాజీనామా చేసి టీడీపీలో చేరుతున్నట్లు చెప్పారు. అదేవిధంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గం బీసీ సెల్ నగర అధ్యక్షుడు, వడ్డెరసంఘ నేత పల్లపు శివరామకృష్ణ, పాదాల మధు, అబ్దుల్ ఖాన్, కాటమాల అశోక్, మహమ్మద్ రఫీ బుధవారం టీడీపీలో చేరారు. వారందరికీ లోకేష్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువనేత నారా లోకేష్ మాట్లాడుతూ... జగన్ పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు అన్నివర్గాల ప్రజలు కలసి రావాలని కోరారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం కలసివచ్చే వారందరికీ తెలుగుదేశం పార్టీ ద్వారాలు తెరిచే ఉంటాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక కొత్తగా వస్తున్న వారి సేవలను వినియోగించుకుంటామని చెప్పారు.





చైతన్యరథం

# మంగళగిరిలో చరిత్ర తిరగరాయడానికే వచ్చా

## పుష్కరాల్లో ఇళ్లు కోల్పోయిన వారికి న్యాయం చేస్తా | సీతానగరం రచ్చబండ కార్యక్రమంలో నారా లోకేష్





తాడేపలి(చైతన్యరథం): మంగళగిరిలో చరిత్ర తిరగరాయడానికి తాను వచ్చానని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తాడేపల్లి పట్టణం సీతానగరంలో బుధవారం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో యువనేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. 2019 ఎన్నికల సమయంలో నాపై అనేక విధాలుగా దుష్ప్రచారం చేశారు. అప్పుడు మంగళగిరిలో ఓడిపోయినప్పటి నుంచి కసితో పనిచేశా. 29 అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టా. మంగళగరి ప్రజలకు సేవచేసి వారి మనసు గెలవాలని వచ్చా. ప్రజల మనస్సు గెలుచుకోవడం ద్వారానే నాయకుడు అవుతారని చంద్రబాబునాయుడు చెప్పారు. అందుకే ప్రతిపక్షంలో ఉండి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలకు అండగా నిలిచా. మంగళగిరిలోనే పోటీ చేసి టీడీపీ జెండా ఎగురవేస్తానని చంద్రబాబుకు చెప్పా. నాపై వైకాపా చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దు. నా చుట్టూ మీరు తిరగడం కాదు.. నేనే మీ చుట్టూ తిరుగుతూ.. మీ సమస్యలు పరిష్కరిస్తా. పుష్కరాల సమయంలో సీతానగరంలో ఇళ్లు కోల్పోయిన 280 కుటుంబాలకు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో న్యాయం చేస్తానని లోకేష్ చెప్పారు. సీతానగరం వాసులు తమ సమస్యలను యువనేత లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. మధ్యతరగతి ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందేలా చూడాలి. తాగునీటి సమస్యను పరిష్కరించాలి. పట్టాలు అందించాలి. ఉద్యోగాలు కల్పించాలి. పన్నుల భారం తగ్గించాలి. మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలి. వారికి కమ్యూనిటీ హాల్, కల్యాణమండపం నిర్మించాలి. మత్స్యకారులు, రామకృష్ణ సమితి మధ్య నెలకొన్న భూసమస్యను పరిష్కరించాలని కోరారు. నారా లోకేష్ స్పందిస్తూ కోతల్లేకుండా సంక్షేమ కార్యక్రమాలు అందిస్తాం. కాలువ, కొండ, రైల్వే, చెరువు భూముల్లో దశాబ్దాలుగా నివసిస్తున్న వారికి శాశ్వత భూహక్కు కల్పిస్తాం. పరిశ్రమల ద్వారా స్థానికులకే ఉద్యోగాలు కలిస్తాం, పన్నుల భారం తగ్గిస్తాం. మత్స్యకార కుటుంబాలకు అన్ని విధాల అండగా నిలుస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

























## బాబొస్తే..!

ఔను! బాబొస్తే -జాబొస్తుంది. బాబొస్తే -పథకాలొస్తాయి. బాబొస్తే -అభివృద్ధి వస్తుంది. బాబొస్తే -ప్రాజెక్టులొస్తాయి. బాబొస్తే -పరిశ్రమలొస్తాయి. బాబొస్తే -చదువొస్తుంది. బాబొస్తే -సంస్కారమొస్తుంది. బాబొస్తే -సాగొస్తుంది. బాబొస్తే -ఉపాధి వస్తుంది. బాబొస్తే -ఊపొస్తుంది. బాబొస్తే -ఉత్సాహమొస్తుంది. బాబొస్తే -సంపద వస్తుంది. బాబొస్తే -సౌభాగ్యమొస్తుంది. అందుకే -బాబును మళ్లీ రప్పించుకుందాం. కాదు, బాబును మనమే తెచ్చుకుందాం. ఇదిగో ఇలా....!!






వైసీపీ ఎంపీ నందిగం సురేష్‌పై

## బాపట్లలో వాలంటీర్ పోటీ

బాపట్ల: వైసీపీ ఎంపీ నందిగం సురేష్ పై ఓ వాలంటీరు పోటీకి దిగుతున్నారు. బాపట్లజిల్లా చీరాలమండలం వద్దే సంఘా నికి చెందిన కట్టా ఆనంద్‌బాబు అనే వాలంటీర్ తన ఉద్యోగానికి రాజీనామా చేసి బాపట్ల పార్లమెంట్ స్థానానికి స్వతం త్ర అభ్యర్థిగా బుధవారం నామినేషన్ వేశా రు. ఐదేళ్లలో ఎంపీ సురేష్ ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేయలేదని, ప్రజల్ని పట్టించుకోలేదని మండిపడ్డారు. అరాచ కాల్ని భరించలేకే పోటీకి దిగినట్లు ఆనంద్ బాబు తెలిపారు.తుళ్లూరు మండలం ఉద్దం డరాయునిపాలెంలో సామాన్య జీవితం గడిపే సురేష్ బాపట్ల ఎంపీ అయిన తర్వా త రూ.వందల కోట్లు ఎలా సంపాదించా రని ప్రశ్నించారు. అద్దంకికి చెందిన ఓ బాలింత సీఎం సహాయనిధికోసం ఉద్దండ రాయునిపాలెంలోని ఎంపీ ఇంటి చుట్టూ తిరిగినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మూడు నియోజకవర్గాలకు టీడీపీ కొత్త ఇన్‌ఛార్జిలు

అమరావతి(చైతన్యరథం): పాలకొండ, విశాఖ సౌత్, పెందుర్తి నియోజకవర్గాలకు టీడీపీ తరఫున కొత్త ఇన్‌ఛార్జిలను నియమించారు. పాలకొండకు పడాల భూదేవిని, విశాఖ సౌత్‌కు సీతంరాజు సుధాకర్‌ను, పెందుర్తికి గండి బాబ్జిని ఇన్‌ఛార్జిలుగా నియమించినట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు అచ్చెన్నాయుడు తెలిపారు.

## గ్లాసు గుర్తును జనసేన అభ్యర్థులకే కేటాయించాలి

- ఎన్నికల సంఘానికి టీడీపీ నేతల విజ్ఞప్తి



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో జరగనున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో గ్లాసు గుర్తును జనసేన పార్టీకి తప్ప వేరే ఏ ఇతర పార్టీలకు గానీ, స్వతంత్ర అభ్యర్థులకు గానీ కేటాయించవద్దని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ) ముకేష్ కుమార్ మీనాను కలిసి టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న, టీడీపీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఈ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కూటమిగా పోటీ చేస్తున్నాయన్నారు. పొత్తులో భాగంగా 21 అసెంబ్లీ స్థానాలు, 2 ఎంపీ స్థానాల్లో జనసేన అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఈ నియోజకవర్గాల్లో జనసేన అభ్యర్థులకు గ్లాసు గుర్తును కేటాయిస్తారు. మిగిలిన 154 అసెంబ్లీ స్థానాలు, 23 ఎంపీ స్థానాల్లో గ్లాసు గుర్తును ఏ ఇతర రాజకీయ పార్టీలకు గానీ, స్వతంత్ర అభ్యర్థులకు గానీ కేటాయించవద్దు. 2019 ఎన్నికల్లో జనసేనకు రాష్ట్ర ఎన్నికల సంఘం గ్లాసు గుర్తును కేటాయించింది. ఆ ఎన్నికల్లో జనసేన 1 అసెంబ్లీ స్థానాన్ని గెల్చుకుంది. 6.75 శాతం ఓట్లు వచ్చాయి. కాబట్టి ఈ ఎన్నికల్లో కూడా గ్లాసు గుర్తును జనసేనకే కేటాయించాలి. 2008 సుబ్రమణ్యస్వామి / కేంద్ర ఎన్నికల సంఘం కేసులో ఇలాంటి పరిస్థితులు వచ్చినపుడు ఒకరికి కేటాయించిన గుర్తును మరొకరికి కేటాయించవద్దని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలిచ్చింది. 2013 పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీ / కేంద్ర ప్రభుత్వం కేసులో సైతం సుప్రీంకోర్టు ఇదే రకమైన ఆదేశాలిచ్చింది. కాబట్టి గ్లాసు గుర్తును జనసేన అభ్యర్థులకు మాత్రమే కేటాయించాలని ఈసీకి టీడీపీ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘాన్ని సైతం ఆశ్రయించినట్లు వారు తెలిపారు.

## ఇంటెలిజెన్స్ చీఫ్‌గా విశ్వజిత్ విజయవాడ సీపీగా రామకృష్ణ

అమరావతి: ఏపీ ఇంటెలిజెన్స్ డీజీగా కుమార్ విశ్వజిత్, విజయవాడ పోలీస్ కమిషనర్‌గా పీహెచ్‌డీ రామకృష్ణను నియమిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఈ స్థానాల్లో ఉన్న ఇద్దరు సీనియర్ ఐపీఎస్ అధికారులపై ఎన్నికల సంఘం మంగళవారం బదిలీ వేటు వేసిన విషయం తెలిసిందే. వీరి స్థానాల్లో వేరే అధికారులను నియమించేందుకు వీలుగా... ఒక్కో పోస్టుకు ముగ్గురేసి ఐపీఎస్ అధికారుల పేర్లతో బుధవారం మధ్యాహ్నం 8 గంటల్లోగా ప్యానల్ సమర్పించాలని సీఎస్ జవహర్‌రెడ్డికి ఆదేశాలు జారీచేసింది. నిఘా విభాగాధిపతి పోస్టు కోసం అదనపు డీజీ, అంతకంటే ఎక్కువ హోదా కలిగిన అధికారుల వివరాల్నే పంపాలని పేర్కొంది. రాష్ట్రప్రభుత్వం పంపిన ప్యానెల్‌ను పరిశీలించిన అనంతరం ఈసీ తుది నిర్ణయం తీసుకుంది. కొత్తగా నియమితులైన అధికారులు గురువారం ఉదయంలోగా బాధ్యతలు చేపట్టాలని ఈసీ ఆదేశించింది.అధికార వైకాపాతో అంటకాగుతూ... గత ఐదేళ్లుగా ఆ పార్టీ అరాచకాలకు అడుగడుగునా కొమ్ముకాస్తూ వచ్చిన ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు, విజయవాడ నగర పోలీసు కమిషనర్ కాంతిరాణా... ఎన్నికల షెడ్యూలు వచ్చాక కూడా వైకాపాకు అనుకూలంగా ఏకపక్షంగా పనిచేస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీలు ఇచ్చిన ఫిర్యాదులపై సమగ్ర విచారణజరిపిన ఎన్నికల సంఘం చివరికి వారిద్దరిపై చర్యలు తీసుకుంది.

## మంత్రి పెద్దిరెడ్డికి అమర్నాథ్‌రెడ్డి కౌంటర్

అమరావతి: కుప్పం గురించి చేసిన వ్యాఖ్యలపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీమంత్రి అమర్నాథరెడ్డి అదిరిపోయే కౌంటర్ ఇచ్చారు. కుప్పం సంగతి తరువాత చూద్దువు... ముందు చీకట్లో కాళ్ళు పట్టుకున్న సంగతి తేల్చు పాపాల పెద్దిరెడ్డి.. అంటూ ఎక్స్‌లో అమర్నాథ్ పోస్ట్ చేశారు.

చైతన్యరథం

# సేవా కార్యక్రమాల్లో ముందుండే ఎన్నారైలపై అనుచిత దూషణలా

- వైసీపీ నేతల తీరు, వాడిన భాష సరికాదు
- వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలి
- టీడీపీ ఎన్నారై నేతల డిమాండ్







అమరావతి(చైతన్యరథం): వివిధ సేవా కార్యక్రమాల్లో రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లుగా ఉన్న ఎన్నారైలను వైసీపీ నేతలు తీవ్రంగా అవమానిస్తున్నారని టీడీపీ ఎన్ఆర్ఐ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ఆర్ఐల పట్ల వైసీపీ నేతలు అనుచిత విమర్శలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఎన్ఆర్ఐ నేతలు మీడియాతో మాట్లాడుతూ ఎన్ఆర్ఐ లను వేధిస్తూ, అవమానిస్తున్న వైసీపీ నేతల తీరుపై నిరసన వ్యక్తం చేశారు. అనుచిత విమర్శలను వెనక్కి తీసుకుని, వైసీపీ నేతలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

### సేవ చేసేవారిని కించపరుస్తారా: సాయి

ఎన్నారై నాయకుడు సాయి మాట్లాడుతూ గతరెండు రోజులుగా వైసీపీ నాయకులు ఎన్నారైలపై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించారు. దేశ ప్రగతికి, అభ్యున్నతికి, ఆర్థిక ప్రగతికి ఎన్నారైలు ఎంతో దోహదపడుతున్నారు. వారు సేవా కార్యక్రమాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నారు. గత రెండు రోజులు గా వైసీపీ నేతలు ఎన్నారైలను అవమానాలకు గురి చేస్తున్నారు. గుంట నక్కల్లా గ్రామాల్లోకి వచ్చారంటూ ఎన్నారైలను అవమానించడం వైసీపీనేతల దిగజారుడు తనానికి నిదర్శనం. సామాజిక మాధ్యమాల ద్వారా ఎన్నారైల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారు.ఇటువంటి దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నాం.

సామాజిక మాధ్యమాల్లో వైసీపీ నాయకులు చాలా అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారు.అబద్ధం ఫ్లస్ బురద ఈక్వెల్ టు వైసీపీ అని రుజువు చేసుకు న్నారు. ఎన్నారైల ఆత్మ గౌరవాన్ని కించపరుస్తున్నారు. సాధారణంగా ఎన్నారైలు అనేక సేవా కార్యక్రమాలు చేస్తుంటారు. వైసీపీ ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా చేసిన సేవ కంటే.. ఎన్నారైలు చేసిన సేవా కార్యక్రమాలు 5రెట్లు ఎక్కువ. కోవిడ్ సమయంలో ఆక్సిజన్ సిలెండర్లు సరఫరా చేశాం. కుల, మతాలు చూడలేదు. మేం ఎప్పుడైనా సహాయం చేయడానికి సిద్ధం. మాతృ భూమికి సేవ చేయాలని ప్రతి ఎన్నారైకి ఉంటుంది. రోడ్ యాక్సిడెంట్లు, జరగరాని విపత్తులు జరిగినప్పుడు ఎన్నారైలు స్పందించి సహాయం చేస్తుంటారు. అటువంటి ఎన్నారైలను వైసీపీ నేతలు కించపరచడం భావ్యమా? ఇటువంటి భాష మాట్లాడొద్దని వైసీపీ నాయకులకు మనవి చేస్తున్నాం. ఆస్ట్రేలియా, యూరప్‌లలోని తెలుగు ప్రజలకు ఎటువంటి కష్టమొచ్చినా సరే ఈ ఐదేళ్లలో చాలా సహాయం చేశాము. ఇలాంటి విమర్శలు ఆపేయాలి, వైసీపీ నాయకులు చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని వెంటనే ఎన్నారై కమిటీకి క్షమాపణ చెప్పాలి. టీడీపీ అధికారంలోకి వచ్చాక అనేక దేశాల నుంచి ఏపీలో పెట్టుబడులు తీసుకురావ డానికి కృషిచేస్తాం. ఎన్నారైల ఆత్మగౌరవాన్ని వైసీపీ నేతలు దెబ్బతీయొద్దు. ఇప్పటిదాక ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన విధానాన్ని ప్రజలకు వివరిస్తాం. వారికి ఎటువంటి ప్రభుత్వం వస్తే బాగుంటుందో వివరిస్తాం. ప్రజలకు సహాయం చేస్తాం. ఎన్నారైలను రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టకుండా వైసీపీ అడ్డుపడుతోంది. వైసీపీ చేసే ఇలాంటి వ్యాఖ్యలతో ఎన్నారైలు వెనక్కి తగ్గే ప్రమాదం ఉంది. దయచేసి వైసీపీ వారు ఈ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని సాయి కోరారు.

### ఎన్నారైలు దేశ సేవకులు: సతీష్

ఎన్నారై నాయకుడు సతీష్ మాట్లాడుతూ ఎన్నారైలను వైసీపీ నాయకులు గుంటనక్కలని వ్యాఖ్యానించటంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్నారైలు గుంటనక్కలు కాదు.. దేశ సేవకులు. దేశం, రాష్ట్రం బాగుండాలి, ప్రజలందరూ బాగుండాలని కాంక్షిస్తుంటాం. మేమంతా రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలనుకుంటాం, చేస్తున్నాం. ఎన్నారైలు ఒక కులానికి, మతానికి సంబంధించినవారు కాదు. అన్ని కులాలవారు, అన్ని మతాలవారు ఉంటారు. అన్ని వర్గాల ఎన్నారైలున్నారు.

ఎన్నారైలు వివిధ పార్టీల్లో సానుభూతి పరులుగా ఉంటారు. అన్ని పార్టీల సానుభూతిపరులు ఉన్నట్లే వైసీపీలో, టీడీపీలో కూడా సానుభూతిపరులుంటారు. మా మనోభావాలు దెబ్బతిన్నందున మేం మీడియా ముందుకు వచ్చి మాట్లాడాల్సి వచ్చింది. వైసీపీ నాయకులు కనీసం వైసీపీ ఎన్నారైలకన్నా గౌరవమివ్వండి.

టీడీపీ ఎన్నారైలను కించపరచి మాట్లాడటాన్ని వైసీపీ ఎన్నారైలు ఖండించాలి. ఇటువంటి భాష ఎన్నారైలపై వాడొద్దు. రాజకీయాలలో వారి వారి అభిప్రాయాలు వ్యక్తం చేసుకునే హక్కు ఉంటుంది. మాకున్న అభిప్రాయం, మాకున్న అభిమానం వేరు. ప్రతి పార్టీకి ఎన్నారైల మద్దతు ఉంది. దేశానికి, రాష్ట్రానికి సేవ చేస్తుంటారు. ఇప్పటికైనా వైసీపీ నేతల వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని సతీష్ డిమాండ్ చేశారు.

### వైసీపీ నాయకులు క్షమాపణ చెప్పాలి: నాగమల్లేశ్వరరావు

ఎన్నారై నాయకుడు నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ సాక్షి పత్రికలో ఎన్నారైలను గుంటనక్కలనడం భావ్యం కాదన్నారు. వైసీపీ నాయకులు వారి భాషని మార్చుకోవాలి. గత 5 సంవత్సరాలుగా వైసీపీ నాయకుల నోటి నుంచి వచ్చే మాటలు సామాజిక మాధ్యమాల్లో మాత్రమే చూశాం. మీడియాలో విన్నాం. ఇప్పుడు రాష్ట్రానికి వచ్చి ప్రత్యక్షంగా చూస్తున్నాం. ఎన్నారైలను 'గుంటనక్కల మంద' అనడం బాగోలేదు. కోవిడ్ సమయంలో టీచర్లకు, గుడి పూజారులకు అవసరమైన సరుకులు అందించాం. ప్రజలందరూ బాగుండాలని యజ్ఞ యాగాదులు చేశాం. రాష్ట్ర ప్రజలు బాగుండాలని తపన పడ్డాం. వైసీపీ నాయకులకు ధైర్యముంటే గ్రామాలకు రండి.. ఎవరు గుంట నక్కలో తేల్చుకుందాం. అనేక బస్ షెల్టర్‌లు, దేవాలయాలు, వృద్ధాశ్రమాలను ఎన్నారైలు కట్టించారు. వీటన్నింటికీ ఎన్నారై దాతలు విరాళాలిచ్చారు. ఇంతటి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న ఎన్నారైలకు వైసీపీ నేతలు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని నాగమల్లేశ్వరరావు డిమాండ్ చేశారు.

## దెందులూరు, తంబళ్లపల్లె అసెంబ్లీ స్థానాలపై వీడిన ఉత్కంఠ

అమరావతి: తెలుగుదేశం పార్టీలో దెందులూరు, తంబళ్లపల్లె అసెంబ్లీ స్థానాలపై ఉత్కంఠ వీడింది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని అనపర్తితో ఈ రెండు స్థానాల్లో అభ్యర్థుల ఎంపిక ముడిపడింది. దీంతో అనపర్తి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బీజేపీ అభ్యర్థిగా అక్కడనుంచి పోటీ చేస్తుండటంతో దెందులూరులో చింతమనేని ప్రభాకర్‌కి, తంబళ్లపల్లెలో జయచంద్రారెడ్డికి లైన్ క్లియర్ అయింది. వారిద్దరినీ బీఫాంలు తీసుకోవాల్సిందిగా టీడీపీ అధిష్టానం ఆదేశించింది.

## శ్రీకాకుళం, అనంతపురం పార్లమెంటు టీడీపీ అధ్యక్షులుగా కలమట, గొంది

అమరావతి(చైతన్యరథం): శ్రీకాకుళం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడిగా కలమట వెంకట రమణను, అనంతపురం పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడిగా గొంది వెంకటశివుడు యాదవ్‌ను నియమించినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడి ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

## కైకలూరు నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ నియామకం

కైకలూరు నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీని నియమించారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.

| క్రసం | మండలం | పేరు | హోదా |
|---|---|---|---|
| 1 | ముదినేపల్లి | వీరమల్లు నరసింహారావు | కన్వీనర్ |
| 2 | కైకలూరు | బొమ్మనబోయిన విజయలక్ష్మి | కో-కన్వీనర్ |
| 3 | కైకలూరు | కమ్మిలి విఠల్‌రావు | కో-కన్వీనర్ |
| 4 | కైకలూరు | బలే ఏసురాజు | కో-కన్వీనర్ |
| 5 | మండవల్లి | తేర రమేష్ | కో-కన్వీనర్ |
| 6 | ముదినేపల్లి | కొడాలి వినోద్ | కో-కన్వీనర్ |

## టీడీపీ ఎన్నికల సమన్వయకర్తల నియామకం

పలు జిల్లాలకు, లోక్‌సభ స్థానాలకు టీడీపీ ఎన్నికల సమన్వయ కర్తలను నియమించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.

| క్రసం | పేరు | హోదా |
|---|---|---|
| 1. | సానా సతీష్ | ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎలక్షన్ కోఆర్డినేటర్ |
| 2. | డాక్టర్ దోనేపూడి పవన్ | ఉమ్మడి కృష్ణా జిల్లా ఎలక్షన్ కోఆర్డినేటర్ |
| 3. | బాచిన చెంచు గరటయ్య | బాపట్ల పార్లమెంట్ ఎలక్షన్ కోఆర్డినేటర్ |
| 4. | కొండపల్లి అప్పల నాయుడు | విజయనగరం పార్లమెంట్ ఎలక్షన్ కోఆర్డినేటర్ |
| 5. | జంగా కృష్ణమూర్తి | నరసరావుపేట పార్లమెంట్ ఎలక్షన్ కోఆర్డినేటర్ |
| 6. | తోట నవీన్ | కాకినాడ పార్లమెంట్ ఎలక్షన్ కోఆర్డినేటర్ |
| 7. | తమ్మిశెట్టి జానకీదేవి | గుంటూరు పార్లమెంట్ ఎలక్షన్ కోఆర్డినేటర్ |
| 8. | ఎస్.వి.ఎస్ అప్పలరాజు | జగ్గంపేట నియోజకవర్గ ఎలక్షన్ కోఆర్డినేటర్ |
| 9. | వి.ఎస్.ఎన్ రాజు (సూరిబాబు రాజు) | పెద్దాపురం నియోజకవర్గ ఎలక్షన్ కోఆర్డినేటర్ |
| 10. | వి సూర్య నారాయణరాజు | ప్రత్తిపాడు నియోజకవర్గ ఎలక్షన్ కోఆర్డినేటర్ |
| 11. | నులుకుర్తి వెంకటేశ్వరరావు | కాకినాడ రూరల్ నియోజకవర్గ ఎలక్షన్ కోఆర్డినేటర్ |
| 12. | వనమాడి ఉమాశంకర్ | కాకినాడ అర్బన్ నియోజకవర్గ ఎలక్షన్ కోఆర్డినేటర్ |
| 13. | సుర్ల లోవరాజు | తుని నియోజకవర్గ ఎలక్షన్ కోఆర్డినేటర్ |
| 14. | కె.వి.వి. సత్యనారాయణ (విజయబాబు) | జగ్గయ్యపేట నియోజకవర్గ ఎలక్షన్ కోఆర్డినేటర్ |
| 15. | జంపాల సీతారామయ్య | నందిగామ నియోజకవర్గ ఎలక్షన్ కోఆర్డినేటర్ |
| 16. | గన్నే వెంకట నారాయణ ప్రసాద్ (అన్న) | పెనమలూరు నియోజకవర్గ ఎలక్షన్ కోఆర్డినేటర్ |
| 17. | గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ | పామర్రు నియోజకవర్గ ఎలక్షన్ కోఆర్డినేటర్ |
| 18. | మహమ్మద్ నజీర్ | విశాఖ నార్త్ నియోజకవర్గ ఎలక్షన్ కోఆర్డినేటర్ |
| 19. | బొప్పన భవ కుమార్ | విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎలక్షన్ కోఆర్డినేటర్ |
| 20. | చెన్నుపాటి శ్రీనివాస్ | విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎలక్షన్ కోఆర్డినేటర్ |
| 21. | కోనేరు శ్రీధర్ | విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎలక్షన్ కోఆర్డినేటర్ |

# జగన్ అసమర్థతతోనే అప్రకటిత విద్యుత్ కోతలు

- ఉక్కపోతతో జనం ఉక్కిరి,బిక్కిరి
- పదిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి జగన్‌రెడ్డి దోపిడీ
- జగన్‌రెడ్డి ఫ్యాన్ రెక్కలు ఊడగొట్టడానికి జనం సిద్ధం
- ధ్వజమెత్తిన టీడీపీ నాయకురాలు ఆచంట సునీత



అమరావతి(చైతన్యరథం): వైసీపీ ఫ్యాన్ రెక్కలు విరిచేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, జనం ఈ రోజు స్విచ్ వేస్తే... జగన్‌రెడ్డి ఫ్యాన్ రెక్కలు ఊడి రోడ్డు మీద పడటం ఖాయమని తెలుగునాడు అంగన్వాడీ, డ్వాక్రా సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత అన్నారు. జనాలను మోసం చేసి వేల కోట్ల రూపాయలు దోచుకున్న జగన్‌రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ విద్యుత్ వ్యవస్థ నిర్వహణలో జగన్ అసమర్థత, మితిమీరిన దోపిడీ కారణంగానే కరెంటు సరఫరాలో కోతలు విధిస్తున్నారన్నారు. అప్రకటిత విద్యుత్ కోతలతో జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని అంధకార ఆంధ్రప్రదేశ్‌గా మార్చాడని ధ్వజమెత్తారు. అధికారంలోకివచ్చే ముందు కరెంట్‌బిల్లులు పెంచబోనని, మాయమాటలు చెప్పిన జగన్.. ఐదేళ్లలో పది సార్లు కరెంటు బిల్లులు పెంచి ప్రజలపై 75 వేల కోట్ల రూపాయల పెనుభారం మోపి ప్రజలను వంచించాడని విమర్శించారు. వర్షాకాలంలో కూడా కరెంట్ కోతలు విధించి ప్రజలను ఇబ్బంది పెట్టాడు. ఎన్నో హామీలు ఇచ్చి మాటతప్పిన వ్యక్తి జగన్.ఆయన, ఆయన మంత్రి వర్గం కోట్ల రూపాయలు దండుకుని తాడేపల్లి ప్యాలెస్‌లో కుమ్మరించుకున్నారు.నేడు కరెంట్ బిల్లులు చూసి ఇంత ఎండల్లో కూడా జనం వణుకుతున్నారు. జగన్‌రెడ్డి అప్రకటిత కోతలతో వృద్ధులు, చిన్నపిల్లలు, మహిళలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని సునీత విమర్శించారు.

### కరెంటు బిల్లు ముట్టుకుంటేనే షాక్

జగన్‌రెడ్డికి దాచుకోవడం, దోచుకోవడంపై ఉన్న శ్రద్ధ.. పేదలను ఆదుకోవడంపై లేదు. రకరకాల పేర్లతో పెంచిన కరెంటు ఛార్జీలతో వస్తున్న విద్యుత్ బిల్లు ముట్టుకోవాలంటేనే సామాన్య ప్రజలు భయపడే పరిస్థితి వచ్చింది. సర్‌ఛార్జీల పేరుతో కరెంట్ బిల్లులు పెంచి, కరెంటు బిల్లులు ఎక్కువస్తున్నాయనే నెపంతో సంక్షేమ పథకాల్లో కోతలు విధించిన మోసగాడు ఈ జగన్‌రెడ్డి. గత టీడీపీ ప్రభుత్వంలో 50 యూనిట్లు కరెంట్ వాడితే రూ.52బిల్లు వచ్చేది. అదే నేడు జగన్‌రెడ్డి జమానాలో రూ.150బిల్లు వస్తోంది.గత ప్రభుత్వంలో 150యూనిట్లు విద్యుత్ వాడితే రూ.400 బిల్లు వచ్చేది. ఇప్పుడు రూ.900 వస్తోంది. టీడీపీ ప్రభుత్వంలో 250యూనిట్లు వాడితే రూ.1,114 బిల్లు వచ్చేది. నేటి జగన్‌రెడ్డి పాలనలో రూ.2,187 బిల్లు వస్తోంది. 350 యూనిట్లు గత ప్రభుత్వంలో వాడితే రూ.1950 బిల్లు వస్తే.. నేడు రూ.3,600 బిల్లు వస్తోంది. ఈ బిల్లులనుచూసి ప్రజలు భయపడుతున్నారని సునీత విమర్శించారు.

టీడీపీ ప్రభుత్వంలో విద్యుత్ సరఫరాలో ఓల్టేజి సమస్య ప్రజలు ఎప్పుడూ చూడలేదు. అటువంటిది మళ్లీ లోఓల్టేజి సమస్యను జగన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు పరిచయం చేశాడు. జగన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాలు, విద్యుత్ సంస్కరణలతోలో ఓల్టేజి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. జగన్ మాట్లాడితే నేను బటన్ నొక్కాను.. బటన్ నొక్కాను అంటాడు. ఏంటి బటన్ నొక్కేది. పదిసార్లు కరెంటు ఛార్జీల పెంపు బటన్ నొక్కడమా.? పేద మధ్య తరగతి కుటుంబాలపై పెనుభారం మోపడమా బటన్ నొక్కడం అంటే అని సునీత మండిపడ్డారు.

### పేదలను పీడించిన మోసకారి

అప్రకటిత కోతలతో కరెంట్ ఎప్పుడు వచ్చేది తెలియక రాత్రిపూట పొలాల దగ్గర రైతులు పాము కాట్లకు గురై చనిపోతున్నారు. ఇన్ని రకాలుగా మోసగిస్తూ, ప్రజలను ఉద్ధరిస్తున్నామంటే ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరు. సర్‌ఛార్జీలో పేరుతో ప్రజలపై మూడింతలు భారం మోపి దోచుకుంటున్నారు. చంద్రబాబు హయాంలో నాణ్యమైన విద్యుత్ యూనిట్ రూ.2కే ఇస్తే దాన్ని మూడు రెట్లు పెంచి దోచుకున్నారు. గత ప్రభుత్వంలో సర్‌ఛార్జీల బిల్లులు రూ. 560 కోట్లు ఉంటే దానికి అదనంగా రూ. 1500 కోట్లు ప్రజలను పీడించి వసూలు చేశారు. దానితోపాటు స్మార్ట్ మీటర్లు అని చెప్పి వాయిదాల పద్ధతిలో చెల్లించాలంటూ వినియోగదారులను తీవ్ర ఇబ్బంది పెట్టారు. స్మార్ట్ మీటర్ల కాంట్రాక్ట్ ను జగన్ బినామీ కంపెనీ షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్‌కు అప్పగించి కోట్లాది రూపాయలు దండుకున్నారు. సంక్షేమం పేరుతో పేదల రక్తాని పీల్చుకుని, రకరకాల పన్నుల పేరుతో పేదలను పీడించిన వ్యక్తి జగన్ రెడ్డి. ఈ రోజు ఏ ముఖం పెట్టుకు 90 శాతం హామీలు అమలు చేశానని జనంలోకి వస్తున్నాడని సునీత ప్రశ్నించారు.

### 130 సంక్షేమ పథకాలు రద్దు చేశాడు

జగన్‌రెడ్డి మోసపు మాటలను ప్రజలెవరూ నమ్మే పరిస్థితిలో లేరు. వైసీపీ మేనిఫెస్టో బైబిల్, ఖురాన్, భగవద్గీత అని చెప్పి మాటతప్పిన జగన్ ఇస్తున్న బూటకపు హామీలను జనం నమ్మడంలేదు. ఆంధ్రప్రదేశ్‌ను అంధకార ఆంధ్రప్రదేశ్‌గా మార్చి అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలను తీవ్ర ఇబ్బందిపెట్టి.. బటన్ నొక్కుతున్నానంటూ జగన్ కల్లబొల్లి కబుర్లు చెబుతున్నాడు. 130సార్లు బటన్ నొక్కి.130సంక్షేమ పథకాలను రద్దు చేశాడు తప్పించి, పేద, మధ్య తరగతి ప్రజలకు జగన్ చేసిన మేలు ఏమీ లేదు. జగన్ ఫ్యాన్ రెక్కలు విరచడానికి ప్రజలుసిద్ధంగా ఉన్నారు.ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని సునీత స్పష్టం చేశారు.

# గ్రామ బహిష్కరణకు గురైన కుటుంబాలకు రక్షణ కల్పించండి

## - పోలీసులకు హైకోర్టు ఆదేశం

అమరావతి: అధికార వైసీపీ నేతల వల్ల గ్రామ బహిష్కరణకు గురై బాధితులుగా మారిన టీడీపీ సానుభూతిపరుల కుటుంబాలకు రక్షణ కల్పించాలని కేంద్ర ఎన్నికల ఎన్నికల సంఘం, డీజీపీ, పల్నాడు ఎస్పీలను ఏపీ హైకోర్ట్ ఆదేశించింది. పల్నాడు జిల్లా ఆత్మకూరు గ్రామంలో 50టీడీపీ సానుభూతి కుటుంబాలతోపాటు జంగామేశ్వరపాడు గ్రామంలోని 30టీడీపీ కుటుంబాల గ్రామ బహిష్కరణపై బుధవారం ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. ఆక్రమంలో వాదోపవాదనలు విన్న న్యాయస్థానం టీడీపీ సానుభూతిపరులకు అనుకూలంగా తీర్పు వెలువరించింది. 2019లో వైసీపీ అధికారం చేపట్టిన అనంతరం టీడీపీ సానుభూతిపరుల కుటుంబాలపై వైసీపీ నేతలు దాడి చేసి.. గ్రామ బహిష్కరణ చేశారు. మళ్లీ ఈ గ్రామాల్లో అడుగు పెడితే చంపేస్తామంటూ హెచ్చరించారు. దీంతో అధికారపార్టీ నేతల బెదిరింపులు తాళలేక వారంతా వేర్వేరు గ్రామాల్లో తలదాచుకుంటున్నారు. అటువంటి పరిస్థితుల్లో తమకు ప్రాణ రక్షణ కల్పించాలంటూ.. బాధిత కుటుంబాలు హైకోర్టును ఆశ్రయించాయి ఆ క్రమంలో న్యాయస్థానంలో పలుమార్లు వాదోపవాదాలు జరిగాయి. అందులోభాగంగా బాధిత కుటుంబాలకు రక్షణ కల్పించాలంటూ న్యాయస్థానాన్ని పిటీషనర్ తరపు న్యాయ వాదులు కోరారు. పిటీషనర్ల తరపు న్యాయవాదుల వాదనలతో న్యాయస్థానం ఏకీభవించింది. బాధిత కుటుంబాలకు రక్షణ కల్పించాలని,




గ్రామంలో ప్రశాంత జీవనానికి అనుకూలమైన వాతావరణం కల్పించాలని ఈ సందర్భంగా పోలీసులను హైకోర్టు ఆదేశించింది.

# వైసీపీ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది

## - కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర వ్యాఖ్యలు

విశాఖ: రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. విశాఖపట్నంలో బుధవారం జరిగిన మేధావుల సదస్సుకు హాజరైన ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. వైసీపీ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించారు.అధికార వైసీపీ భూకబ్జాలకు పాల్పడుతోందని, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తేనే ఈ భూదందాలకు అడ్డుకట్ట పడుతుందని పేర్కొన్నారు. బీజేపీ ఒక జాతీయ పార్టీ అయినప్పటికీ, ఏపీలో పరిస్థితుల దృష్ట్యా ఒక జూనియర్ పార్టీగా పొత్తులో ఉండేందుకు అంగీకరించామని రాజ్‌నాథ్ సింగ్ వివరించారు. వైసీపీ అవినీతిపూరిత, తప్పుడు



పాలన నుంచి ఆంధ్రప్రదేశ్ కు విముక్తి కలిగించేందుకే తాము పొత్తు పెట్టుకున్నామని స్పష్టం చేశారు. ఏపీలో లాండ్ మాఫియా, ఇసుక మాఫియా, మైనింగ్ మాఫియా, మిల్లర్ మాఫియా రాజ్యమేలుతున్నాయని వెల్లడించారు. దోచుకున్న డబ్బంతా ఎవరి జేబులోకి పోతోందని ప్రశ్నించారు. త్వరలోనే ఈ దందాలన్నీ బట్టబయలవుతాయన్నారు. వైసీపీ ప్రభుత్వ ఖజానా ఎప్పుడూ ఖాళీగానే ఉంటోంది. ప్రస్తుతం ఏపీ ప్రభుత్వ అప్పు ఎంతో తెలుసా...రూ.13.5లక్షల కోట్లు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పన్ను పెంచేసింది. నేడు ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఒక్కరి తలపై రూ.2లక్షల అప్పు ఉంది. సాంస్కృతిక, పారిశ్రామిక, వాణిజ్య రాజధానిగా వెలుగొందుతున్న విశాఖ నగరం ఇవాళ అంతర్జాతీయ డ్రగ్స్ పంపిణీకి గమ్యస్థానంగా మారింది... ఇది చాలా దురదృష్టకరం. ఇక, పోలవరం ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వం రూ.15వేల కోట్లు ఇచ్చింది. ఈ ప్రాజెక్టు ఎప్పుడో పూర్తికావాల్సి ఉంది. కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును నిర్లక్ష్యంచేసింది. ఏపీలో రూపు దిద్దుకునే విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ (వీసీఐసీ) రాష్ట్రానికి ఆర్థిక వెన్నుదన్నుగా నిలుస్తుంది. 465 కిలోమీటర్ల మేర నిర్మాణం జరుపుకునే ఈ వీసీఐసీ తూర్పు పశ్చిమ ఆర్థిక కారిడార్‌లో ఓ ముఖ్య భాగంగా విలసిల్లుతుందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు.

## టూకీగా..

### మేకపాటి కుటుంబీకులకు అవమానాలు

నెల్లూరు: నెల్లూరు జిల్లాలో మేకపాటి కుటుంబీకులకు ఘోర అవమానాలు ఎదురవుతున్నాయి. ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పుడు ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో స్థానికులు నిరసనలు తెలుపుతున్నారు. సమస్యలు తీర్చకుండా మళ్లీ ఏం ముఖం పెట్టుకుని ఓట్ల కోసం వచ్చారంటూ మర్రిపాడు మండలం కదిరినేనిపల్లి, పోలిరెడ్డిపల్లిలో మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డిని బుధవారం ప్రజలు నిలదీశారు. స్థానికుల నిలదీతతో రాజమోహన్ రెడ్డి మెల్లగా జారుకున్నారు. వింజమూరు మండలం గుండెమడుగులో మేకపాటి రాజగోపాల్ రెడ్డిని ఉపసర్పంచ్ విజయభాస్కర్ రెడ్డి నిలదీశారు. గతంలో చేసిన కాంట్రాక్ట్ పనులకు సంబంధించిన రూ.8 లక్షలు ఎప్పుడు చెల్లిస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు జోక్యం చేసుకుని ఉపసర్పంచ్ సహా అతని అనుచరులను అడ్డుకున్నారు.

### డిప్యూటీ సీఎం బూడి ఇంట్లోనే రెబల్

మాడుగుల: ఏపీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ఇంట్లోనే తిరుగుబాటు వచ్చింది. డిప్యూటీ సీఎం కుమార్తె అనురాధకు మాడుగుల అసెంబ్లీ స్థానానికి వైసీపీ టిక్కెట్ ఇవ్వటంతో ఆమె నామినేషన్ వేశారు. అయితే తాను కూడా పోటీలో ఉంటానని ముత్యాల నాయుడు కుమారుడు రవి తిరుగుబాటు చేశారు. ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేస్తున్నట్లు ప్రకటించారు.

### మంత్రి కాకాణి అనుచరుడి మిల్లులో 2,592 మద్యం సీసాలు స్వాధీనం

నెల్లూరు: సర్వేపల్లి నియోజకవర్గంలో మంత్రి కాకాణి అనుచరుల వద్ద అధికారులు భారీగా మద్యం స్వాధీనం చేసుకున్నారు. మంత్రి కాకాణి అనుచరులు నిల్వ చేసిన మద్యం మద్యం డంప్ లు ఒక్కొక్కటీ బయటపడుతున్నాయి. రెండురోజు కిందట కాకాణి అనుచరుల వద్ద నాలుగు బస్తాల మద్యం సీసాలు స్వాధీనం చేసుకోగా, తాజాగా బుధవారం పొదలకూరు మండలం విరువూరులో కాకాణి ముఖ్య అనుచరుడు రాజారెడ్డి రైస్ మిల్లులో మద్యం డంప్ బయటపడింది. ఫ్లయింగ్ స్క్వాడ్, సెబ్ అధికారుల ఆకస్మిక దాడి చేసి 54 కేసుల్లోని 2,592 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు పరారయ్యారు.

### పోలీసు కస్టడీకి గులకరాయి కేసు నిందితుడు

విజయవాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై రాయి విసిరినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సతీష్‌ను పోలీసు కస్టడీకి అప్పగిస్తూ విజయవాడ కోర్టు ఉత్తర్వులు జారీచేసింది. మూడు రోజులపాటు కస్టడీకి అనుమతించిన కోర్టు.. లాయర్, తల్లిదండ్రుల సమక్షంలోనే విచారించాలని ఆదేశించింది. నిందితుడు సతీష్‌ను ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే విచారించాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. సతీష్ ప్రస్తుతం విజయవాడ జైలులో ఉన్నాడు. కోర్టు ఆదేశాల నేపథ్యంలో పోలీసులు గురువారం నుంచి సతీష్‌ను విచారించనున్నారు.

## వైసీపీ కార్యకర్తల ఆకలి తీర్చిన కుప్పం అన్న క్యాంటీన్

కుప్పం: చిత్తూరు జిల్లా కుప్పంలో వైసీపీ అభ్యర్థి నామినేషన్‌కు వచ్చిన వైసీపీ కార్యకర్తలకు అక్కడి అన్న క్యాంటీన్ అన్నం పెట్టి కడుపు నింపిన వైనమిది. వైసీపీ అభ్యర్థి నామినేషన్‌కు వచ్చిన కార్యకర్తలు కొందరు ఆకలికి తాళలేక అన్న క్యాంటీన్‌లో భోజనం చేసేందుకు వచ్చారు. వచ్చినవారు వైసీపీ కార్యకర్తలని తెలిసినప్పటికీ క్యాంటీన్ నిర్వాహకులు వారికి భోజనం పెట్టారు. అయితే కొందరు వైసీపీ మూకలు వచ్చి మా వాళ్లకు మీరు భోజనం పెట్టడ మేమిటని నిర్వాహకులతో వాగ్వాదానికి దిగారు. వైసీపీ కార్యకర్తలకు అన్నం పెట్టకూడదని బెదిరించారు. అయితే ఆకలితో వచ్చేవారికి అన్నం పెడతామన్న నిర్వాహకుడు రవికుమార్ స్పష్టం చేయటంతో వెనుదిరిగారు.

## వైసీపీ అభ్యర్థి నామినేషన్‌లో అపశృతి

***బాణసంచా రవ్వలు పడి టీడీపీ కార్యకర్త ఇల్లు దగ్ధం***

అవనిగడ్డ: కృష్ణా జిల్లా అవనిగడ్డలో వైసీపీ అభ్యర్థి సింహాద్రి రమేష్‌బాబు నామినేషన్ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో అపశ్రుతి చోటుచేసుకుంది. బాణసంచా నిప్పు రవ్వలు పడి టీడీపీ కార్యకర్త ఇల్లు దగ్ధమైంది. అయితే, ఈ ఘటన యాధృచ్ఛికంగా జరిగిందా? లేక కక్షపూరితంగా చేశారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే... అవనిగడ్డ ప్రధాన రహదారికి సమీపంలో టీడీపీ కార్యకర్త యాసం వెంకటేశ్వరరావు, అతని పెదనాన్న కుటుంబసభ్యులు కలిసి ఒకే ఇంట్లో నివాసముంటున్నారు. ఆ ఇల్లు ప్రభుత్వ స్థలంలో ఉందని, గత రెండేళ్లుగా స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు వైసీపీ నాయకుల ప్రోద్భలంతో గ్రామ పంచాయితీ, రెవెన్యూ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ఆ స్థలంలో ఉన్న మరుగుదొడ్డు తొలగించారు. దీంతో వెంకటేశ్వరరావు హైకోర్టు నుంచి స్టే తెచ్చుకున్నారు. కోర్టు స్టే ఇచ్చిన తర్వాత కూడా స్థలం స్వాధీనం చేసుకునేందుకు రెండుసార్లు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో బుధవారం వైసీపీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు నామినేషన్ ర్యాలీ సందర్భంగా వైసీపీ శ్రేణులు కాల్చిన బాణసంచా ఆ ఇంటిపై పడి పూర్తిగా కాలిపోయింది.

## నామినేషన్ అడ్డుకునేందుకు వైసీపీ కుట్ర: దస్తగిరి

కడప: తన నామినేషన్‌ను అడ్డుకోవాలని వైసీపీ చూస్తోందని వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అప్రూవర్ గా మారిన దస్తగిరి ఆరోపించారు. పులివెందుల నుంచి జైభీమ్ భారత్ పార్టీ తరపున ఆయన బరిలోకి దిగుతున్నారు. దస్తగిరి విలేకరులతో మాట్లాడుతూ పులివెందులలో బుధవారం నామినేషన్ వేయాలనుకున్నప్పటికీ టీడీపీ అభ్యర్థి బీటెక్ రవి కూడా నామినేషన్ వేస్తున్నందున గురువారానికి వాయిదా వేసుకున్నానన్నారు. టీడీపీ ర్యాలీలోకి వైసీపీ కార్యకర్తలు ప్రవేశించి తనపై రాళ్ల దాడికి కుట్ర పన్నినట్లు సమాచారం అందటంతో నామినేషన్ కార్యక్రమం మార్చుకున్నానన్నారు. సీఎం జగన్ నామినేషన్ వేసినప్పుడే నేనూ వేయాలని నిర్ణయించుకున్నా. నన్ను పులివెందులలో అవినాష్, జగన్ ఇబ్బందులు పెడుతున్నారు. దేనికీ భయపడే ప్రసక్తే లేదు.. దీటుగా ఎదుర్కొంటానని దస్తగిరి స్పష్టం చేశారు. నామినేషన్ నేపథ్యంలో దస్తగిరికి భద్రత పెంచారు. రెండు రోజులపాటు ఆయనకు అధిక భద్రత కల్పించనున్నారు.

## బొత్స తండ్రి సమానులా.. జగన్‌పై షర్మిల ఫైర్!

రేపల్లె: మంత్రి బొత్స సత్యనారాయణ తనకు తండ్రి సమానులంటూ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బొత్స.. తండ్రి సమానులంటూ జగన్ చెప్పినట్లుగా ఈ రోజు పత్రికల్లో చూశానని.. ఇదే బొత్స సత్యనారాయణ గతంలో అసెంబ్లీలో వైఎస్సార్‌ను తిట్టిపోశారని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం రేపల్లె నియోజక వర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా షర్మిల మాట్లాడుతూ... ఇదే బొత్స వైఎస్సార్‌ను తాగుబోతు అని తిట్టాడు. జగన్‌కు ఉరి శిక్ష వేయాలని అన్నాడు. విజయమ్మను సైతం అవమాన పరిచాడు. ఇలాంటి బొత్స జగన్‌కు తండ్రి సమానులు అయ్యారని ఎద్దేవా చేశారు. జగన్ క్యాబినెట్‌లో ఉన్న వాళ్ళందరు వైఎస్సార్‌ను తిట్టిన వాళ్ళే అని విరుచుకుపడ్డారు. వైఎస్సార్‌ను తిట్టిన వాళ్ళకే జగన్ పెద్దపీట వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీళ్ళందరూ తండ్రులు, అక్కలు, చెల్లెల్లు అంటూ సెటైర్ విసిరారు. ఆయన కోసం పాదయాత్రలు చేసిన వాళ్ళు ఏమీకారని చెప్పుకొచ్చారు. వైఎస్సార్ కోసం పని చేసి గొడ్డలి పోటుకు గురైన వాళ్ళు ఏమీ కారని ఎత్తిపొడిచారు.

## జగన్‌రెడ్డి వ్యాపార దక్షతేంటో
# సీబీఐ గతంలోనే నిర్ధారించింది

***టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న ఎద్దేవా***

- వెర్రినవ్వులు, పిచ్చి చూపులతో వైసీపీ సోషల్ మీడియా సమావేశంలో పరువు పోగొట్టుకున్న జగన్‌రెడ్డి
- తెలుగులో అడిగినా సమాధానం చెప్పలేక తెల్లముఖం
- పరువు పోతుందని గూగుల్‌లో వెతుక్కోవాలంటూ కవర్ చేసిన సజ్జల భార్గవ్



అమరావతి(చైతన్యరథం): వైసీపీ సోషల్ మీడియా సమావేశంలో తెలుగులో అడిగిన ప్రశ్నకు కూడా జగన్‌రెడ్డి సమాధాన చెప్పలేక తెల్లముఖం వేసి.. వెర్రినవ్వులు, పిచ్చిచూపులు చూసి పరువు పోగొట్టుకున్నారని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న ఎద్దేవా చేశారు. ఎక్కడ పరువు పోతుందో అని వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ సజ్జల భార్గవ్‌రెడ్డి దాన్ని కవర్ చేయడం చూస్తే ఇటువంటి అసమర్థ ముఖ్యమంత్రి పాలనలో ఉన్నందుకు బాధాకరంగా ఉందన్నారు. జగన్‌రెడ్డి వ్యాపార దక్షతేంటో సీబీఐ గతంలోనే నిర్ధారించిందని వ్యంగ్యం ప్రదర్శించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ విశాఖలో వైసీపీ సోషల్ మీడియా సమావేశంలో ఒక అమ్మాయి అడిగిన ప్రశ్నకు జగన్ తెల్లముఖం వేశాడన్నారు. మీ వ్యాపార దక్షత గురించి వివరించాలంటూ ఆ అమ్మాయి అడిగిన ప్రశ్నకు జగన్‌రెడ్డి సమాధానం చెప్పలేకపోయాడు. పక్కన ఉన్న సజ్జల భార్గవ్‌రెడ్డి ఏదో చెప్పాలని ప్రయత్నించినా జగన్‌రెడ్డికి అర్థం కాక వెర్రి నవ్వులు, పిచ్చి చూపులతో కూర్చుకున్నాడు. సమాధానం చెప్పకుంటే పరువు పోతుందని భయపడిన భార్గవ్‌రెడ్డి సింపుల్‌గా జగన్‌రెడ్డి చరిత్రని గూగుల్‌లో వెతుక్కోమని చెప్పటం సిగ్గుచేటుగా ఉంది. ఆ అమ్మాయి అడిగినట్లు ఎంట్రప్రెన్యూర్ స్కిల్స్ అంటే దోచుకోవడంలో జగన్‌రెడ్డి పీహెచ్డీ చేసిన స్కిల్ అనుకోవాలేమో. ఇదే ప్రశ్న టీడీపీ యువనేత లోకేష్‌ని అడిగితే రేపు అధికారంలోకి వస్తే ఏం చేయబోతున్నామనేది చాలా స్పష్టంగా చెప్పగలిగేవారు. జగన్‌రెడ్డి గురించి అడిగిన ప్రశ్నకు ఆఅమ్మాయి గూగుల్‌లో వెతికిందో లేదో కాని.. జగన్‌రెడ్డి ఎంత పెద్ద పారిశ్రామిక వేత్తో, ఎంత పెద్ద ఆర్థిక సంస్కరణవాదో తెలుసుకునేందుకు గూగుల్లో వెతికితే... చాంతాడంత లిస్ట్ వచ్చింది. అందులో జగన్‌రెడ్డి పెట్టిన షెల్ కంపెనీల జాబితా, జగన్‌పై ఉన్న సీబీఐ, ఈడీ కేసుల ఛార్జ్‌షీట్‌ల లిస్ట్ వివరాలు వచ్చాయి. 2004 తరువాత జగన్‌రెడ్డి ఎన్ని వేలకోట్లు గడించారనే విషయం వచ్చింది. ఇటువంటి చరిత్ర మొత్తం వచ్చింది కానీ, ఏ రకమైన కంపెనీలు పెట్టాడు, ఎక్కడ పెట్టాడు, ఏం అభివృద్ధి చేశాడో గూగుల్‌కూడా సమాధానం చెప్పలేకపోయింది. జగన్‌రెడ్డి తన తండ్రి అధికారంలో ఉండగా 64 షెల్ కంపెనీలతో అవకతవకలు పాల్పడ్డారు. ఆ షెల్ కంపెనీలు ఏంటో సీబీఐ ఎప్పుడో బయట పెట్టింది. 2014 నుండి 2019 వరకు ఒక్క షెల్ కంపెనీ కూడా ఏర్పాటు చేయలేదు కానీ, అధికారంలోకి వచ్చాక 2019 - 2024 మధ్యలో మళ్లీ షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్, ఇండోసోల్ లాంటి షెల్ కంపెనీలో ఏర్పాటు చేశారని జ్యోత్స్న విమర్శించారు.

### పారిశ్రామికవేత్త కాదు, దోపిడీదారు

జగన్‌కు అసలు ఎంట్రప్రెన్యూర్ అంటే స్పెల్లింగ్ అయినా తెలుసా. 2004 ముందు ఉన్న ఇంటిని అమ్ముకునే పరిస్థితుల్లో జగన్ కుటుంబం ఉంది. 2004 తరువాత వేల కోట్ల రూపాయల ఆస్తులను ఎలా సంపాదించారు. అంత తక్కువ సమయంలో వేల కోట్లు ఆస్తులు ఎలాయి వచ్చాయని సాక్షాత్తూ సుప్రీంకోర్టే ప్రశ్నించింది. జగన్‌రెడ్డిపై సీబీఐ 12ఛార్జ్ షీట్లు దాఖలు చేసింది. ఈడీ మరో 2 ఛార్జి షీట్లను దాఖలు చేసింది. వీటన్నింటిలో జగన్‌రెడ్డి ఏ రకంగా దోచుకున్నారో కనిపిస్తుందని జ్యోత్స్న అన్నారు.

సజ్జల భార్గవ్‌రెడ్డి ఇచ్చిన స్క్రిప్ట్ ప్రకారం ఆ అమ్మాయి అడిగిందో... తెలియక అడిగిందో కానీ, దానికి కూడా సమాధానం చెప్పలేని దౌర్భాగ్య స్థితిలో జగన్‌రెడ్డి ఉన్నాడు.జగన్‌రెడ్డికి ప్రశ్న అర్థం కాక సమాధానం చెప్పలేదా. చేసినవన్నీ దొంగతనాలు, ఆర్థిక నేరాలే అయినప్పుడు తాను ఎంట్రప్రెన్యూర్ ఎలా అవుతానని భావించిన జగన్‌రెడ్డి తనలో తాను అలా పిచ్చిగా నవ్వుకున్నాడా అని జ్యోత్స్న సందేహం వ్యక్తం చేశారు.

జగన్‌రెడ్డి లాంటి ఆర్థిక నేరస్తుడు.. బెయిల్‌పై బయటకు వచ్చి యువతను ఉద్ధరిస్తానని,రాష్ట్రాన్ని బాగు చేస్తానంటూ చెప్పే కట్టు కథలు పిట్ట కథలు ఎవరు నమ్ముతారు. ఐదు సంవత్సరాల్లో స్కిల్ డెవలప్‌మెంట్‌ను అటకెక్కించారు. స్వయం ఉపాధి రుణాలను అటకెక్కించారు. ఎక్కడ కూడా యువతకు ప్రయోజనకరమైన ఆలోచనలు చేయలేదు. ఎల్లప్పుడూ కేవలం నాసిరకం మద్యం,గంజాయి ఎలా సరఫరా చేద్దాం, ప్రభుత్వ ఆస్తులను ఎలాతాకట్టు పెడదాం, జనాలను ఎలా దోచుకుందామా అనే ఆలోచనలే తప్ప మరో ఆలోచనలేని జగన్‌రెడ్డిని ఏ రకంగా చూసినా ఒక పారి శ్రామిక వేత్త అని చెప్పలేమని జ్యోత్స్న స్పష్టం చేశారు.

రాష్ట్ర సంపదను దోచుకుని దాచుకోవడం, ప్యాలెస్‌లు కట్టుకోవటం తప్పించి రాష్ట్రానికి సంపద సృష్టించడంలో జగన్‌రెడ్డికి ఘోరంగా విఫలమయ్యారు. వైసీపీ సోషల్ మీడియా సమావేశంలో అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని జగన్‌రెడ్డి బేలతనాన్ని యావత్ ఏపీ యువత గమనించింది. ఆ కార్యక్రమంలో జగన్ ఐకాన్ అని చెప్పడం హాస్యాస్పదం. జగన్ ఎందులో ఐకాన్. రాష్ట్ర ప్రజలను హింసించడంలోనా? వేలకోట్లుఆస్తులు దోచుకని,దాచుకోవడంలోనా? మోసం చేయడంలోనా? ప్రజలను దగా చేయడంలోనా? అనేక ప్యాలెస్‌లు కట్టుకుని ఆస్తులను కూడగట్టుకోవడం లోనా? జగన్‌రెడ్డి ఎవరికి ఐకాన్. ఇలాంటి వ్యక్తులను దోపిడీ దారులను ఆదర్శంగా తీసుకోమని ఏ తల్లి తండ్రులైనా పిల్లలకు చెబుతారా? ఇలాంటి వ్యక్తులు ఎలాఆదర్శం అవుతారని జ్యోత్స్న ప్రశ్నించారు.

## దళిత యువకుల మృతికి కారణమైన హెూంమంత్రిని ప్రజలు తిప్పికొట్టాలి: పురందేశ్వరి



గోపాలపురం: అధికార పార్టీ ప్రలోభాలకు ప్రజలు దూరంగాఉండాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. రాజమహేంద్రవరం బీజేపీ లోక్‌సభ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పురందేశ్వరికి బుధవారం తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలంలో విస్తృతస్థాయిలో ప్రచారం చేశారు. ఆమె వెంట గోపాలపురం అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు కూడా ఉన్నారు. వీరికి తెలుగు మహిళలు హారతులు పట్టారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాలుగా నియోజవర్గంలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు. దళిత యువకుల మృతికి కారణమైన హెూం మంత్రి వనితను ప్రజలు తిప్పికొట్టాలన్నారు. ఫ్లెక్సీల విషయంలో దళిత యువకుడు బలవన్మరణానికి హెూం మంత్రి కారణమయ్యారని మండిపడ్డారు. కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గోపాలపురం నియోజవర్గ పరిధిలో ఎన్నో ఏళ్లుగా ఉన్న శ్మశాన భూముల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాజమండ్రి పార్లమెంటు పరిధిలో ఉన్న ఎన్డీఏ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు అందరిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైసీపీ నాయకుల ప్రలోభాలకు, బెదిరింపులకు ప్రజలు లొంగవద్దన్నారు. మే 13న స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పురందేశ్వరి పిలుపు ఇచ్చారు. కాగా.. పురందేశ్వరితో పాటు గోపాలపురం నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు కూడా జిల్లా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

### వాలంటీర్ల రాజీనామాలపై పిటిషన్
## విచారణ రెండు వారాలు వాయిదా

అమరావతి: ఏపీలో వాలంటీర్ల రాజీనామాలను ఆమోదించవద్దంటూ దాఖలైన పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఎన్నికలయ్యే వరకు వాలంటీర్ల రాజీనామాలు ఆమోదించకుండా ప్రభుత్వాన్ని ఆదేశించాలని బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ పిటిషన్ దాఖలు చేశారు. ఇప్పటి వరకు 62 వేల మంది రాజీనామా చేశారని, 900 మందిపై చర్యలు తీసుకున్నామని కోర్టుకు ఈసీ న్యాయవాది తెలిపారు. వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా ఉంచామని ఈసీ న్యాయవాది వెల్లడించారు. రాజీనామాలు ఆమోదిస్తే వైసీపీకి అనుకూలంగా ఉంటారని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. ఆర్టికల్ 324 ప్రకారం ఈసీకి విస్తృత అధికారాలున్నాయని పేర్కొన్నారు. నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిపేందుకు అధికారాలను వినియోగించవచ్చన్నారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్టు.. కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా ఈసీకి ఆదేశాలు జారీ చేశారు. తదుపరి విచారణను హైకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది.

చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### దెయ్యం దీవెనలు!

### మాటకు మాట

మీ బిడ్డకు ఓటేస్తేనే పథకాలు కొనసాగుతాయి: జగన్మోహన్ రెడ్డి





# గురివింద.. జగన్!

తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని చేతికి జేబుల ద్వారా ప్రజలను, ప్రభుత్వాన్ని మోసం చేసిన జగన్‌రెడ్డి దగా మాటలు ప్రజలు గుర్తుంచాలి. సీబీఐ-ఈడీల ఛార్జిషీట్లలో డొల్ల కంపెనీలు సృష్టించి ఆర్థిక నేరాలకు పాల్పడిన జగన్ -2019 ఎన్నికల ప్రమాణ పత్రం ప్రకారం 11 సీబీఐ, 7 ఈడీ కేసుల్లో నిందితుడు. మనీలాండరింగ్, నేరపూరిత కుట్ర, మోసం, లంచాలమేత వంటి తీవ్రమైన అభియోగాలు జగన్ మోస్తున్నారు. జగన్ ఆర్థిక నేరాలకు ఆయన అఫిడవిట్ అద్దం పడుతుంది. సీబీఐ, ఈడీ మొత్తం 17 చార్జిషీట్లలో 31 కేసులు జగన్ నేర చరిత్ర. 47 పేజీల అఫిడవిట్‌లో 18 పేజీలు ఆర్థిక నేరాల చిట్టానే. అలాంటి జగన్‌కు చంద్రబాబును విమర్శించే నైతిక హక్కుందా?

నీరుకొండ ప్రసాద్

ఎన్నో ప్రతికూలతల మధ్య ప్రస్థానం ప్రారంభించినా.. అన్యాయంగా విభజించబడి సర్వం ఆర్థిక వ్యవస్థగా మిగిలిపోయిన విభజిత ఆంధ్రప్రదేశ్, రూ16 వేల కోట్ల ఆర్థిక లోటుతో ప్రయాణం మొదలుపెట్టిన ఆంధ్రప్రదేశ్.. అంత ఆర్థిక ఇబ్బందులలోనూ ఐదేళ్లలో దేశంలో మరే రాష్ట్రం సాధించనంత వృద్ధిరేటును సాధించడం చంద్రబాబు పాలనా విధానాలకు తార్కాణం. వరుసగా నాలుగేళ్లపాటు రెండంకెల వృద్ధిరేటు సాధించిన ఘనత బాబు పాలనలోని ఆంధ్రకు దక్కింది. అలాయి వనరులు పెంచి రాష్ట్ర భవిష్యత్ తీర్చి దిద్దడం కోసం గత ప్రభుత్వం చెయ్యని కష్టం లేదు. పేదల అభ్యున్నతికి ఒక పక్కన 100కి పైగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో బలీయమైన ఆర్థిక శక్తిగా మలచడానికి చంద్రబాబు గత ఐదేళ్లు అవిరళ కృషి చేశారు. 2019లో తిరిగి తెలుగుదేశం అధికారం చేపట్టి ఉంటే విజన్ 2029 ప్రణాళిక అమలు జరిగి ఉండేది. అద్భుత రీతిలో రాష్ట్రాభివృద్ధి లక్ష్యానికి చేరుకు అవుతుండేది.కానీ దురదృష్టం 2019 ఎన్నికల్లో అధికారం మళ్లీ 420ల వశమైంది.

# రాక్షస పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కావాలి

**- అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేసిన పయ్యావుల**



**ఉరవకొండ (చైతన్యరథం):** రాక్షస పాలన నుంచి ఈ రాష్ట్రాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని టీడీపీ సీనియర్ నేత పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు. బుధవారం స్థానిక తాహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ సందర్భంగా నియోజకవర్గంలోని ఉమ్మడి పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి పయ్యావులకు సంఘీభావం తెలిపారు. తమ అభిమాన నేత విజయానికి తాము సహకరిస్తామని వారు తెలిపారు. నామినేషన్ అనంతరం పయ్యావుల మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రాన్ని రక్షించుకునేందుకే బీజేపీతో పొత్తుపెట్టుకోవడం జరిగిందని, రాష్ట్ర ప్రయోజనాల విషయంలో టీడీపీ ఎప్పుడూ రాజీపడదన్నారు. "ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి జగన్... గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలో అరాచకం సృష్టించాడు. అన్ని వర్గాల ప్రజలు వైసీపీ పాలనలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడుతూ రాజ్యాంగ వ్యవస్థలను భ్రష్టుపట్టించాడు. అమరావతి, పోలవరం వంటి ప్రాజెక్టులను అటకెక్కించడమే కాకుండా... రాయలసీమకు తాగు, సాగు నీరు లేకుండా చేశాడు. హంద్రీనీవా కాలువ వెడల్పు చేస్తామని చెప్పిన జగన్... ఐదేళ్లుగా ఒక్క అడుగు ముందుకు వేయలేదు. రైతులకు ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన జగన్... అధికారంలోకి వచ్చాక మాట తప్పి మడమ తిప్పాడు. ఇన్సూరెన్స్, ఇన్పుట్ సబ్సిడీ ఎగ్గొట్టాడు. రైతులకు డ్రిప్, స్ప్రింకర్లు ఇవ్వలేదు. సబ్సిడీ విత్తనాలు, చెరువులకు నీళ్లు ఇవ్వలేని దద్దమ్మ జగన్. టీడీపీ హయాంలో తీసుకొచ్చిన బిందు సేద్యాన్ని నిర్లక్ష్యం చేశారు.

కులం చూడం, మతం చూడమన్నారు. అన్ని కులాల వారిని, మతాల వారిని మాయ చేసి మోసం చేశారు. దళితులకు 27 పథకాలు రద్దు చేయడంతో పాటు బీసీలకు చెందిన 30 పథకాలు రద్దు చేసి చరిత్ర హీనుడిగా మిగిలిపోయాడు. మైనార్టీలను మోసం చేశారు. దుల్హన్ పథకాన్ని రద్దు చేశారు. షాదీ ఖానా నిర్మాణాలను ఆపేశారు, మైనార్టీలకు ఉపాధి లేకుండా చేశారు. చేనేతలకు మొండిచేయి చూపారు. ఇలా అన్ని రంగాలను ముంచేశాడు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమిని గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి." అని పయ్యావుల కేశవ్ పిలుపునిచ్చారు.

## అడుగడుగునా జననీరాజనం

**- అట్టహాసంగా సవితమ్మ నామినేషన్ మహోత్సవం**

**- తరలివచ్చిన పసుపుదళం,జనసైనికులు, బీజేపీ నాయకులు**

**పెనుకొండ (చైతన్యరథం):** శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ పట్టణ కేంద్రంలో పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ నామినేషన్ సందర్భంగా పట్టణంలో వినాయకుని దేవాలయం ఆంజనేయస్వామి, ఐముక్తేశ్వరస్వామి దేవాలయం, శివాలయం, ఆంజనేయస్వామి దేవాలయం దర్గా, చర్చి నందు ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. అనంతరం పెనుకొండ పట్టణంలో రామభద్ర దేవాలయంలో పూజలు నిర్వహించి ర్యాలీగా శ్రీకృష్ణదేవరాయ సర్కిల్ మరియు దర్గా సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా వేలాదిమంది తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో ర్యాలీగా వెళ్లి స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో పెనుకొండ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బి.కే పార్థసారథి, జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## ఓటేరులో వైసీపీ కనుమరుగు!



**చంద్రగిరి (చైతన్యరథం):** తిరుపతి రూరల్ మండలం, ఓటేరు పంచాయితీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రమంగా కనుమరుగవుతుంది. ఒకరు వెంట మరొకరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిపోతున్నారు. బుధవారం ఓటేరుకు చెందిన సూర్యకిరణ్, ఇస్మాయిల్, వేలుమురగ, సుమన్ ఎక్స్ సింగిల్ విండో డైరెక్టర్, కమలమ్మ, గోవిందయ్య, ఉత్తేజ్ నంద, వెంకట్ బాబు, శ్రీదేవి, ధనమ్మ, వెన్నెలమ్మలకు పులివర్తి నాని కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఓటేరు పంచాయితీలో మెజారిటీ చూపిస్తామని కొత్తగా పార్టీలో చేరిన వారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమి గెలవడం ఖాయమన్నారు.

## టీడీపీకి రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ

**- బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు**



**బనగానపల్లె (చైతన్యరథం):** వైసీపీ పాలన పట్ల విసుగు చెందిన అనేకమంది నేడు టీడీపీలో చేరుతున్నారని, ప్రస్తుతం రోజురోజుకు గ్రామాలు ఖాళీ అవుతున్నాయని బీసీ జనార్థన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వైసీపీ ఎమ్మెల్యే మీద వ్యతిరేకతతో, గ్రామాలాభివృద్ధి చెందాలన్న, నిరుద్యోగం పోవాలన్నా చంద్రబాబుతోనే సాధ్యమని తెలిపారు. నియోజకవర్గానికి చెందిన పలువురు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారికి బీసీ జనార్థన్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని, ఈ 20 రోజులు సమిష్టిగా పని చేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సైకో పాలనకు అంతం పలికి, బనగానపల్లె గడ్డపై పసుపు జెండా ఎగరవేద్దామని బీసీ జనార్థన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బనగానపల్లె నియోజకవర్గం అభివృద్ధి బాటపట్టాలంటే అది బీసీ జనార్దన్‌రెడ్డితోనే సాధ్యమని వైసీపీని వీడి టీడీపీలో చేరడం జరిగింది అని తెలిపారు. వచ్చే ఎన్నికలలో తప్పకుండా బీసీ జనార్దన్‌రెడ్డిని గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలోకి కొనసాగుతున్న వలసలు

**- పల్లె సిందూరరెడ్డి ఆధ్వర్యంలో చేరికలు**



**పుట్టపర్తి (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీలోకి రోజురోజుకు వలసలు కొనసాగుతున్నాయని, రాబోయే రోజుల్లో టీడీపీ కూటమి గెలవడం ఖాయమని కూటమి అభ్యర్థి పల్లె సిందూరరెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం పల్లె రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో 183 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి.

ఈ సందర్భంగా ఓడిసి మండలం మహమ్మదాబాద్ క్రాస్‌లో ఏర్పాటు చేసిన సభలో పల్లె మాట్లాడుతూ... ఐదేళ్ల జగన్ అరాచక పాలన మరో 20 రోజుల్లో అంతం కానుందని, ప్రజలంతా ఓటుతో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. టీడీపీతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# అంగరంగ వైభవంగా ఎంఎస్ రాజు నామినేషన్

**- వేలాది మంది జనంతో పసుపుమయమైన మడకశిర**



**మడకశిర (చైతన్యరథం):** టీడీపీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధే తప్ప వైసీపీ ఐదేళ్ల పరిపాలనలో చేసిన అభివృద్ధి ఏం లేదని నియోజకవర్గ కూటమి అభ్యర్థి ఎమ్ఎస్ రాజు వ్యాఖ్యానించారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడగానే ఈ ప్రాంతంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని అన్నారు. బుధవారం మడకశిరలో వైభవంగా ఎమ్ఎస్ రాజు నామినేషన్ అట్టహాసంగా నామినేషన్ వేశారు. రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, ఐదు మండలాల కన్వీనర్ల ఆధ్వర్యంలో ర్యాలీ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెస్‌రాజు మీడియాతో మాట్లాడుతూ... గతంలో టీడీపీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్పఈ వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి జరగలేదన్నారు. టీడీపీ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు దాదాపు 80% పూర్తి అయిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో 20 శాతం కూడా పనులు వైసీపీ ప్రభుత్వంలో జరగలేదన్నారు. మడకశిర నియోజకవర్గం ప్రజల కష్టాలు సాగునీరు, తాగునీరు, తదితర సమస్యల పరిష్కారం కోసం టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రత్యేక ప్రణాళికతో దృష్టి పెడతామన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాలు కూడా రెండు కళ్ళుగా భావించి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులను యువ నాయకులను కార్యకర్తలతో కలిసి సమిష్టి నాయకత్వంతో ముందుకు వెళతామని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పేదరిక నిర్మూలనకు, సంక్షేమానికి అభివృద్ధికి పాటు పడతానని ఆయన తెలిపారు. తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఐదు సంవత్సరాలు ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దినటువంటి ఘనత చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నా తమ్ముడు రాజు అతనిని నియోజకవర్గ ప్రజలు సహకారంతో మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపించి ఈ ప్రాంత అభివృద్ధికి సాగునీరు, త్రాగునీరు అసంపూర్తిగా ఉన్నటువంటి హంద్రీనీవా కాలువలను రాళ్లపల్లి రిజర్వాయర్ అయితే నేమి పరిశ్రమలకు 1,600 ఎకరాలు భూమి తీశామని చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే నియోజకవర్గానికి పరిశ్రమలు వచ్చే విధంగా చూస్తామన్నారు. మడకశిర నియోజకవర్గ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తీరుతామని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రజలకు భరోసా ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఎమ్మెల్యేగా నాకు ఒక ఓటు ఎంపీ అభ్యర్థిగా పార్థసారధికు ఒకఓటు, సైకిల్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

# రాప్తాడు టీడీపీలోకి జోరుగా వలసలు

**- వైసీపీ నుంచి ప్రతి రోజు వందలాది మంది చేరికలు**

**- ఆ పార్టీ పని అయిపోయిందని అందరికీ తెలుస్తోంది**

**- అందుకే ఈ వలసలన్న పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్**



**రాప్తాడు (చైతన్యరథం):** నియోజకవర్గంలో వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు ఆగడం లేదు. ప్రతి రోజు వందలాది మంది వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో వస్తున్నారు. తాజాగా వైసీపీ నుంచి టిడిపిలోకి 50కుటుంబాల వారు చేరారు. అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయతీ ఎన్.అర్.కాలనీ, వైఎస్అర్ కాలనీలకు చెందిన 15కుటుంబాల వారు టీడీపీలో చేరారు. అలాగే ఆత్మకూరు మండలం సనప గ్రామానికి చెందిన 15కుటుంబాల వైసీపీ నాయకులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో వీరికి పరిటాల సిద్ధార్థ కండవాలు వేసి సాదరంగా పార్టీలోకి అహ్వానించారు. మరోవైపు చెన్నేకొత్తపల్లి మండలం గంగినేపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకులు భోగ కేశప్ప, కట్టుబడి వెంకటనారాయణ, హరి మరియు మేదాపురం గ్రామానికి చెందిన ఆదినారాయణ రెడ్డి తదితరులు పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో వీరందరికీ కండువాలు వేసి పార్టీలోకి అహ్వానించారు. అలాగే రామగిరి మండల కేంద్రానికి చెందిన కురవాళ్లపల్లి రామాంజనేయులు. రాచర్ల రామాంజనేయులు. ఎరికల రమేష్, వాలంటీర్ రాజేష్, ఆత్మకూరు మండలం, ముట్టాల గ్రామానికి చెందిన వైకాపా నాయకులు గొల్ల జయదేవ్, గొల్ల ఆదెప్ప, కురుబ ఎర్రిస్వామి, గోపు ఆనంద్ రెడ్డి, కురుబ మహేష్, వడ్డే నాగరాజు తదితరులు పార్టీలో చేరారు. వీరికి మాజీ మంత్రి పరిటాల సునీత కండవాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ... వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని.. అందుకే ఆ పార్టీలో ఎవరూ ఉండటం లేదని కామెంట్ చేశారు. ఎన్నికల లోపు ఈ పార్టీ ఖాళీ అవుతుందన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుల వలనే అంతా ఆ పార్టీ వీడుతున్నారన్నారు.

# వైసీపీ పాలనలో హిందూమతం ప్రతిష్ట దిగజారుతోంది

- తిరుమల పవిత్రతను పథకం ప్రకారం దెబ్బతీస్తున్న జగన్ రెడ్డి
- పత్రికా ప్రకటనలో మండిపడ్డ ఎంబీ.ఎస్ శర్మ



అమరావతి (చైతన్యరథం): వైసీపీ పాలనలో హిందూమతం ప్రతిష్ట దిగజారుతోందని ఏలూరు పార్లమెంట్ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్, రాష్ట్ర బ్రాహ్మణ సొసైటీ మాజీ చైర్మన్ డా. ఎంబీ.ఎస్ శర్మ ధ్వజమెత్తారు. బుధవారం నాడు ఆయన ఓ పత్రికన ప్రకటన విడుదల చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూమత విశ్వాసాల పట్ల, తిరుమల తిరుపతి దేవస్థానం సంప్రదాయాలు, సంస్కృతి పట్ల జగన్మోహన్ రెడ్డికి ముందు నుంచీ చిన్నచూపు ఉంది. జగన్ రెడ్డి వచ్చిన తర్వాత పథకం ప్రకారం హిందూ దేవాలయాలపై దాడులు, విగ్రహాల ధ్వంసం ఘటనలు జరుగుతున్నాయి. ఐదేళ్లలో 300కు పైగా దేవాలయాలపై దాడులు, విగ్రహాల ధ్వంసం ఘటనలు జరిగాయి. ముఖ్యమంత్రి ఒక్కరోజు కూడా వెళ్లి పరిశీలించలేదు. బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారు. అంతర్వేది రథం దగ్ధం, కనకదుర్గ ఆలయంలో 3 వెండి సింహాల చోరీ, రామతీర్థంలో 400 ఏళ్లనాటి రాముల వారి విగ్రహం ధ్వంసం వంటి ఘటనలు ప్రజల మధ్య వైషమ్యాలు పెంచే కుట్రలో భాగమే.భారతదేశ చరిత్రలో ఇంతవరకు దేవాలయాలపై ఎప్పుడూ ఇలాంటి దాడులు, విధ్వంస ఘటనలు జరగలేదు. మొట్టమొదటి సారిగా జగన్ రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ లో చోటుచేసుకుంటున్నాయి. ప్రజల నుంచి నిత్యం పూజలు అందుకునే విగ్రహాలపై దాడులు జరగడం భక్తుల మనోభావాలను దెబ్బతీసింది. తిరుమల హిందువులకు ఎంతో పవిత్రమైంది.తిరుమల పవిత్రతను పథకం ప్రకారం దెబ్బతీస్తున్నారు. టీటీడీలో అన్యమతస్థుల నియామకం, బస్సు టికెట్లపై అన్యమత ప్రచారం, తిరుమల కొండపై అన్యమత గుర్తు, టీటీడీ వెబ్ సైట్లో అన్యమత బోధనలు, భక్తుడికి అశ్లీల వెబ్ సైట్ లింక్ పంపడం, దర్శనం, వసతి, అద్దె, టోల్, ప్రసాదాల ధరలు పెంచడం వంటి అనేక ఘటనలు తిరుమల పవిత్రతను దెబ్బతీశాయి. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని స్వామివారికి సతీసమేతంగా పట్టువస్త్రాలు సమర్పించాల్సి ఉన్నా.. జగన్మోహన్ రెడ్డి మాత్రమే పట్టువస్త్రాలు ఇవ్వడం హిందూ సంప్రదాయాలను కాలరాయడమే. అన్యమతస్థుడైన జగన్ రెడ్డి.. ఎలాంటి డిక్లరేషన్ ఇవ్వకుండా తిరుమల పర్యటించడం, స్వామి వారికి తాను ఒక్కడే పట్టువస్త్రాలు సమర్పించడంపై పండితులు, మేధావులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నా జగన్ రెడ్డి ఖాతరు చేయడం లేదు. దేవాలయాల భూములపై, మాన్సాస్ ట్రస్ట్ ఆస్తులపై, టీటీడీ ఆస్తుల అమ్మకంపై ఉన్న శ్రద్ధ దేవాలయాల పరిరక్షణపై లేదు. గదుల అద్దెల దగ్గర నుంచి అన్ని ధరలు పెంచేశారు. శ్రీవారిని భక్తులకు మరింత చేరువ చేయాల్సిన టీటీడీ ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోంది. అనేక వివాదాస్పద నిర్ణయాలతో టీటీడీ ప్రతిష్టను రోజురోజుకూ దిగజారుస్తున్నారని శర్మ మండిపడ్డారు.

# అదే సమస్యలు... అవే బాధలు

- శిల్పా పాలనలో కష్టాలు, కన్నీళ్లే
- టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్



నంద్యాల (చైతన్యరథం): నంద్యాల నియోజకవర్గంలో ఏ వార్డులో చూసిన ఏ గ్రామంలో చూసినా అదే సమస్యలు.. అవే బాధలు ప్రజలను వెంటాడుతున్నాయని నంద్యాల టౌన్ 13వ వార్డు నాయకులు మాజీ కౌన్సిలర్ మధు సాయి అధ్వర్యంలో మార్కెట్ యార్డ్ వద్ద నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఖలీల్ విమర్శించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్, ఎన్ ఎండి ఖలీల్ మాట్లాడుతూ... 20 ఏళ్ల శిల్పా కుటుంబ పాలనలో నియోజకవర్గంలో సమస్యలు తిష్ట వేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడ పర్యటించినా డ్రైనేజీ , కాలువలు, స్మశాన వాటికలు, విద్యుత్ దీపాలు, రేషన్, పింఛన్లు, ఇంటి పట్టాలు, తాగునీరు సమస్యలు పై ప్రజలు ఏకరువు పెడుతున్నారని అన్నారు. మరో పక్క ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులు పక్క రాష్ట్రాలకు వలస పోతున్నారని వెల్లడించారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కబ్జాలు, దోపిడీలు, దౌర్జన్యాలు, మైనింగ్, ఇసుక మాఫియాలు రాజ్యమేలుతున్నాయని మండిపడ్డారు. ఈసారి ఎన్నికల్లో శిల్పా కుటుంబాన్ని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఎలాంటి అవినీతి మచ్చ లేని నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎన్ఎండి ఫరూక్ని, నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరికి ఒక్క అవకాశం ఇద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాల వీరయ్య, చిలకల వెంకటేశ్వర్లు, అనుముల పుల్లయ్య, రాధాకృష్ణ, సుధాకర్, రామకృష్ణ రమణ, హరినాథ్ చౌదరి జనసేన నాయకులు షబ్బీర్ , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట విజయాన్ని చంద్రబాబుకి కానుకగా ఇస్తా

## అధినేత చంద్రబాబు చేతుల మీదుగా బీఫారం అందుకున్న ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): నియోజకవర్గంలో భారీ మెజార్టీతో విజయం సాధించి అధినేత చంద్రబాబుకు కానుకగా ఇచ్చి తీరతామని మాజీమంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న కొద్దీ రాష్ట్రవ్యాప్తంగా కూడా తెలుగుదేశం కూటమి విజయానికి చేరువుగా వెళ్తోంటే ముఖ్యమంత్రి జగన్ ప్రతి అడుగు పరాజయం, పరాభవం వైపే పడుతోందని ఆయన ఎద్దేవా చేశారు. బుధవారం శ్రీకాకుళంలో తెలుగుదేశం అధినేత చంద్రబాబు చేతుల మీదుగా చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఫారం అందుకున్నారు ప్రత్తిపాటి పుల్లారావు. ఆదివారం విజయవాడలో జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరుకాలేకపోయారు. ప్రస్తుతం చంద్రబాబు శ్రీకాకుళంలో పర్యటిస్తుండడంతో అక్కడికి వెళ్లి బీఫారం అందుకున్నారు ప్రత్తిపాటి. ఈ సందర్భంగా విజయీభవ అంటూ ప్రత్తిపాటిని అభినందించిన చంద్రబాబు దిగ్విజయంగా గెలిచి రావాలని సూచించారు. ఇప్పటికే ప్రత్తిపాటి మొత్తం ఐదుసార్లు ఎన్నికల్లో పోటీ చేయగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రస్తుతం ఆరోసారి పోటీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వచ్చే ఎన్నికల్లో చిలకలూరిపేట నియోజకవర్గంలో భారీ మెజార్టీతో విజయం సాధించాలని ప్రత్తిపాటికి చంద్రబాబు సూచించారు. అనంతరం మాట్లాడిన ప్రత్తిపాటి ఈ ఎన్నికలు రాజకీయ పార్టీలుగా తమకంటే రాష్ట్ర భవిష్యత్ రీత్యా ప్రజలకే జీవన్మరణ సమస్యలాంటివి అన్నారు. పొరపాటున మళ్లీ గెలిస్తే రాష్ట్రాన్ని టోకుగా అమ్మకానికి పెట్టడానికి కూడా వెనకాడని జగన్ గ్యాంగ్ నుంచి ఏపీని, ఏపీ భవిష్యత్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు ప్రత్తిపాటి పుల్లారావు.

# విశ్వాసఘాతకుడు జగన్మోహన్‌రెడ్డి

- నైతికత, విశ్వసనీయత లేని వ్యక్తికి మరో ఛాన్స్ ఇద్దామా?
- ప్రజలారా ఆలోచించండి... ఏపీకి అన్యాయం చేద్దామా?
- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ



గుంటూరు (చైతన్యరథం): విశ్వాసఘాతకుడిగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని నైతికత, విశ్వసనీయత లేని వ్యక్తికి మరోఛాన్స్ ఇచ్చి రాష్ట్రానికి అన్యాయం చేద్దామా? ప్రజలారా ఆలోచించండి... అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ పిలుపునిచ్చారు. జగన్‌రెడ్డి కపటత్వాన్ని, విధ్వంసాన్ని, అవినీతిని, అబద్ధాలను అర్థం చేసుకోని వచ్చే ఎన్నికల్లో ఓటు వేయాలని కోరారు. ఇప్పటికే ఒక్కఛాన్స్ అనగానే... నమ్మి అధికారం అప్పగించినందుకు తాము కోల్పోయింది ఏమిటో ప్రజలు తెలుసుకోవాలని సూచించారు. ఈ మేరకు మంగళవారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... "ఒక్కఛాన్స్ ఇవ్వండి అంటూ వేడుకొని వందల కొద్దీ హామీలు ఇచ్చి.. 151 సీట్లతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి... అధికార గర్వంతో విధ్వంసపాలన మొదలు పెట్టాడు. ప్రతిపక్షాలపై, మీడియాపై, ప్రజలపై అక్రమకేసులు పెట్టడం, చీకటి జీవోలు తెచ్చి నిర్బంధించడం, అణచి వేయడం వంటి క్రూరమైన చర్యలతో అయిదేళ్లుగా రాష్ట్రంలో రాక్షస పాలన సాగించాడు. 2019 ముందు అమరావతే రాజధాని అంటూ ప్రకటించిన జగన్... 2024 నాటికి దాన్ని నిర్వీర్యం చేసి ఆచరణ సాధ్యం కాని మూడు ముక్కలాటకు తెరతీశాడు. 2019 ఎన్నికలలో మద్యం నిషేధం అన్నాడు, 2024కి తనకు మద్యం ముఖ్యమైన అదాయ మార్గం అంటున్నాడు. 2019లో రైతులకు చేతికొచ్చిన పంటకు కనీస మద్దతు ధర అందించడానికి రూ.3,000 కోట్లతో ధరల స్థిరీకరణనిధి ఏర్పాటు చేస్తామని చెప్పి... నేడు ఆ ఊసే లేకుండా రాష్ట్రంలో 5 సంవత్సరాలుగా పాలన కొనసాగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వ పాలనలో 2019 ముందు కులం చూడం, మతం చూడం, ప్రాంతం చూడం అని జగన్ అన్నారు. 2024 నాటికి కులాల కుంపట్లు, మతమార్పిడులకు ప్రాధాన్యత ఇచ్చి, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టాడు. 2019 ఉద్యోగుల ఫ్రెండ్లీ సర్కార్ అన్నాడు... 2024కి ఉద్యోగులను బానిసలకన్నా హీనంగా చూస్తున్నాడు. మరో వంక 2019 నుండి ఇప్పటి వరకు నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు అంటూ సబ్ ప్లాన్ నిధులు దోచేశాడు. 2019లో మ్యానిఫెస్టో భగవద్గీత, బైబిల్, ఖురాన్ అని చెప్పి అధికారంలోకి వచ్చిన అనంతరం అవినీతి అంబరాన్ని తాకింది పేదలకు బిస్కెట్ ఇచ్చి జగన్ మాత్రం ఇంట్లో బంగారు బిస్కెట్లు పేర్చుకుంటున్నాడు. ఆర్టికల్ 293 నిబంధనలు బేఖాతరు చేస్తూ ఎఫ్ఆర్బీఎం పరిధి కళ్లు కప్పి తెచ్చిన రుణాలు, ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి తెచ్చిన రుణాలు, ప్రభుత్వం సప్లయర్లకు మరియు కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లులు తడిసి మోపెడు అయ్యి. రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి నెట్టివేసిన జగన్ మరో ఛాన్స్ ప్రజలను అడిగే ధైర్యం ఎలా వస్తుందో అర్థం కాని ప్రశ్న." అని మన్నవ మోహనకృష్ణ నిప్పులు చెరిగారు.

# పామర్రులో పోటెత్తిన పసుపు జెండా

- కూటమి కార్యకర్తలతో జనసంద్రమైపోయిన పామర్రు పట్టణం
- పసుపు జెండా.. కూటమి అజెండాను చాటి చెప్పేలా జనహోరు
- కైలే కోటను బద్దలు కొట్టేందుకు సిద్ధమంటూ నామినేషన్‌తో బలం చూపిన వర్ల కుమార్ రాజా

పామర్రు (చైతన్యరథం): వేలాదిగా తరలి వచ్చిన జనసంద్రంతో పామర్రు పట్టణం హోరెత్తిపోయింది. కూటమి జెండాలతో పామర్రు రంగులమయమైంది. కూటమి అజెండా చాటి చెప్పేలా, నియోజకవర్గం కదలి వచ్చింది. ఎన్డీఏ కూటమి పామర్రు అభ్యర్థిగా వర్ల కుమార్ రాజా నామినేషన్ ఘట్టం ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతకు అద్దం పట్టేలా జనసంద్రమైంది. దగా చేసిన దుర్మార్గుల్ని దండించేందుకు మేమంతా సిద్ధం అన్నట్లుగా పోటెత్తింది. రామునికి తోడుగా వచ్చిన వానర సైన్యంలా, అర్జునుడి వెంట నడిచిన సైన్యంలా వర్ల కుమార్ రాజా వెంట జనం నడిచారు. వేలాది బైకులతో, వందలాది కార్ల ర్యాలీతో మేమున్నామంటూ కదలివచ్చారు. సామాన్యులను గెలిపించుకుంటేనే నిజమైన సంక్షేమం, సాధికారత అందుతుందని పిలుపునిచ్చారు. సామాన్య కుటుంబం నుండి వచ్చిన వ్యక్తికి సీటిచ్చిన చంద్రబాబుకు నియోజకవర్గాన్ని గెలిపించి బహుమతిగా ఇస్తానని వర్ల కుమార్ రాజా ప్రకటించారు. అన్న నందమూరి తారకరామారావు పుట్టిన గడ్డపై మళ్లీ పసుపు జెండాను ఎగరేసి, పామర్రు గడ్డను తెలుగుదేశం పార్టీకి అడ్డాగా మార్చి చూపిస్తానన్నారు. దశాబ్ద కాలంగా పామర్రులో జగన్ రెడ్డి ముఠాను గెలిపించిన ప్రజలకు శఠగోపం పెట్టడం తప్ప చేసిందేమీ లేదు. ఇలాంటి దగాకోరు పాలకుల్ని నియోజకవర్గం నుండి తరిమికొట్టి ప్రజలకు ప్రజా పాలన అందించి చూపిస్తానని, అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అద్దాగా ఆయన నడయాడిన నేలను తీర్చిదిద్దుతానని వర్ల కుమార్ రాజా శపథం చేశారు.



# భూభక్షా పథకంతో రైతుల మెడకు జగన్ ఉరితాళ్లు

**– రెవెన్యూ రికార్డులు సైతం తప్పుల తడక – మండిపడ్డ మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**




**మైలవరం (చైతన్యరథం):** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై టీడీపీ నేత దేవినేని ఉమామహేశ్వరరావు మరోమారు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల భూములపై జగన్ కత్తి వేలాడుతోందని హెచ్చరించారు. భూభక్షా పథకం పేరుతో సామాన్యుడిని దోచుకుంటున్నారని ఆరోపించారు. రెవెన్యూ రికార్డులు సైతం తప్పుల తడకగా ఉన్నాయని, న్యాయస్థానాలను ఆశ్రయించే హక్కు కూడా లేకుండా చేశారని మండిపడ్డారు. ప్రజల ఆస్తులను కొల్లగొట్టేందుకు ఉద్దేశపూర్వకంగా నల్లచట్టాన్ని తీసుకొచ్చారని మండిపడ్డారు. ప్రజల ఆస్తుల పత్రాలపై మీ బొమ్మలేంటని ప్రశ్నించారు. భూ యాజమాన్యం చట్టం రైతుల మెడలకు జగన్ ఉరితాడు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ఇవ్వని భూములపై ఆయన ఫొటో ఏంటని మండిపడ్డారు. వారసత్వంగా వస్తున్న భూముల పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ బొమ్మ వేసుకోవడం ఏంటని నిలదీశారు. నిద్ర లేవగానే ఆ సైకో బొమ్మను మీరు చూడాలా? అని ప్రశ్నించారు. జగన్ భూమి ఇస్తే ఆయన బొమ్మ వేసుకోవచ్చుని, కానీ మీ నాన్న, మా తాత, మీ ముత్తాత ఇస్తే దానిపై ఈ సైకో ఫొటో ఏంటని మండిపడ్డారు. పొలాల్లోనూ ఆయన ఫొటో వేస్తారని, ఇంటికిపోయినా, పొలానికి పోయినా ఆయన ఫొటోనే చూస్తూ మీరు భయపడుతూ ఉండాలని పేర్కొన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకానికి వైయస్ జగన్ చెద పట్టించారని, రివర్స్ టెండరింగ్ డ్రామాతో ప్రాజెక్టులను అటకెక్కించారని విమర్శించారు. నిధులు ఇవ్వకుండా పనులు ఆపేశారన్నారు. టీడీపీ హయంలో 70% పైగా పనులు పూర్తిచేస్తే.. వైసీపీ సర్కార్ ఐదేళ్లలో ఖర్చు పెట్టింది శూన్యమన్నారు. ఆయకట్టు భూములు బీళ్ళుగా మారాయని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తిచేసి సాగర్ భూముల్లో గోదావరి జలాలను పరుగులు పెట్టిస్తామని స్పష్టం చేశారు. మహిళా సాధికారత తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, మహిళలకు స్థానిక రిజర్వేషన్లు, ఆస్తిలో సమాన హక్కు కల్పించింది టీడీపీనే అన్నారు. డ్వాక్రా సంఘాలతో స్వయం ప్రతిపత్తిని కల్పించామని, మహిళలను లక్షాధికారులను చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. వైయస్ జగన్ పాలనలో మహిళలకు రక్షణ లేదన్నారు. చంద్రాబాబు ముఖ్యమంత్రిగా రానున్న కూటమి ప్రభుత్వంతోనే ఆడబిడ్డలకు రక్షణ, అభివృద్ధి సాధ్యమన్నారు. ఆడబిడ్డ నిధి పథకాలతో పాటు.. డ్వాక్రాలకు 10 లక్షలు వడ్డీ లేని రుణం అందిచనున్నట్లు పేర్కొన్నారు.

# యార్లగడ్డ గెలుపు చారిత్రక అవసరం

**- టీడీపీ సీనియర్ నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు**



**గన్నవరం (చైతన్యరథం):** రాబోయే శాసనసభ ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఘనవిజయం సాధించాలని కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్‌లోని ప్రఖ్యాత అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి... అనంతరం బుధవారం ఉదయం విజయవాడ రూరల్ మండలం నుంచి నామినేషన్ వేయడానికి ర్యాలీగా వస్తున్న గన్నవరం నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావును టీడీపీ సీనియర్ నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు గన్నవరంలోని హెచ్.సి.ఎల్ క్రాస్ రోడ్డు వద్ద కలిసి స్వామివారి శేషవస్త్రాన్ని అందజేసి అక్షింతలు వేసి ఆశీస్సులు అందచేశారు. ఈ సందర్భంగా గన్నవరం నుంచి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ 6 పథకాలతో పాటు యార్లగడ్డ వెంకట్రావు చేపట్టబోయే సూపర్ 6 పథకాలయిన బ్రహ్మలింగం చెరువు రిజర్వాయర్‌గా అభివృద్ధి చేయడం... బందారుగూడెం వద్ద పోలవరం కుడికాలువ నుంచి ఏలూరు కాలువకు అనుసంధానం చేసి గోదావరి జలాలు తరలింపు తదితర పథకాలు పూర్తి కావాలంటే రాబోయే ఎన్నికల్లో యార్లగడ్డ వెంకట్రావును భారీ మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపించవలసిన చారిత్రాత్మక అవసరం రాజకీయాలకు అతీతంగా గన్నవరం ప్రజలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ నాయకులు చిరుమామిళ్ళ సూర్యం, వేములపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర బిజెపి నాయకులు తుమ్మల అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాగళం ప్రచారంలో ఎమ్మెల్యే వేగుళ్ల

**- ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలు అవసరం**



**మండపేట (చైతన్యరథం):** నియోజకవర్గంలో గతంలో తాను చేసిన అభివృద్ధి మాత్రమే కనబడుతుందని, కొత్తగా ఎవరు చేసింది ఏమీ లేదని, మరోసారి ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి ఏమిటో చూపిస్తానని శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. కపిలేశ్వరపురం మండలం, వడ్లమూరు, అచ్యుతాపురం, నిడసనమెట్ట, నేలటూరు గ్రామాలలో మరియు వల్లూరు గ్రామంలో మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్‌ఛార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణతో కలసి "ప్రజాగళం" ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల జనసేన-బీజేపి-టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే వేగుళ్ళకు అడుగడుగునా ఘనస్వాగతం పలికి, హారతులు పట్టి, గుమ్మడికాయలతో దిష్టి తీశారు. ప్రచారంలో వేగుళ్ళ ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. పలువురు నాయకులు భారీ గజమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా వేగుళ్ళ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు విడుదల చేసిన ఆరు సూత్రాల ప్రణాళిక ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ ఐదు సంవత్సరాలు పాలించిన వైసీపీ చేసినవన్నీ దగాలు, మోసాలని విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని చెప్పారు. తనను ఎమ్మెల్యేగా, గంటి హరీష్ మాధూర్ ను ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన-బీజేపీ-టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాచర్లలో జన ప్రభంజనం

**- ఘనంగా జూలకంటి బ్రహ్మారెడ్డి నామినేషన్**
**- పాల్గొన్న లావు శ్రీకృష్ణదేవరాయలు**
**- తెదేపా గెలుపు నినాదాలతో మోతెక్కిన మాచర్ల గడ్డ**

**మాచర్ల (చైతన్యరథం):** పట్టణమంతా జన సంద్రంలా మారింది. ఉమ్మడి కూటమి మాచర్ల ఎమ్మెల్యే అభ్యర్థిగా జూలకంటి బ్రహ్మారెడ్డి నామినేషన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. మార్పు మొదలైంది, తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమనే నినాదాలతో మాచర్ల గడ్డ మోతెక్కింది. ఎటు చూసినా పసుపు మయంగా మారింది. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా గెలిపిస్తే మాచర్ల రూపురేఖలు మారుస్తామని, రతనాల పలనాడుగా తీర్చిదిద్దుతామని, సాగు, తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కారం చేస్తామని శ్రీకృష్ణ దేవరాయలు, బ్రహ్మారెడ్డి ప్రసంగించారు.



## టీడీపీతోనే బీసీలకు న్యాయం : సౌమ్య



**నందిగామ (చైతన్యరథం) :** టీడీపీతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని ఎన్డీఏ కూటమి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య అన్నారు. బుధవారం ఉదయం నందిగామ పట్టణం 15 వ వార్డులో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. స్థానిక నేతల సమక్షంలో సుమారు 30 కుటుంబాలకు పైగా వైసీపీ వీడి టీడీపీలో చేరారు. నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాలు తమను ఆకర్షించాయనీ, గతంలో టీడీపీ అందించిన సుపరిపాలన ఇంకా మరువ లేకున్నామన్నారు. టీడీపీ ఉమ్మడి కూటమి అభ్యర్థి సౌమ్య విజయానికి మావంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

## స్టికర్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపుదాం

**- నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గళ్ళా మాధవి**



**గుంటూరు (చైతన్యరథం):** గుంటూరులో నటన చేసే వలస పక్షులకు స్థానం లేదని, అభివృద్ధి, సంక్షేమం చేసే వారికి మాత్రమే ప్రజలు పట్టంకడతారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గళ్ళా మాధవి పేర్కొన్నారు. బుధవారం గుంటూరు 32 బ్రాడీపేట, 36 డివిజన్ స్తంభాలగురువులో మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాదె వెంకటేశ్వరావు, బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, బీజేపీ వనమా నరేంద్రలు హాజరయ్యి గళ్ళా మాధవితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బాబును మళ్ళీ రప్పిద్దాం అంటూ మహిళలు నినాదాలు చేసారు. ఈ సందర్భంగా డివిజన్‌లో వైసీపీకి చెందిన 50కుటుంబాలు టీడీపీలో చేరాయి. వీరి గళ్ళా మాధవి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భముగా గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని చేస్తే జగన్ రెడ్డి పరిపాలన చేయటం చేతకాక ఇంటింటికి స్టిక్కర్లను అంటించి ప్రచారం చేసుకుని గతంలో స్టిక్కర్లను అంటించారు. ఈ క్రమంలో ప్రచారము నిర్వహిస్తున్న నాకు అనేక ఇళ్ల మీద జగన్‌రెడ్డి స్టిక్కర్లు ఉండటం చూసి ప్రజలను అడిగాను. టీడీపీకి ఓటు వేస్తామని చెప్పి జగన్‌రెడ్డి ఫోటో ఎందుకు పెట్టుకున్నారు అంటే జగన్ రెడ్డి స్టిక్కర్ పీకితే వచ్చే సంక్షేమ పథకాలను ఆపివేస్తారని ఇళ్ల పట్టాలు అమ్మఒడిలాంటి పథకాలు నిలిపివేస్తామని భయంతోటి తాము స్టిక్కర్ల ను ఉంచామని ఆవేదన వ్యక్తం చేశారనీ ప్రజల్ని భయపెట్టి, బెదిరించి మీరు పరిపాలన చేయలేరని,మిమ్మల్ని మరో 20 రోజుల్లోనే ఇంట్లో కూర్చో బెడతామని మాధవి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు జుపిటర్ ప్రసాద్,బందారు రాధికా, తెలంగాణ శ్రీను, గూడపాటి రమేష్, కట్టా కాళిదాస్, నేపాకా పద్మ, హుసేన్, జయంతి తదితరులు పాల్గొన్నారు.



## అట్టహాసంగా దామచర్ల జనార్ధన్ నామినేషన్

**ఒంగోలు (చైతన్యరథం):** నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థిగా దామచర్ల జనార్ధన్ కోలాహల వాతావరణంలో నామినేషన్ వేశారు. ఒంగోలు ఆర్.డి.ఓ కార్యాలయం నందు రిటర్నింగ్ అధికారి వద్ద నామినేషన్ దాఖలు చేశారు. ఈసందర్భంగా నియోజకవర్గ నుంచి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు..దామచర్ల జనార్ధన్ నామినేషన్ సందర్భంగా ఒంగోలు నగరంలో లో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, దామచర్ల సత్య,బీజేపీ నాయకులు యోగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి టీడీపీలోకి పెద్దఎత్తున చేరికలు

- కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించిన సత్యానందరావు

కొత్తపేట (చైతన్యరథం): రావులపాలెం మండలం కొమరాజులంక గ్రామానికి చెందిన వైసీపీ పంచాయితీ వార్డు మెంబర్ తో పాటు పలువురు మహిళలు తెలుగుదేశం పార్టీలో చేరారు.వీరికి కొత్తపేట నియోజకవర్గం తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.
ఈ కార్యక్రమంలో గుర్రాలు నాగభూషణం, గుర్రాల సుబ్బారాయుడు, మెండు నాగేశ్వరరావు, రాచకొండ శ్రీనివాస్,నందం సత్యనారాయణ, నందం కాశీ, కానూరి పోసిబాబు, రాచకొండ సతీష్, సాధనాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అవినాష్ ఓటమిని తేల్చేసిన తూర్పు ప్రజలు

- 16వ డివిజన్లో ప్రచారంలో గద్దెతో పాటు పాల్గొన్న అమ్మిశెట్టి వాసు

విజయవాడ (చైతన్యరథం): గద్దె రామ్మోహన్ నామినేషన్లో ప్రజలు ఎండలో సైతం చెక్కుచెదరకుండా ఉండి, ఎదురొచ్చి హారతుల ఇచ్చి ర్యాలీ 4 గంటలు పడితే, అవినాష్ నామినేషన్లో జనం లేక గంటలో నామినేషన్ ర్యాలీ ముగిసిపోయిందని, ఎప్పుడు వచ్చింది ఎప్పుడు వెళ్లిపోయిందో కూడా తెలియలేదని నామినేషన్‌లోనే అవినాష్ ఓటమి తూర్పు ప్రజలు తేల్చేశారని జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు అన్నారు. బుధవారం సాయంత్రం 16వ డివిజన్ బాలాజీ నగర్, వేమూరి ఫణిబాబు వీధులలో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎం.పిగా కేశినేని చిన్నిని గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు, బీజేపీ నాయకులు పోతంశెట్టి నాగేశ్వరరావులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ... గద్దె రామ్మోహన్‌కు ప్రజల్లో విశేషమైన స్పందన వస్తుందని, కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. గద్దె రామ్మోహన్‌కు ఓట్లు వేస్తామంటూ మహిళలు బయటకు వచ్చి హారతులిచ్చి దీవిస్తున్నారన్నారు. పవన్ కళ్యాణ్ రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి ఏర్పాటుకు ఎంతో కృషి చేశారన్నారు. కొంత మంది గాజుగ్లాస్ కామన్ సింబల్ ఉందని ప్రచారం చేస్తున్నారని, వారి చేసే కుట్రలను జనసైనికులు



తిప్పి కొట్టాలన్నారు. జనసేన పోటీ చేసే 21 నియోజకవర్గాల్లో మాత్రమే గాజుగ్లాస్ గుర్తుకు ఓటు వేయాలని, తూర్పు నియోజకవర్గంలో రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు వేయాలన్నారు. తూర్పు నియోజకవర్గంలో దేవినేని అవినాష్ నామినేషన్ ర్యాలీకి కోటి రూపాయలు ఖర్చు చేసినా వారి నామినేషన్‌ను ప్రజలు తిరస్కరించారన్నారు. పిచ్చోడి చేతిలో రాష్ట్రం పెట్టినందుకు ప్రజలు బాధలు పడ్డారని, అలాగే తూర్పులో రౌడీయిజానికి ఎందరో ఇబ్బందులు పడ్డారని అటువంటి వారిని ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

# అభివృద్ధిచేసి నంద్యాల ప్రజల మన్ననలు పొందుతా!

- ఎన్నికల తర్వాత రాజకీయాలకు అతీతంగా సేవలందిస్తా
- శ్రీరామ్ నగర్ , పసురపాడు ఎన్నికల ప్రచారంలో ఎన్ఎండి ఫరూక్



నంద్యాల (చైతన్యరథం): రాబోయే ఎన్నికల్లో మీ అందరి ఆశీస్సులతో గెలుపొందాక నంద్యాల నియోజకవర్గాన్ని రాష్ట్రం మొత్తమ్మీద ఆదర్శంగా అభివృద్ధి చేస్తా. ఎన్నికలతర్వాత పూర్తిగా అభివృద్ధిపైనే దృష్టి కేంద్రీకరిస్తానని గోస్పాడు మండలం శ్రీరాంనగర్ , పసురపాడు టిడిపి నాయకులు పేరయ్య, లక్ష్మారెడ్డి, వెంకటేశ్వర్లు, పుండరీకాక్ష రెడ్డి, పసురపాడు తులసి రెడ్డి అధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారంకు గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్‌రెడ్డి అధ్యక్షత వహించగా ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశంపార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోలో ఉన్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించడం జరిగిందని మాజీమంత్రి నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ... రాబోయే అయిదేళ్లలో నంద్యాల నియోజకవర్గాన్ని ఊహించని విధంగా అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందుతా. ఎన్నికల తర్వాత రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. అహర్నిశలు శ్రమించి నంద్యాల నియోజకవర్గ ప్రజల మనసు గెలుస్తానన్నారు. 20 సంవత్సరాలుగా నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన వారు నేను చేసిన సంక్షేమ కార్యక్రమాల్లో పదోవంతు కూడా చెయ్యలేదన్నారు. పరిశ్రమలు రప్పించి యువతకు స్థానికంగానే ఉద్యోగాలు కల్పిస్తామని, రాష్ట్రం మొత్తమ్మీద అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నది మా సంకల్పమని ఎన్ఎండి ఫరూక్ వ్యాఖ్యానించారు. నంద్యాల రూపురేఖలు మార్చి నెం.1గా తీర్చిదిద్దే బాధ్యత నాది. అత్యధిక మెజారిటీతో నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరిని గెలిపించాలన్నారు. ఎంత ఎక్కువ మెజారిటీ ఇస్తే అంత గట్టిగా పోరాడి నియోజకవర్గానికి నిధులు తెస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, రమణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుబ్బారెడ్డి, కాశయ్య మరియు గోస్పాడు మండలం నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కాకాణి గోవర్ధన్ ఆటలు ఇక సాగవు

- కూటమి అభ్యర్థిగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నామినేషన్



సర్వేపల్లి (చైతన్యరథం): సర్వేపల్లి టీడీపీ అభ్యర్థిగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. సోమిరెడ్డి నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా సాగింది. కూటమి అభ్యర్థి నామినేషన్‌కు వేలాదిగా టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. దీంతో వెంకటాచలం జాతీయ రహదారి జన సందోహంగా మారింది. నామినేషన్ వేసిన అనంతరం సోమిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ... సర్వేపల్లి అభ్యర్థిగా రెండు సెట్లు నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. డమ్మీ అభ్యర్థిగా తన కోడలు శృతి నామినేషన్ దాఖలు చేశారన్నారు. పిలుపు ఇవ్వకపోయిన సర్వేపల్లి ప్రజలు వేలాదిగా తరలివచ్చారని తెలిపారు. మేనిఫెస్టో ద్వారా వంద హామీలు ఇచ్చిన ప్రజలు జగన్మోహన్ రెడ్డిని నమ్మరన్నారు. మద్య నిషేధం, 45 ఏళ్లకే పింఛన్, కరెంటు ఛార్జీలు హామీలను విస్మరించిన జగన్ని ప్రజలు నమ్మరన్నారు. 99 శాతం హామీలు అమలు చేసాను అని జగన్ మోసం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పుల, అరాచకాల రాష్ట్రంగా జగన్ మార్చారని విరుచుకుపడ్డారు. ఐదేళ్ల దోపిడీపై ప్రతిఘటనకు బహుమానంగా తనపై 18 కేసులు పెట్టారని మండిపడ్డారు. నియోజకవర్గంలో కాకాణి గోవర్ధన్ మందును ఏరులై పారిస్తున్నారన్నారు. గత ఎన్నికల్లో కల్తీ మద్యం.. ఇప్పుడీ ఎన్నికలు మద్యంతో చేయాలని కాకాణి చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకాణి కల్తీ మద్యానికి బలి కావద్దని ప్రజలకు విన్నవించారు. సర్వేపల్లి ప్రజలు కాకాణికి ప్రతిఘటన సినిమా చూపించేందుకు సిద్ధంగా ఉన్నారు.

# కొండపల్లిలో వసంత ఎన్నికల ప్రచారం

- చంద్రబాబు పాలనతో మళ్లీ రానున్న పూర్వవైభవం



మైలవరం (చైతన్యరథం): ఎన్నికల ప్రచారంలో భాగంగా మైలవరం నియోజకవర్గ ఎన్డీఏ బలపరిచిన ఉమ్మడి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాదు గత వారం రోజులుగా కొండపల్లి మునిసిపాలిటిలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రచారంలో భాగంగా వసంత వెంట జనసేన నాయకులు వీర మహిళలు జిజెపీ పార్టీలకు చెందిన వారు ముందుండి ప్రచారం నిర్వహిస్తుండగా తెలుగుయువత, తెలుగు మహిళలు, పార్టీ శ్రేణులు, మునిసిపల్ కౌన్సిలర్ లు వసంతతో పాటు అడుగులో అడుగులు వేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. మండుటెండను సైతం లెక్కచేయక ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రచారం కొనసాగించారు. ప్రచారం లో బాబు సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ జగన్మోహనరెడ్డి ఐదేళ్ల పాలన లో రాష్ట్రం అన్ని రంగాల్లో ఎంతగానో నష్టపోయిందని చంద్రబాబు పాలనలో మళ్ళీ పూర్వ వైభవం వస్తుందని ప్రజలకు వివరిస్తూ సైకిల్ గుర్తుపై ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్థిస్తూ తనదైన శైలిలో ముందుకు దూసుకుపోతున్నారు.

# భారీ ర్యాలీగా జీవీ నామినేషన్ పర్వం

- పసుపు మయంగా మారిన వినుకొండ

వినుకొండ (చైతన్యరథం): పట్టణం నందు జీవి ఆంజనేయులు నామినేషన్ సందర్భంగా కరెంట్ ఆఫీస్ దగ్గర ఉండి ఎంఆర్‌ఓ ఆఫీస్ వద్ద వరకు నిర్వహించినటువంటి ర్యాలీ కార్యక్రమంలో భాగంగా అడుగడుగునా చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ప్రజలు ఘన స్వాగతం పలికారు . ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ,మాజీ శాసనసభ్యులు శ్రీ మక్కెన మల్లికార్జున రావు , జనసేన పార్టీ సమన్వయకర్త ఇంచార్జ్ కొంజేటి నాగ శ్రీను, ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ కోఆర్డినేటర్ నిశ్శంకర శ్రీనివాసరావు ,బిజెపి నాయకులు మేడం రమేష్, టిడిపి-జనసేన-బిజెపి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు భారీగా పాల్గొన్నారు.



# పోలీసులను అడ్డుపెట్టుకుని టీడీపీ నాయకులపై కేసులు : బొండా ఉమా




విజయవాడ సెంట్రల్ (చైతన్యరథం): రాష్ట్రంలో ఐదేళ్లు పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని ప్రతిపక్ష పార్టీలు నేతలు, కార్యకర్తలను ఇబ్బందులు పెడుతున్నారని బొండా ఉమామహేశ్వరరావు మండి పడ్డారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ వంటి నాయకులను పోలీసులు వేధించారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చాక, నామినేషన్ లు వేశాక కూడా పోలీసులు అరాచకాలు ఆగలేదన్నారు. తాడేపల్లి ప్యాలెస్ ఒత్తిడితో కొంతమంది పోలీసులు టీడీపీ అభ్యర్థుల పై అనేక కేసులు పెట్టారు. తప్పుడు కేసులు పెట్టారనేందుకు నేనే ఉదాహరణ.. సిఎం పరిధిలో పోలీసులు లేరనే విషయం కూడా తెలియదా అని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం ఆదేశాలతో పోలీసులు పనిచేయాలి, సజ్జల, మరో గొట్టంగాడు చెప్పాడని మా పై అక్రమ కేసులా అని ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే ఈ ఏసీపీ, సీఐ ల పై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం ఈరోజు కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కలిసి మరోసారి ఆధారాలు తో ఫిర్యాదు చేస్తున్నామని బొండా ఉమ తెలియజేసారు.

# ఉత్కంఠ పోరులో ఢిల్లీ విజయం

- 225 పరుగుల ఛేదనలో చివరి వరకు పోరాడిన గుజరాత్
- 4 పరుగులతో గెలిచిన పంత్ సేన

ఢిల్లీ: గుజరాత్ టైటాన్స్‌తో బుధవారం ఉత్కంఠ భరితంగా జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు 4 పరుగుల తేడాతో విజయం సాధించింది. గుజరాత్ విజయానికి చివరి ఓవర్‌లో 19 పరుగులు అవసరం కాగా 14 పరుగులు మాత్రమే వచ్చాయి. మొదటి రెండు బంతులను బౌండరీ దాటించిన రషీద్ ఖాన్ తరువాతి రెండు బంతులకు పరుగులేమీ చేయలేకపోయాడు. ఐదో బంతికి సిక్స్ బాది ఉత్కంఠ రేపాడు. చివరి బంతికి పరుగులు రాలేదు. దీంతో ఢిల్లీ 4 పరుగుల తేడాతో గట్టెక్కింది. ఐపీఎల్ 17వ సీజన్‌లో ఢిల్లీకి ఇది నాలుగో విజయం. తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ 224 పరుగులు చేయగా, 225 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 220 పరుగులు చేసింది. గుజరాత్ జట్టులో సాయి సుదర్శన్ (65), డేవిడ్ మిల్లర్ (55) అర్ధశతకాలతో చెలరేగారు. సాహా (39) రాణించాడు. చివర్లో రషీద్ ఖాన్ (21 నాటౌట్) పోరాడినప్పటికీ తన జట్టును గెలిపించలేకపోయాడు.

ఢిల్లీ బౌలర్లలో రషిఖ్ 3, కుల్దీప్ 2, నోకియా 1, అక్షర్ పటేల్ 1 వికెట్ తీశారు.

పంత్ మాస్ కొట్టుడు... ఢిల్లీ భారీ స్కోరు

అంతకుముందు ఢిల్లీ క్యాపిటల్స్ భారీ స్కోరు నమోదు చేసింది. కెప్టెన్ రిషబ్ పంత్ అద్భుతమైన హిట్టింగ్ తో సొంతగడ్డపై ప్రేక్షకులను ఉర్రూతలూగించాడు. పంత్, అక్షర్ పటేల్ అర్ధసెంచరీలు, ట్రిస్టాన్ స్టబ్స్ మెరుపులతో ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 220 పరుగులు చేసింది. పంత్ 43 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్సులతో 88 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అక్షర్ పటేల్ 43 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సులతో 66 పరుగులు చేశాడు. ఆఖర్లో బ్యాటింగ్ కు వచ్చిన స్టబ్స్ కేవలం 7 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సులతో 26 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు.

ఢిల్లీ ఇన్నింగ్స్ లో హార్డ్ హిట్టింగ్ బ్యాట్స్ మన్ ఫ్రేజర్ మెక్‌గుర్క్ ను ఓపెనర్ గా పంపారు. ధాటిగా ఆడిన మెక్ గుర్క్ 14 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులతో 23 పరుగులు చేసి సందీప్ వారియర్ బౌలింగ్ లో అవుటయ్యాడు. మరో ఓపెనర్ పృథ్వీ షా 11 పరుగులు చేసి రెండో వికెట్ రూపంలో వెనుదిరిగాడు.

డేవిడ్ వార్నర్ స్థానంలో జట్టులోకి వచ్చిన షాయ్ హోప్ కేవలం 5 పరుగులే చేసి నిరాశపరిచాడు. ఈ దశలో పంత్, అక్షర్ పటేల్ జోడీ సెంచరీకి పైగా పరుగుల భాగస్వామ్యంతో స్కోరుబోర్డును ముందుకు ఉరికించింది. అక్షర్ పటేల్ అవుటైనప్పటికీ పంత్ దూకుడు కొనసాగించాడు. ముఖ్యంగా, మోహిత్ శర్మ వేసిన ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో పంత్ విశ్వరూపం ప్రదర్శించాడు. 4 సిక్స్ లు, 1 ఫోర్ కొట్టాడు. ఆ ఓవర్లో ఏకంగా 31 పరుగులు వచ్చాయి. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో సందీప్ వారియర్ 3 వికెట్లు తీశాడు. నూర్ అహ్మద్ కు 1 వికెట్ లభించింది.



# టీ 20 వరల్డ్ కప్..
## ధోనీ వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇస్తే బాగుంటుంది

పలువురు మాజీల మాట



ఐపీఎల్ 17వ సీజన్‌లో ఎంఎస్ ధోనీ అదరగొడుతున్నాడు. ఫినిషర్‌గా బరిలోకి దిగుతూ ఫోర్లు, సిక్సర్లు బాదుతూ అభిమానులను ఖుషీ చేస్తున్నాడు. ఇప్పటి వరకు 35 బంతులు ఎదుర్కొని 91 పరుగులు చేశాడు. ఈ ఏడాది ధోనీ ఒక్కసారీ ఔట్ కాలేదు. మరోవైపు, జూన్‌లో జరిగే టీ20 ప్రపంచకప్ కోసం మరికొన్ని రోజుల్లో సెలెక్టర్లు భారత జట్టును ఎంపిక చేయనున్నారు. సూపర్ ఫామ్‌లో ఉన్న ధోనీని టీ20 వరల్డ్‌కప్‌నకు ఎంపిక చేయాలనే ఆలోచనను మాజీలు తెర పైకి తెచ్చారు. ఓ స్పోర్ట్స్ ఛానల్ కార్యక్రమంలో మాజీ క్రికెటర్లు ఇర్ఫాన్ పఠాన్, ఆరోన్ ఫించ్ టీ20 ప్రపంచకప్‌నకు ధోనీ 'వైల్డ్‌కార్డ్' ఎంట్రీ ఇస్తే ఎలా ఉంటుందన్న విషయంపై చర్చించారు.

టీమ్ఇండియా టీ20 ప్రపంచకప్ జట్టులో వైల్డ్ కార్డ్ ఎంట్రీతో ఎంఎస్ ధోనీని చూస్తామా? అని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ ఆరోన్ ఫించ్ స్టార్ స్పోర్ట్స్‌తో మాట్లాడుతూ ఆశ్చర్యం వ్యక్తంచేశాడు. అదేగనుక జరిగితే అది 'వైల్డెస్ట్ కార్డ్' అవుతుందన్నాడు. "ధోనీ టీ 20 ప్రపంచకప్ ఆడాలనుకుంటున్నానని చెబితే ఆ ప్రతిపాదనను ఎవరూ తిరస్కరించరు. అతడి రాకతో ఎవరికీ ఇబ్బంది ఉండదు. ధోనీ చాలా బాగా బ్యాటింగ్ చేస్తున్నాడు" అని ఇర్ఫాన్ పఠాన్ పేర్కొన్నాడు.

ధోనీని మించిన ఆటగాడు ఎవరున్నారు

ధోనీ 255 స్ట్రైకరేట్‌తో ఆడుతున్నాడు. ఇంతవరకు ఔట్ కాలేదు కాబట్టి యావరేజ్ లేదు. టీ 20 ప్రపంచకప్ షెడ్యూల్‌ని చూస్తే... మనం ఎన్ని మంచి జట్లతో తలపడతాం? ధోనీ మొదటి రౌండ్‌లో బ్యాటింగ్ చేయడు. కేవలం వికెట్ కీపింగ్ చేయాలి. సీఎస్కేలో ఇప్పుడు ఎలాగూ అదే చేస్తున్నాడు. ధోనీ కేవలం మూడు జట్లపై బ్యాటింగ్‌కు దిగాలి. అవి ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, సౌతాఫ్రికా. పాకిస్థాన్‌ను కూడా లెక్కలోకి తీసుకుంటే నాలుగు టీమ్‌లు అవుతాయి. అది కూడా చివరి మూడు ఓవర్లలో వచ్చి బ్యాటింగ్ చేయాలి. ఈ విషయంలో ధోనీని మించిన ఆటగాడు ఎవరున్నారు.. అని సెహ్వాగ్ ఇటీవల ఓ క్రీడా ఛానల్‌తో అన్నాడు.

# వార్నర్ బాటలోనే కమిన్స్

తెలుగునటుల డైలాగ్స్‌తో వీడియోలు

ఆస్ట్రేలియన్ క్రికెట్ ఆటగాడు డేవిడ్ వార్నర్ తరహాలోనే ఆ దేశానికే చెందిన పాట్ కమిన్స్ వీడియోలతో తెలుగు అభిమానులను పెంచుకుంటున్నాడు. వార్నర్‌కు తెలుగువాళ్ళతో చాలా దగ్గర అనుబంధం వుంది. ఐపీఎల్‌లో అతను సన్ రైజర్స్ హైదరాబాదుకి ఆడేటప్పుడు తెలుగు సినిమా ఆటగాళ్ళని అనుకరించేవాడు. దానితో అతనికి అభిమానులు బాగా పెరిగారు. అతను అది అలవాటుగా మార్చుకొని పెద్ద తెలుగు సినిమాలు విడుదలైన సమయంలో, ఆ సినిమాలో నటుడిని, లేదా పాటని అనుకరించి రీల్స్ చేస్తూ అభిమానులను పెంచుకుంటూ వెళ్ళాడు. 'పుష్ప' సినిమాలో అల్లు అర్జున్ పాత్ర చేసినట్లుగా 'తగ్గేదే లే' అనే శైలిని అనుకరిస్తూ చేసిన రీల్స్ బాగా ప్రాచుర్యం పొందాయి. ఆ తరువాత మహేష్ బాబు లాంటి చాలామంది అగ్రనటులను సైతం అనుకరించాడు డేవిడ్ వార్నర్. ఇప్పుడు వార్నర్ ఢిల్లీ క్యాపిటల్స్ కి ఆడుతున్నాడు, అయినా తెలుగు నటుల రీల్స్ చేస్తూనే వున్నాడు.ఇప్పుడు డేవిడ్ వార్నర్ బాటలో ఇంకో ఆస్ట్రేలియా క్రికెట్ ఆటగాడు పాట్ కమిన్స్ కూడా ముందుకొచ్చాడు. కొన్ని రోజుల క్రితం టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు తో ఒక వ్యాపారాత్మక ప్రకటన వీడియోలో



పాల్గొంటూ మహేష్ బాబు తో కొన్ని ఫోటోలు కూడా తన సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేసాడు పాట్ కమిన్స్. ప్రస్తుత సన్ రైజర్స్ ఐపీఎల్ టీముకి పాట్ కమిన్స్ కెప్టెన్ గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. అదొక్కటే కాకుండా పాట్ కమిన్స్ ఇప్పుడు తెలుగు అగ్రనటుల పాపులర్ డైలాగ్స్ చెప్పి అందరినీ అబ్బురపరిచారు. 'ఒక్కసారి కమిట్ అయితే నా మాట నేనే వినను', 'కమిన్స్ అంటే క్లాస్ అనుకున్నావా.. మాస్ ఊరమాస్', 'ఎస్ఆర్‌హెచ్‌అంటే ఫ్లవర్ అనుకుంటివా.. ఫైరూ' అంటూ అభిమానులను ఆకట్టుకుంటున్నాడు. అంతే కాకుండా పవన్ కల్యాణ్ ఎలా డైలాగ్ చెప్తారా అలానే అచ్చం అనుకరిస్తూ చేసి అదరగొట్టాడు. పాట్ కమిన్స్ చేసిన ఈ వీడియో ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. కమిన్స్‌తో స్టార్ స్పోర్ట్స్ తెలుగు ఛానెల్ ఈ వినూత్న మైన ప్రచారాన్ని చేయిస్తోంది.

# 27న గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి టీజర్!



యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరోగా నటించిన రీసెంట్ చిత్రం "గామి" తో తన కెరీర్‌లో మరో మంచి హిట్‌ని అందుకోగా ఈ సినిమా తర్వాత ఆయన హీరోగా రానున్న ఓ పక్కా మాస్ ఎంటర్‌టైనర్ చిత్రమే "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి". దర్శకుడు కృష్ణ చైతన్య తెరకెక్కించిన ఈ చిత్రంపై ఇప్పటికే మంచి బజ్ నెలకొంది. పాటలు, ప్రమోషనల్ కంటెంట్ అన్నీ కూడా మంచి రెస్పాన్స్‌ని అందుకోగా ఈ సినిమా రిలీజ్ కోసం అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రం నుంచి మేకర్స్ ఇప్పుడు కొత్త కబురు అందించారు. ఈ సినిమా టీజర్ ని ఈ నెల 27న సాయంత్రం 4 గంటల 1 నిమిషానికి లాంచ్ చేస్తున్నట్టుగా తెలిపారు. ఓ పెద్ద ఈవెంట్ ద్వారా ఈ టీజర్ ని విడుదల చేస్తున్నట్టుగా ప్రకటించగా ఇంకా వేదిక ఏంటి, ఎక్కడ అనే వివరాలు చెప్పలేదు. ఈ చిత్రంలో నేహా శెట్టి హీరోయిన్‌గా నటించగా రీసెంట్ సెన్సేషన్ అయేషా ఖాన్ స్పెషల్ సాంగ్ చేసింది. ఈ చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించాడు అలాగే సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ నిర్మిస్తోంది.

# సన్నీ డియోల్‌తో గోపీచంద్ సినిమా



టాలీవుడ్ యంగ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని తన తరువాతి సినిమా బాలీవుడ్ నటుడు సన్నీ డియోల్‌తో తెరకెక్కించనున్నట్టు తెలుస్తోంది. గత ఏడాది బాలకృష్ణతో గోపీచంద్ తెరకెక్కించిన వీరసింహారెడ్డి మంచి విజయం అందుకుంది. అనంతరం రవితేజతో గోపీచంద్ మూవీ అనౌన్స్ కాగా కొన్ని కారణాల రీత్యా అది క్యాన్సిల్ అయింది. ఇక లేటెస్ట్ బాలీవుడ్ న్యూస్ ప్రకారం త్వరలో అఫీషియల్ గా అనౌన్స్ కానున్న గోపీచంద్, సన్నీ డియోల్ కాంబినేషన్‌లో మూవీ జూన్ నుండి షూటింగ్ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఎస్ థమన్ సంగీతం అందించనున్న ఈ మూవీని మైత్రి మూవీ మేకర్స్ వారు భారీగా నిర్మిస్తుండగా యువ బాలీవుడ్ నటి హీరోయిన్‌గా నటించనున్నట్లు తెలుస్తోంది.

# పుష్ప సాంగ్ ప్రమో విడుదల




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ లేటెస్ట్ మూవీ పుష్ప -2 ది రూల్ పై అందరిలో భారీ అంచనాలు నెలకొని ఉన్న విషయం తెలిసిందే. ఈ పాన్ ఇండియన్ మూవీని క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ తెరకెక్కిస్తుండగా రష్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తున్నారు. రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ మూవీని మైత్రి మూవీ మేకర్స్ సంస్థ భారీ స్థాయిలో నిర్మిస్తోంది. ఇక బుధవారం ఈ మూవీ నుండి పుష్ప పుష్ప అనే పల్లవితో సాగే ఫస్ట్ సాంగ్ ప్రోమోని రిలీజ్ చేసారు. పుష్ప పుష్ప అంటూ కోరస్ తో ఈ ప్రోమో అదిరిపోయింది. కాగా ఫుల్ లిరికల్ సాంగ్ ని మే 1న ఉదయం 11 గంటల 7ని. లకు విడుదల చేయనున్నారు. ఇక పుష్ప 2 మూవీని అన్ని కార్యక్రమాలు ముగించి ఆగష్టు 15న గ్రాండ్ గా ఆడియన్స్ ముందుకి తీసుకురానున్నారు.

## మరింత భారీగా 'జై హనుమాన్'

టాలీవుడ్ నుంచి వచ్చిన రీసెంట్ పాన్ ఇండియా భారీ హిట్ చిత్రం "హను మాన్". మన తెలుగు నుంచి వచ్చిన మొదటి సూపర్ హీరో సినిమా ఇది. కాగా దీనికి వసూళ్లు భారీగా వచ్చాయి. ఇక ఈ సినిమాకి సీక్వెల్ "జై హనుమాన్"ని అనౌన్స్ చేయగా దీనిపై మరిన్ని అంచనాలు నెలకొన్నాయి.

తాజాగా హనుమాన్ 100 రోజుల వేడుకల్లో దర్శకుడు ప్రశాంత్ వర్మ, జై హనుమాన్ పై ఆసక్తికర విషయాలు తెలిపాడు. జై హనుమాన్ లో భారీ తారాగణం ఉంటుందని, తేజ సజ్జ, సముద్రఖని పాత్రలు కొనసాగుతాయని అలాగే సాంకేతిక విలువలు పరంగా కూడా జై హనుమాన్ అద్భుతంగా ఉంటుంది అని ప్రశాంత్ వర్మ తెలియజేసాడు.

వీటితో పాటుగా మంచి ఎమోషన్స్, కంటెంట్ పరంగా కూడా జై హనుమాన్ అందరినీ ఆకట్టుకుంటుంది అని ప్రశాంత్ తెలిపాడు. మొత్తానికి అయితే ఈ మాటలతో ఈ సినిమాపై మరిన్ని అంచనాలు పెరిగాయి అని చెప్పవచ్చు.

# ఎన్నికల ప్రక్రియను నియంత్రించలేం

## - వివి ప్యాట్‌ల కేసులో సుప్రీంకోర్ట్ కీలక వ్యాఖ్యలు - తీర్పు రిజర్వ్




**ఢిల్లీ:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో నమోదైన ఓట్లతో 100 శాతం వీవీప్యాట్ల స్లిప్పులను సరిపోల్చి లెక్కించాలన్న పిటిషన్లపై సుప్రీంకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ఈసందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల ప్రక్రియను నియంత్రించే అధికారం తమకు లేదని పేర్కొంది. రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం పనితీరును తాము నిర్దేశించలేమని వెల్లడించింది. ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఈవీఎం ఓట్లతో వీవీప్యాట్ స్లిప్‌లను క్రాస్ వెరిఫై చేయాలంటూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు బుధవారం మరోసారి విచారణ జరిపింది. వాస్తవానికి దీనిపై జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం బుధవారం తీర్పు వెలువరించాల్సి ఉంది. అయితే, ఈ అంశంలో ఇంకా తమకు సందేహాలు ఉండటంతో ధర్మాసనం స్పష్టత కోరింది. ఈక్రమంలోనే కేంద్ర ఎన్నికల సంఘానికి కొన్ని ప్రశ్నలు సంధించింది. ఈవీఎంలో మైక్రో కంట్రోలర్ ఎక్కడ ఉంటుంది. కంట్రోలింగ్ యూనిట్‌లోనా లేదా వీవీప్యాట్‌లోనా? అని ప్రశ్నించింది. మైక్రో కంట్రోలర్ అనేది ఒకసారి రూపొందించిన ప్రోగ్రామా, కాదా? అన్నది నిర్ధారించాలని సూచించింది. కోర్టు ఆదేశాల మేరకు ఈ మధ్యాహ్నం ఈసీ అధికారులు న్యాయస్థానం ఎదుట హాజరై వివరణ ఇచ్చారు. ఎన్నికల సంఘం వివరణను పరిశీలించిన ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. ఈసందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. "మా సందేహాలను ఈసీ నివృత్తి చేసింది. మీ (పిటిషనర్ల) ఆలోచనా ధోరణిని మేం మార్చలేం. కేవలం అనుమానాలను ఆధారం చేసుకుని ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేం. ఎన్నికల సంఘం ఓ రాజ్యాంగ సంస్థ, దాని పనితీరును మేం నిర్దేశించలేం. ఎన్నికల ప్రక్రియను నియంత్రించలేం" అని స్పష్టం చేసింది. ఈ విచారణ సందర్భంగా ఈవీఎమ్ సోర్స్ కోడ్‌కు సంబంధించిన అంశాలను పిటిషనర్లు లేవనెత్తారు. పారదర్శకత కోసం దాన్ని బయటపెట్టాలని కోరారు. దీన్ని ధర్మాసనం వ్యతిరేకించింది. "సోర్స్ కోడ్‌ను ఎప్పుడూ బహిర్గతం చేయకూడదు. అలా చేస్తే దాన్ని దుర్వినియోగం చేసే అవకాశముంది" అని వ్యాఖ్యానించింది. ప్రస్తుతం ఓ అసెంబ్లీ స్థానంలో ఐదు ఈవీఎంలలోని ఓట్లను వీవీప్యాట్ స్లిప్పులతో వెరిఫై చేస్తున్నారు. అలా కాకుండా మొత్తం స్లిప్పులను సరిపోల్చాలని పిటిషనర్లు డిమాండ్ చేస్తున్నారు. అయితే, ఈసీ మాత్రం అది సులభం కాదని చెబుతోంది. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసే అవకాశం లేదని కోర్టుకు వివరించింది.

# చనిపోయిన వ్యక్తుల ఆస్తుల్నీ కాంగ్రెస్ దోచుకుంటుంది

## - ప్రధాని మోదీ విమర్శలు



**ఢిల్లీ:** వారసత్వ పన్ను గురించి కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగుతోంది. ఛత్తీస్‌గఢ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోదీ... ఈ వ్యాఖ్యలపై స్పందించారు. చనిపోయిన వ్యక్తుల ఆస్తుల్నీ కాంగ్రెస్ దోచుకుంటుందని తీవ్రంగా విమర్శించారు. "మధ్య తరగతి ప్రజలపై మరిన్ని పన్నులు విధించాలని కొంత కాలం క్రితం యువరాజు, రాజ కుటుంబం సలహాదారు చెప్పారు. ఇప్పుడు కాంగ్రెస్ వారసత్వ పన్ను విధించడం గురించి మాట్లాడుతోంది. తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా పొందిన సంపదపై పన్ను విధించాలని చెప్తోంది. మీరు చెమటోడ్చి కూడబెట్టిన సంపద... మీ పిల్లలకు లభించదు. వ్యక్తులు బతికి ఉన్నప్పుడే కాకుండా మరణిం చిన తర్వాత కూడా వారి సొమ్మును దోచుకోవడం ఒక్కటే కాంగ్రెస్ సూత్రంలా ఉంది" అని మోదీ ధ్వజమెత్తారు. "కాంగ్రెస్ పార్టీ వారి పూర్వీకుల ఆస్తి అని ఆ వ్యక్తులు (గాంధీ కుటుంబాన్ని ఉద్దేశించి) భావిస్తున్నారు. దానిని వారి పిల్లలకు అందించారు. కానీ భారతీయులు తమ ఆస్తుల్ని పిల్లలకు ఇవ్వడానికి మాత్రం వారు ఇష్టపడ ట్లేదు" అని దుయ్యబట్టారు. దీనికిముందు పిట్రోడా మాట్లాడుతూ.. "అమెరికాలో వారసత్వ పన్ను ఉంది. దాని ప్రకారం... ఒక వ్యక్తి దగ్గర 100 మిలియన్ల డాలర్ల విలువైన సొత్తు ఉందనుకుంటే... ఆ వ్యక్తి మరణం తర్వాత అందులో సుమారు 45 శాతం మాత్రమే వారసు లకు బదిలీ అవుతుంది. మిగి లిన 55 శాతాన్ని ప్రభు త్వం స్వాధీనం చేసుకుంటుం ది. అదొక ఆసక్తికరమైన అం శం. ఇది న్యాయంగానే ఉం ది" అని అన్నారు. దీనిపై విమర్శలు వ్యక్తం కావడంతో హస్తం పార్టీ స్పందించింది. అదంతా ఆయన వ్యక్తిగత అభిప్రాయమని వివరణ ఇచ్చుకుంది.

# ఎన్నికల సభలో మాట్లాడుతుండగానే స్పృహ తప్పిన నితిన్ గడ్కరీ



**ముంబయి:** కేంద్ర మంత్రి, భాజపా అభ్యర్థి నితిన్ గడ్కరీ బుధవారం అస్వస్థ తకు గురయ్యారు. మహారాష్ట్ర లోని యవత్మాల్‌లో ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ స్పృహ కోల్పోయారు. యవ త్మాల్-వాశిమ్ స్థానం నుంచి మహాయుతి కూటమి తరఫున సీఎం ఏక్‌నాథ్ శిందే వర్గానికి చెందిన శివసేన నాయకురాలు రాజశ్రీ పాటిల్ పోటీ చేస్తున్నారు. ఆమె తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గడ్కరీ సభలో మాట్లాడుతుండగా ఒక్కసారిగా కిందపడిపోయారు. ఇతర నేతలు, కార్యకర్తలు వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనను వైద్యులు పర్యవేక్షిస్తున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు తెలుస్తోంది. గత కొన్ని రోజులుగా వరుసగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ఆయన... విపరీతమైన ఎండ, ఉక్కపోత కారణంగా అస్వస్థతకు గురైనట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. గత పదేళ్లుగా నాగ్‌పుర్ లోక్‌సభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న గడ్కరీ... తాజా ఎన్నికల్లోనూ మరోసారి అక్కడినుంచే బరిలోకి దిగారు. తొలి విడతలో భాగంగా ఏప్రిల్ 19న అక్కడ పోలింగ్ జరిగింది.

# ప్రజల ఆస్తులను పంచుతామని మేము అనలేదు

## - క్లారిటీ ఇచ్చిన రాహుల్ గాంధీ



**ఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ ప్రకటించిన మేనిఫెస్టోలో 'దేశవ్యాప్తంగా సామాజిక-ఆర్థిక సర్వే' హామీ రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది. ప్రజల వద్ద ఉన్న బంగారంతో సహా సంపద మొత్తం సర్వే చేసి అందరికీ సమానంగా 'పునఃపంపిణీ' చేస్తామని కాంగ్రెస్ చెబుతోందంటూ ప్రదాని మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. దీంతో ఈ అంశం తీవ్ర వివాదాస్పద మైంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దీనిపై స్పందిస్తూ తమ హామీపై క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఢిల్లీలో జరిగిన పార్టీ సామాజిక న్యాయ సమ్మేళన్ కార్యక్రమంలో రాహుల్ ఈ వివాదాన్ని ప్రస్తావించారు. "ఈ సర్వే అనంతరం చర్యలు తీసుకుంటామని మేం చెప్పలేదు. కేవలం ఈ దేశంలో ఎంతమందికి అన్యాయం జరిగిందనేదాన్ని తెలుసు కునేందుకే సర్వే చేస్తామని అంటున్నాం. అన్యాయం గురించి నేను మాట్లాడగానే ప్రధాని మోదీ ఎలా స్పందించారో చూడండి. దేశాన్ని విభజించేందుకు ప్రయత్నిస్తున్నామంటూ మాపై నిందలు వేస్తున్నారు. కానీ ఈ సర్వేతో అసలు సమస్య ఏంటో, ఎక్కడుందో అర్థమవుతుంది. దేశభక్తులం అని చెప్పుకొనేవారు... సామాజిక-ఆర్థిక సర్వేతో కూడిన కులగణనకు భయపడు తున్నారు" అని రాహుల్ దుయ్యబట్టారు. కులగణనను ఏ శక్తీ ఆపలేదని, వచ్చే ఎన్నికల్లో తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమ తొలి నిర్ణయం దీని మీదే ఉంటుందని చెప్పారు. ఈ దేశంలో అన్యాయానికి గురైన 90శాతం మందికి న్యాయం కల్పించడమే తమ జీవిత ధ్యేయమని తెలిపారు.

**మోదీ స్నేహితుల రూ.16 లక్షల కోట్ల రుణాలు మాఫీ**

ప్రధాని మోదీపై రాహుల్ మరోసారి విమర్శలు గుప్పించారు. ప్రధాని తన బిలియనీర్ స్నేహితులు తీసుకున్న రూ.16లక్షల కోట్ల రుణాలను మాఫీ చేశారని ఆరోపించారు. దేశం ఎప్పటికీ ఆయనను క్షమించదని అన్నారు. "రూ.16లక్షల కోట్లు... ఈ డబ్బుతో 16 కోట్ల మంది యువతకు ఏడాదికి లక్ష జీతంతో ఉద్యోగాలు ఇవ్వొచ్చు. 16 కోట్ల మంది మహిళలకు ఏడాదికి రూ.లక్ష ఇస్తే వారి జీవితాలు మారిపోయేవి. ఇదే రుణమాఫీ రైతులకు చేస్తే ఎన్నో ఆత్మహత్యలను అరికట్టేవాళ్లం. ఈ డబ్బుతో దేశం మొత్తానికి 20 ఏళ్ల పాటు రూ.100లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వొచ్చు. దేశ పౌరుల బాధలు తీర్చడానికి బదులు..ప్రధాని తమ స్నేహితులకు లాభం చేకూర్చారు" అని రాహుల్ మండిపడ్డారు.

# అధ్యక్ష ఎన్నికల్లో గెలిచేది నేనే

## - బైడెన్ ధీమా



**వాషింగ్టన్:** నవంబరులో జరగబోయే అధ్యక్ష ఎన్నికల కోసం అమెరికాలో ప్రచారం క్రమంగా ఊపందు కుంటోంది. ఫ్లోరిడాలో మంగళవారం జరిగిన ప్రచార సభలో డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి బైడెన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచాధినేతగా అమెరికా ఉండాల్సిన అవసరం లేదని తన ప్రత్యర్థి, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ వాదిస్తున్నారని ఆరోపించారు. ఒకవేళ అదే జరిగితే ప్రపంచానికి ఎవరు నాయకత్వం వహిస్తారని తన మద్దతుదారులను ప్రశ్నించారు. యావత్ ప్రపంచం కోరుకుంటోంది... ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు తన గెలుపును కోరుకుంటున్నాయని బైడెన్ అన్నారు. జీ7, జీ20 వంటి అంతర్జాతీయ వేదికలపై ఆయా దేశాధినేతలు తన దగ్గరకు వచ్చి "మీరే గెలవాలి" అని తమ అభిప్రాయాన్ని వెల్లడిస్తున్నట్లు తెలిపారు. తద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం నిలబడుతుందని వారు భావిస్తున్నారని పేర్కొన్నారు. యావత్ ప్రపంచం అమెరికావైపే చూస్తోందన్నారు. ఎవరు గెలుస్తారనే అంశం కంటే. ఈ ఎన్నికలు ఎలా జరగనున్నాయనే దానిపైనే అందరూ దృష్టి సారించారని తెలిపారు.

తన ప్రచారం అద్భుతంగా ముందుకె ళ్లోందని బైడెన్ తెలిపారు. ఇప్పటి వరకు తమకు 500 మిలియన్ల డాలర్లకు పైగా విరాళాలు వచ్చాయని పేర్కొన్నారు. వీటిని 18 లక్షల మంది దాతలు అందించారని వెల్ల డించారు. వీరిలో 91 శాతం మంది 200 డాలర్లకు దిగువనే ఇచ్చారని చెప్పారు. అనేక సర్వేల్లో ట్రంప్ కంటే తానే ముందున్నానని బైడెన్ అన్నారు. "ఇప్పటి వరకు వెలువడిన 8 జాతీయ స్థాయి పోల్స్‌లో పదింటిలో నేనే ముందున్నాను. ట్రంప్ ఎనిమిదింటిలో ఆధిక్యంలో ఉన్నారు. ఐదింటిలో టై అయ్యింది.

కచ్చితంగా పరిస్థితులు మనకే అనుకూలంగా ఉన్నాయి. మార్కెట్ పోల్‌లో ఎనిమిది పాయింట్లు ఎగబాకాం. ఎకెలన్ పోల్‌లో ఏడు పాయింట్లు మెరుగయ్యాం. మార్షిస్ట్ పోల్‌లో మూడు పాయింట్లు పెరిగాయి" అని బైడెన్ తన మద్దతుదారులకు వివరించారు.



# తమ అభ్యర్థికి ఓటేయొద్దంటూ కాంగ్రెస్ పార్టీ ప్రచారం.. ఎందుకంటే..?

**జైపూర్:** దేశంలో ఎన్నికలు కొనసాగుతున్నవేళ తమ అభ్యర్థుల తరఫున ఆయా పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. కానీ, రాజస్థాన్‌లో మాత్రం తమ పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా కాంగ్రెస్ జోరుగా ప్రచారం చేస్తోంది. తమ అభ్యర్థికి ఓటు వేయొద్దంటూ ఇంటింటికి వెళ్లి ప్రచారం చేపట్టింది. ఇంతకీ హస్తం పార్టీ ఇలా చేయడానికి కారణమేమిటంటే... రాజస్థాన్ లోని బన్స్వారా- దుంగార్పూర్ నియోజకవర్గంలో ఎక్కువమంది గిరిజనులు నివసిస్తున్నారు. ఈ స్థానంలో అభ్యర్థుల ఖరారుపై కసరత్తు చేసిన కాంగ్రెస్... అరవింద్ దామెర్‌ను నిలబెట్టింది. ఆ తర్వాత భారత్ ఆదివాసీ పార్టీ అభ్యర్థి రాజ్‌కుమార్ రోట్‌కు తమ మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకుంది. అయితే, ఈ నిర్ణయాన్ని నామినేషన్ల ఉపసంహరణ చివరితేదీకి ఒక రోజు ముందు తీసుకొంది. బీఏపీకి మద్దతిస్తూ పార్టీ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉండాలని తమ అభ్యర్థి అరవింద్‌కు తెలియజేసింది. నామినేషన్‌ను వెనక్కి తీసుకుంటానని చెప్పిన ఆయన... ఉపసంహరణ గడువు ముగిసే సమయానికి కనిపించకుండా పోయారు. గడువు పూర్తయిన అనంతరం మీడియా ఎదుట ప్రత్యక్షమైన అరవింద్ ఎన్నికల్లో తాను పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. భాజపా-కాంగ్రెస్ కూటమి మధ్య పోటీ ఉండగా... దామోదర్ రాకతో త్రిముఖ పోటీ నెలకొంది. ఆయన కాంగ్రెస్ ఓట్లను చీల్చే అవకాశం ఉంది. తద్వారా కాషాయ పార్టీకి లబ్ధి చేకూరవచ్చు. దీంతో అతడికి వ్యతిరేకంగా హస్తం పార్టీ ప్రచారం ప్రారంభించింది. తమ అభ్యర్థికి కాకుండా బీఏపీ అభ్యర్థికి ఓటు వేయాలని ప్రజలను కోరుతోంది. ఈ ప్రాంతంలో మహేంద్రజీత్ సింగ్ మాలవీయను భాజపా ఎన్నికల బరిలోకి దింపింది. అరవింద్ నిర్ణయంతో ఈ ప్రాంతంలో ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి.